రైతులకుబుణాలు:భూమి తనఖాబ్యాంకుల కర్తవ్యంపై మద్రాసుమంత్రి అభిభాషణ —4 వ పేజీ

ఆంధ్రపత్రిక

వెంకటేశ్వర విశ్వకళా పరిషత్తుకు ఆరున్నరలక్షల విరాళం:దేవస్థానబోర్డు నిర్ణయం —5 వ పేజీ

THE ANDHRA PATRIKA · MADRAS. సంపుటం 41. సంచిక 115 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO మంగళవారం 27-7-1954 Reg. No.M. 1118 6 పేజీలు వెల 1 అణా.

"భూవసతి గరిష్ఠపరిమితి అమలుకు సత్వరచర్యలు అవసరం"

దూరప్రాచ్యంలోని సేనల ఉపసంహరణ సంకల్పానికి అమెరికా స్వస్తి

ఇండోచైనా ఒప్పందం దృష్ట్యా సాయుధ బలాల అభివృద్ధికి నిర్ణయం

రక్షణశాఖ సిఫార్సులు

వాషింగ్టన్, జులై 25: 1957 లోగా దూరప్రాచ్యం నుంచి సైన్యాలను ఉపసంహరించి, సైన్యసంఖ్యను తగ్గిద్దామని ఆదిలో చేసుకున్న అన్ని ఆలోచనలను అమెరికా నేడు వదులుకోవడమేగాక, చేసుకున్న నిర్ణయాలకు వ్యతిరేకమైన నిర్ణయాలను ప్రకటించింది. ఇండోచైనాలో యుద్ధవిరమణ సమాధానం కుదరడంవల్ల అమెరికా ఇప్పుడు ఇట్లు మార్చుకున్నట్లు తెలుస్తున్నది.

అమెరికా రక్షణశాఖ ప్రధాన కార్యాలయంవారి ఇప్పటి సిఫార్సుల ననుసరించి 1957 నాటికి అమెరికా 84 లక్షల 70 వేల సైన్యాన్ని ఆయత్తం చేసుకుంటుంది. పూర్వం నిర్ణయాల ప్రకారం అయితే ఈసైన్యబలం 28 లక్షల 15 వేలను మించేందుకు వీలు లేదు.

పోతే దూరప్రాచ్యంలో వున్న అమెరికా బలాలేమి పూర్వం అనుకున్నట్లు ఇప్పుడు కదలవు. అవి వున్నచోటల్లోనే వుంటాయి. ఇప్పుడు వున్న సైన్యాలన్నింటి ఈ సైన్యాలను ఇప్పుడు కదిలిస్తే అవసరమైనప్పుడు వీటిని తిరుగా ఈస్థానాలకు చేర్చడం కష్టమైపోతుంది. కాబట్టి ఈ సైన్యాలను ఉపసంహరించడం తప్పని సైనిక నిపుణులు భావిస్తున్నారు. అంతేగాక అమెరికా అధ్యక్షుడు ఈసిఫార్సులను త్వరలోనే ఆమోదించగలరని గూడా వీరు ఆశిస్తున్నారు.

అమెరికా ఇప్పుడు ఈ నిర్ణయాలు చేసుకోడానికి కారణం ఈ విధంగా వివరింపబడుతున్నాయి. (1) ఇండోచైనా యుద్ధ విరమణ సంధి మూలంగా ఫీట్ మిన్‌లకు ఉత్తర వియత్నాం అంతటిమీద ఆధిపత్యం లభించింది. అందువల్ల ఇకవీరు ఆ గ్నేయ ఆసియాఖండంలో ఆక్రమించుకోవడానికి ప్రయత్నం చేస్తారని అమెరికన్ సైనిక నిపుణులు భావిస్తున్నారు. (2) ఇండోచైనాలో ఇప్పుడు యుద్ధ విరమణం జరుగుతోంది గాబట్టి కమ్యూనిస్టునైనా అధిపతులు తమ బలాలను ఫ్రాంక్లోజాకు ఎదురుగుండా ఆగ్నేయ చైనా తీరంలో నిలుపుతారు. అందువల్ల ఫ్రాంక్లోజాకు ఉపద్రవం వాటిల్లుతుంది. (3) అమెరికా, చైనా మధ్యనున్న రవాణాలు ఇప్పుడప్పుడే తీరేవిగా కన్పడటంలేదు గాబట్టి ఈ మార్పులు అవసరం అవుతున్నాయి

ఈ అన్ని విషయాలను గూర్చిన్నీ అమెరికా అధికారులు దుల్లెస్ గూర్చియా అధ్యక్షుడు నిక్సన్ తోనూ చర్చిస్తారు. అమెరికా అధ్యక్షుడు తన సైనిక సలహాదార్లనందరిని సమావేశపరుస్తున్నాడు. అమెరికా రక్షణ మంత్రి హార్లెస్ విల్‌సన్, సమిష్టి సైన్యాధికారవర్గాధిపతి జనరల్ వాన్‌ఫ్లీట్, ప్రభృతులు ఈ సమాలోచనలలో పాల్గొంటారు. ఈ ఇద్దరు ఇప్పటికే మూడు నెలలనుంచి దూరప్రాచ్యంలో అమెరికా సైన్యాలు ఎంతగా వుండాలో చర్చిస్తున్నారు. ఇప్పుడువున్న 20 డివిజన్‌ల బలంగాక, మరో 15 డివిజన్‌ల బలాన్ని దూరప్రాచ్యంలోవున్న అమెరికన్ స్థావరాలకు చేర్చాలని వీరి ఈ చర్చల సారాంశంగా తోస్తున్నది.

చైనాపై జాతీయ చైనా విమానాలు

అమెరికాకు హెచ్చరిక

లండన్, జులై 25: అమెరికన్ సామ్రాజ్యవాదులు వాంకైషేక్ దోపిడీ గాండ్లకు ఎక్కడ పనికి వైనా వైనికి విమానాలను మళ్ళీ పంపేటట్లయితే, వాటికి కూడా ఇదివరకు అట్లా పంపబడిన వాటికి పట్టినగతే పడుతుందని"దని పత్రికా వార్తాసంస్థ ఇవ్వాళే ఒక హెచ్చరిక చేసింది.

"ఇండోచైనా ఒప్పందం వల్ల మానవజాతికి మహావిపత్తు తప్పింది"

—అజ్మీర్‌సభలో నెహ్రూ ఉద్బోధ

అజ్మీరు, జూలై 25: "ఇండోచైనా సమస్యపై జెనీవాలో సాధించబడిన ఘన విజయం ఒకదేశానికి చెందదు. అది ప్రపంచానికే మహత్తర విజయం. ఆటం హైడ్రోజన్ బాంబుల సంక్షోభంనుంచీ, విధ్వంసంనుంచీ మానవజాతిని తిప్పించినది ఇండోచైనాపై ఒప్పందమే. ఈ ఇండోచైనా యుద్ధవిరమణపై పర్యవేక్షణకు భారతదేశం ఆహ్వానించబడింది. మనదేశంపట్ల అగ్రరాజ్యాలకు గల విశ్వాసమే మనం అనుసరించినతటస్థవిధానప్రాశస్త్యాన్ని ఎలుగెత్తి చాటుతున్నది." అని ప్రధానిశ్రీ నెహ్రూ నేడిక్కడ జరిగిన పెద్దబహిరంగసభలో ఉద్ఘాటించారు. సుమారు లక్ష మంది వచ్చిన ఈ సభలో ప్రధాని 100 నిముషాలసేపు ఉపన్యసించారు.

ఆటం హైడ్రోజన్ బాంబులు వెచ్చిపెట్టగల మహా విధ్వంసం నివార్యమైనదనీ, దానినుంచి మానవజాతి తిప్పించుకునే అవకాశం ఉన్నదనే ఆశాజ్యోతిని వెలిగించినది ఈ జెనీవా ఒప్పందమే. ముందుముందు ఏమవుతుందోమనకు తెలియదు కాని, ఇప్పటికి మాత్రం అగ్రరాజ్యాలవారు బాంబుల రాక్షసశక్తికి జంకి మంచి మాటలతో రాజీకివచ్చారు. యుద్ధవిరమణకు ఒప్పుకున్నారు. జెనీవాలో కార్యకలాపాల ఫలితం మన భుజస్కంధాలపై మహాభారం మోపబడింది. ఇండోచైనా వ్యవహారంపై పర్యవేక్షణ చెయ్యడానికి ఏర్పాటు అయిన మూడుసంఘాలకీ మనదేశం అధ్యక్షతవహిస్తూంటారాజీపడ్డవారు తిరిగి మాట తిప్పి తప్పవటగులు వెయ్యకుండా మాపై కార్యభారం మనం నిర్వహించాలి అని ప్రధాని విశదపరచారు,

మనయందు ప్రపంచదేశాలు ఇంత విశ్వాసం ఏర్పరచుకుని, మనకు ఇంతసున్నితమూ, బాధ్యతాయుతమూ అయిన కార్యభారాన్ని ఒప్పగించడం ఎంతో సంతోషప్రదమైన విషయం అని ప్రధాని అనగానే సభలో హర్షధ్వానాలు చెలరేగాయి.

అగ్రరాజ్యకూటాలలో ఏ ఒక్కదానితోనూ చేరకుండా, సుదూరంలోనే ఉంటూ మనం తటస్థ విధానం అనుసరించాం. అందరిపట్లా స్నేహభావం ప్రదర్శించాం. పరస్పరం పోట్లాడుకుంటున్న దేశాలన్నీ మనపట్ల ఇంత ప్రగాఢవిశ్వాసం కలిగి ఉన్నాయనడమే మనం అనుసరించిన విధానాన్ని సమర్థించుతున్నది అని ప్రధాని అభిభాషించారు.

పర్యవేక్షణసంఘంలో మన దేశం నిర్వహించే భూమికను వివరిస్తూ ప్రధాని ఇలా చెప్పారు:

మనం నెరవేర్చవలసిన కార్యం పూర్తికావడానికి రెండుసంవత్సరాలు పడుతుంది. దీనికి మనం సైన్యాలుపంపనక్కరలేదు. పర్యవేక్షణ పనులలో తోడ్పడడానికి 200 మంది సైనికులను మాత్రం పంపుతాము. ఎందుకంటే మన కార్యభారం సైనికసంబంధమైనది కాదు. అయితే భాగ్యశాలులు ఎక్కువ. మనకృషి ఫలవంతం కావడానికి మన కార్యకలాపాలు శాంతియుతంగానూ, ప్రజాస్వామిక పద్ధతులలోనూ జరగడం అవసరం.

శాంతిమార్గాన్ని వదలి వేరుదారి తొక్కితే ఉత్తరక్షణాన కరవాలాలు, వైరవిహారం చేయడానికి తటపటాయించడం తప్పదని ప్రధాని హెచ్చరించారు. అదే జరిగితే మానవుని పశుత్వం ఆవేశిస్తుంది. పోరదులే పరస్పరం కత్తుల కెర చేసుకోడానికి ఉద్యుక్తులౌతారు. వాతావరణం కలుషిత మౌతుంది. 1947 ఆగస్టు 15 తరువాతి దారుణమరణ కాండకు దారితీసిన విషవ్యాధే మళ్ళా వ్యాపిస్తుంది. ఆనాటి దృశ్యాలు తలచుకుంటే నేడూ ఒళ్లు జలదరిస్తుంది అంగుళం మనం పురోగమించాలంటే శాంతి, ఒక్కటే మార్గం. శాంతియుత విధానం అంటే పరాయివాళ్లి కాళ్ళ ముందు మన తలవంచితోహోర్ అనడం కాదు. ఇదివరలో మనం ఎన్నడూ శిరస్సు వంచలేదు. గాంధిజీ చూపిన దారిన నడిచాం. ఆత్మప్రతిష్టలు నిలుపుకున్నాం అని ఆయన అన్నారు.

తరువాతి దేశ ఆర్థిక పరిస్థితి సాధించిన అభివృద్ధి గురించీ ముచ్చటిస్తూ, ఆహారం విషయంలో ఫలితాలు సంతృప్తికరంగానే ఉన్నవన్నారు. ఇటీవల ఇందూరులో జరిగిన సంఘర్షణలూ, దోమ్మాలూ మొదలైన వాటిని గర్హించారు విద్యార్థులను అడ్డుపెట్టుకుని, గూండాలు యీ సంఘటనలలోచి తింపచ్చినట్లు చెలరేగారని ప్రధానిఅన్నారు. విద్యార్థులు తమ అభిప్రాయాలు ప్రకటించవచ్చు కాని, ఈ ధోరణి అవలంబించి దౌర్జన్యాలకు దిగడం చాలా అవమానకరమనీ, ప్రతిపక్షు చేటుఅనీ ప్రధాని విమర్శించారు. ఇదివరలో విద్యార్థులు, విషయాలను అవగాహన చేసుకోలేక రభస ప్రారంభించించి, గూండాలకు అవకాశం తమకు తెలియకుండానే, కల్పించిన సందర్భాలు అనేకం ఉన్నవని ప్రధాని అన్నారు ఇంతకీ ఈఇందూరు విద్యార్థులు కోరేది రిక్రైరయిన ప్రిన్సిపాలుని తిరిగి నియమించవలసిందని. తమ శోధకులను తామే ఎన్నుకోదలచే విద్యార్థులు ఉపాధ్యాయులపట్ల తిరిగి విద్యార్థులు కోరుకోవడంలో అర్థం ఏమిటో తెలియదని ప్రధాని అన్నారు

ఇందూరులో జరిగిన దారుణాలను వివరిస్తూ ఈసంఘటనను మాచి అయినా, విద్యార్థులు నీతి నేర్చుకుని, ఇటువంటి పరిస్థితులకు దారితీయ వద్దని ప్రధాని హితవు చెప్పారు. భవిష్యత్తులో దేశ అభివృద్ధిపథం తనకుగల ప్రగాఢ విశ్వాసాన్ని వ్యక్తపరుస్తూ, దేశంలో వివిధ ప్రాంతాలలో నేడు 3 వేల విద్యార్థులు శాస్త్రీయ పరిశోధనలు సాగిస్తున్నారనీ, వారి పరిశోధనలు అభినందనీయం గా

(3 వ పేజీ చూడుడు)

శ్రీ గుల్జారీలాల్ నందా ప్రతిపాదించిన అధికరతీర్మానానికి ఏఐసిసి ఆమోదం

రాష్ట్రప్రభుత్వాలు వెంటనే శ్రద్ధవహించాలని ఉద్బోధ: విదేశ వ్యవహారాల తీర్మానం ఆమోదం

అజ్మీర్, జూలై 26: అంతర్జాతీయ వ్యవహారాలకూ, భూమి సంస్కరణలకూ సంబంధించిన తీర్మానాలను ఇవాళ ఉదయం సమావేశంలో అఖిలభారత కాంగ్రెసు కమిటీ ఆమోదించింది.

అంతర్జాతీయ వ్యవహారాలకు సంబంధించిన తీర్మానాన్ని డాక్టర్ సయ్యద్ మహమ్మద్ ప్రతిపాదిస్తూ ఇండో-చైనా యుద్ధవిరమణపట్ల హర్షాన్ని వెలిబుచ్చారు. ఇతర సమస్యల పరిష్కారానికి తగిన వాతావరణాన్ని పెంపొందించటానికి వీలుగా, బెదిరింపు, హెచ్చరికలవంటివి ఏదేశంకానీ, ఏ కూటమికానీ చేయకుండా ఉండటం అవసరమనీ, అలా కానిపక్షంలో శాంతికి తోడ్పడటంరన్న, అనుమానాలకూ, సందేహాలకూ విడిగా తావివ్వటమే కాగలదన్నారు.

శ్రీ జి. ఎల్. నందా ప్రతిపాదించిన భూసంస్కరణల తీర్మానంలో ఈవిధంగా వివరించబడింది: "పంచవర్షప్రణాళికలో పేర్కొనబడ్డ విధంగా భవిష్యత్‌లో భూముల స్వాధీనానికీ, ప్రస్తుతంలో భూముల కమతాలకీ సంబంధించిన గరిష్ఠ భూమికమతాల నిర్ణయం అమలు పర్చటం అవశ్యం జరగాలి. దీనికి సంబంధించిన భూమి సంస్కరణపట్ల రాష్ట్రప్రభుత్వాలు వెంటనే శ్రద్ధవహించాలి."

ఇండో—చైనా యుద్ధవిరమణపట్ల హర్షాన్ని తెలియజేసే అంతర్జాతీయ వ్యవహారాల తీర్మానంపై చర్చతో ఇవాళ ఇక్కడ రెండవరోజు అఖిలభారత కాంగ్రెసుకమిటీ సమావేశం ప్రారంభమైంది. ఇందుకై కృషి చేసిన అన్ని ప్రభుత్వాలను అభినందిస్తూ, ప్రపంచంలోని అన్ని తీవ్రపరిస్థితుల ఉద్భవితం తిగ్గగల పద్ధతిలో నూ ఒడంబడిక సమకూర్చగలదనే ఆశిస్తున్నామని తీర్మానంలో వివరించబడింది.

డాక్టర్ సయ్యద్ మహమ్మద్ తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ జెనీవాసభలో ఈ ఘనవిజయాన్ని సాధించిన అన్ని దేశాల నాయకులకు జోహార్లు అర్పిస్తూ ఈ నాయకులు శాంతి సాధనకై చేసిన కృషిని ప్రపంచమంతా కృతజ్ఞతను వ్యక్తపరుస్తుందన్నారు.

అంతర్జాతీయ రాజనీతిజ్ఞతా రంగంలో ఈడెన్, మెండెస్‌ఫ్రాన్సు, మాలటావ్, చౌ-ఎన్-లైలు శాంతియుత మార్గాలద్వారా గడ్డుసమస్యా పరిష్కారానికి ఒక కొత్త పంథాను అనుసరించగలిగినందుకు ప్రశంసిస్తూ ఇండో-చైనా యుద్ధ విరమణ సమావేశంలో పాల్గొనకపోయినా ఇండియాకూడా చాలా ప్రముఖపాత్రను నిర్వహించిందని పేర్కొన్నారు. సమాలోచనల ద్వారా ప్రపంచంలోని సమస్యలను పరిష్కరించుకోవటాన్ని జనీవాసభ వ్యక్తపరిచిందనీ, ఇండియా యీవిధానానికి నిరంతరం కృషి చేస్తున్నదనీ, యీరోజున ఇండియా విధానం సవ్యమైనదని చూపుతూ ప్రపంచం గుర్తించిందనీ వివరించారు.

ఇండియా-చైనాలు వారి భవిష్యత్ సంబంధాల విషయంలో ఆమోదించిన అయిదు సూత్రాలను గురించి ప్రస్తావిస్తూ ప్రపంచంలోని అన్ని దేశాలమధ్య సంబంధ బాంధవ్యాలకు ఈసూత్రాలు ప్రాతిపదిక కావచ్చనీ, రెండు విభిన్న ఆర్థిక వ్యవస్థలు కలిగిన దేశాలమధ్య జరిగిన ఈ సంబంధాన్ని యితర దేశాలు విశాలదృష్టితో గుర్తించాలని అన్నారు. ఉభయులూ, దురాక్రమణను చేయకపోవటం, రాజ్యాలపట్ల గౌరవభావం, దేశ అంతరంగిక వ్యవహారాలలో కలిగించకపోవటంవంటి ప్రధానాంశాలు మీదిఒప్పందంకుదిరితే, ప్రపంచం లో యుద్ధభీతి మటుమాయం కాగలదన్నారు.

కొన్ని దేశాలు కమ్యూనిజమంటే భయపడుతున్నాయనీ, యిండియా-చైనాలు ఒడంబడికలోని సూత్రాల ప్రాతిపదికగా వారు ఒడంబడికకు రాగలిగితే, యీ భయానికి ఆస్కారం ఉండదనీ, రష్యాకూడా యీ సూత్రాలమీదనే ఇండియాతో ఒడంబడిక చేసుకోవటానికి సుముఖంగా ఉంటుందని తాను భావిస్తున్నామనీ, ఆ ప్రాతిపదికమీద కమ్యూనిస్టు ప్రపంచం పూర్తిగా మారాయంకాగలదనీ, అప్పుడు ఏ కమ్యూనిస్టుదేశం తిదితిరదేశాల అంతరంగిక వ్యవహారాలలో కలుగజేసుకోదనే హామీ ఉంగలదనీ, అద్వారా శాంతికి హామీ కచ్చితంగా ఏర్పడగలదనీ స్పష్టీకరించారు.

డాక్టరు మహమ్మద్ పాకిస్తాన్‌ని గురించి మాట్లాడుతూ భౌగోళికంగానూ, ఇతరవిధాలా ఇండియా, పాకిస్తానుదేశాలు లంకెపడిఉన్నాయనీ, ఒకరితో ఒకరి సఖ్యతతో విధిగా మెలగవలసిఉన్నదనీ, దురదృష్టవశాత్తు పాకిస్తాన్ నాయకులు విదేశాలవైపు దృష్టిని పెట్టుకొని, తమకు ప్రమాదం తెచ్చే విధానాలను అనుసరించారనీ పేర్కొన్నారు. ఈ సందర్భంలో పాకిస్తాన్ నాయకులను విమర్శించటం తమ ఉద్దేశం కాదనీ, వారు అనుసరించ దలచిన విధానాలు ఉభయదేశాల సహజ సంబంధాలకు విరుద్ధమైనవని చెప్పదలిచామనీ, ఇండియా-చైనాల మధ్య జరిగిన ఒడంబడికను వారు పరిశీలించి దానిలోని సూత్రాల ప్రాతిపదికగా ఉభయదేశాల భవిష్యత్ సంబంధ బాంధవ్యాల విషయంలో ఒడంబడికను విధిగా ఇవాళ్లి కాకపోయినా, మరొకప్పుడైనా అంగీకరించి తీరవలసినదే నని విజ్ఞప్తి చేస్తున్నామని పేర్కొన్నారు.

వలసదేశ విధానాన్నిగురించి పేర్కొంటూ వలస విధానం విధిగా రద్దు కావలసిందే నని నొక్కి వక్కాణించారు. రాయబారాల ద్వారా ప్రస్తావించారు తమ వలసల వ్యవహారాలను పరిష్కరించుకోవాలనీ, బ్రిటిష్ వారు కూడా మలయా వలసవిషయంలో శాంతియుత మార్గాలద్వారా తమ వ్యవహారాన్ని పరిష్కరించుకోగలరని ఆశిస్తున్నామన్నారు.

అమెరికా విధానాన్ని గురించి ప్రసంగిస్తూ ఇండియా-చైనాదేశాల మధ్య జరిగిన ఒడంబడిక ఉద్దేశాన్ని సవ్యంగా ఆకళింపు చేసుకోగలిగితే కమ్యూనిజాన్ని చూసి భయపడవలసిన పని అమెరికాకు ఉండదనీ, అమెరికా ఇండియాకు సాయంచేసినందుకు కృతజ్ఞతలనీ, అమెరికా సహాయాన్ని ఆపుచేస్తామని బెదిరించటంగాని, తమ విధానాన్ని అనుసరిసే మరింతగా సాయపడతామనటంగానీ, తెలివితక్కువనీ పేర్కొన్నారు. (వాస్తవానాలు మిన్నుముట్టాయి.)

ప్రపంచంలో శాంతి వాతావరణాన్ని సృష్టించగలగటానికి తోడ్పడుచేస్తే విదేశ విధానాన్ని నెహ్రూ అనుసరిస్తున్నందుకు నెహ్రూను ప్రశంసిస్తూ తమ శాంతిపథాను ఇండియా విడిచాడనీ, నెహ్రూ విదేశ విధానాన్నే అతురాలా అనుసరిస్తుందనీ ప్రపంచానికి అఖిలభారత కాంగ్రెసు కమిటీ ఎలుగెత్తి చాటుతోందన్నారు.

శేఠ్ గోవిందదాస్

శేఠ్ గోవిందదాస్(మహాకోశల్) తీర్మానాన్ని బలపరుస్తూ అంతర్జాతీయ వ్యవహారాలలో కూడా అహింసాత్మకమయిన విధానం విజయం పొందగలదని ప్రపంచానికి ఇండియా చూపిందనీ, జనీవాసభలో విజయానికి కారణం ఆయా దేశాలు "అహింసా" సూత్రాలను ఆమోదించటమేననీ, ఈ సూత్రాలను ఆమోగించగలప్పుడే సఖ్యతాభావంతో గడువవస్థలను చర్చించగలుగుతారనీ అన్నారు.

వలసవిధానం ఏ ప్రాంతంలో ఉన్నా, ప్రపంచానికి శాంతి ఉండదనీ, ఇండియావలసవిధానాన్ని తీవ్రంగా ఎదిరిస్తూ వస్తోందనీ పేర్కొన్నారు.

నెహ్రూ విదేశవిధానాన్ని ప్రశంసిస్తూ ప్రపంచశాంతికి ఆ విధానమే దోహదమిచ్చిందనీ, ఈరోజున ప్రపంచం గుర్తించిందనీ వివరించారు.

శ్రీ మొసలికంటి తిరుమలరావుగారు (ఆంధ్ర) తీర్మానాన్ని బాగా బలపరుస్తూ జనీవాసభలో ఇండియా కుండాచేయటానికి కొన్ని దేశాలు చాయనీ, ఆసియావ్యవహారాలలో తాత్కాలిక పాత్రను ఇండియా నిర్వహించటాన్ని ఎవరూ అవరోధించలేదనీ అన్నారు. ఇండియా-చైనా ఒడంబడికను భారత ప్రధాని సాధించటం కూడా కార్యమని ప్రశంసించారు. మహాత్మా గాంధి అనుసరించిన అహింసా విధానాన్ని అంతర్జాతీయ వ్యవహారాలలో నెహ్రూ అనుసరించి విజయుడయ్యాడన్నారు.

కె. కె. షా, విజయలక్ష్మి త్రివేదీ, రోహన్‌లాల్ ప్రభృతులు మాట్లాడారు.

భూసంస్కరణల తీర్మానంపై చర్చ

భూమి సంస్కరణల తీర్మానాన్ని గుల్జారీలాల్ నందా ప్రతిపాదిస్తూ కౌలుదార్ల కష్టాలను తొలగించటానికి వెంటనే పూనుకోవాలనీ, కౌలుదార్లకు రక్షణను కలిగించవలసి ఉన్నదనీ అన్నారు. ఒకవ్యక్తి వందలాది ఎకరాలను కలిగిఉండటం భావ్యం కాదనీ, అయితే ఈపని చేసేటప్పుడు ఆహారోత్పత్తి దెబ్బతినకుండా చూడాలనీ పేర్కొన్నారు.

కౌలుదార్లు చెల్లించవలసిన వస్తా తగ్గించవలసిన విషయం త్వరగా ఆలోచించవలసి ఉన్నదన్నారు.

అలగరాయిశాస్త్రి (ఉత్తర ప్రదేశ్) తీర్మానాన్ని బలపరుస్తూ తక్కువగా చాలీచాలని ఆదాయాలువచ్చే భూములు కలిగినవారిని పన్నులనుంచి మినహాయించాలన్నారు. రాష్ట్రప్రభుత్వాలు భూమిసంస్కరణల విషయంలో శ్రద్ధ వహించాలన్నారు.

శ్రీ పంజీవ రెడ్డి గారు (ఆంధ్ర) మాట్లాడుతూ భూమి సంస్కరణలను

(3 వ పేజీ చూడుడు)

సూయజ్ చర్చలకై కైరోకు బ్రిటిష్ యుద్ధమంత్రి రాక

కైరో, జులై 25: సూయజ్ వ్యవహారాలను గూర్చి కైరోలో జరుగుతున్న సమాలోచనలలో పాల్గొనడానికి కైరో వచ్చివున్నాడు. అప్పుడు ఆ సమాలోచనలు విఫలం అయినాయి. ఆ అనంతరం ఇప్పుడు ఈ మంత్రి వచ్చాడు. ఈ మంత్రి రాకనుగూర్చి మాట్లాడుతూ 'ముందు జరిగే విషయాలను గూర్చి మేము ఆలోచించడం మాని వేశాం' అని అన్నారు.

1956 లో ఈజిప్టు ఎన్నికలు

ఈజిప్టుప్రధాని కల్నల్ నజీర్ ప్రభృతి అధికారులంతా విప్లవదిన ద్వితీయ వార్షికోత్సవంలో పాల్గొనడానికి అలెగ్జాండ్రియాకు వెళ్లారు. ఈ సందర్భంలో జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ ప్రధాని నజీర్ 1956లో ఈజిప్టులో అన్నిప్రాంతాలలోను స్వతంత్ర మైన ఎన్నికలు జరుగుతాయని ప్రకటించారు.

టర్కీ-పాకిస్థాన్ సంధిపట్ల ఈజిప్టు వైఖరి

నేడు యిచ్చిన పత్రికా విలేఖరులతో గోష్ఠిజరుపుతూ ఈజిప్టుజాతీయ శాఖా మంత్రి మేజర్ సాలాహుద్దీన్ తమదేశం ఏరకమైన రక్షణమండలంలోను చేరదనీ, టర్కీ పాకిస్తాన్ ఒప్పందంతో తమకుయేమీ సంబంధం లేదనీ స్పష్టంచేశారు. ఇరాక్, టర్కీ పాకిస్తానీ ఒప్పందంలో చేరుతుందటగదా అని విలేఖరులు ప్రశ్నించగా అది పచ్చిఅబద్ధం అని సాలాహుద్దీన్ ప్రత్యుత్తరం ఇచ్చారు. అరబ్ రాజ్యాల రక్షణకు అరబ్ రాజ్యాల భద్రతా మండలం చాలు. అంతకుమించి ఇంకో మండలం అవసరం. బ్రిటిష్‌వారు ఈజిప్టునుంచి వైదొలగితే యీ మండలం మరింతబలపడుతుంది అన్నారు.

అప్పుడు జరిగిన ఇటి సమాలోచనలలోనే పాల్గొనడానికి కైరో వచ్చివున్నాడు. అప్పుడు ఆ సమాలోచనలు విఫలం అయినాయి. ఆ అనంతరం ఇప్పుడు ఈ మంత్రి వచ్చాడు. ఈ మంత్రి రాకనుగూర్చి మాట్లాడుతూ 'ముందు జరిగే విషయాలను గూర్చి మేము ఆలోచించడం మాని వేశాం' అని అన్నారు.

కర్నూలులో అదనంగా 250 ఇళ్ల నిర్మాణానికి కొత్త పథకం

—నిర్మాణశాఖకు ప్రభుత్వాదేశం

కర్నూలు, జూలై 26: రాజధానిలో ప్రభుత్వఉద్యోగులకు మరో 250 ఇండ్లు నిర్మాణానికి ఒక పథకాన్ని అందజేయమని భవనాల నిర్మాణశాఖను ప్రభుత్వం కోరింది.

ప్రస్తుతం కార్యక్రమప్రకారం 500 ఇండ్ల నిర్మాణం ఆంధ్రరాష్ట్ర అవతరణ ప్రథమవార్షికోత్సవం (అక్టోబరు 1) నాటికి పూర్తికాగలవని ఆశిస్తున్నారు.

వరాలు అటంరపరచకపోతే, ప్రస్తుత ఇండ్ల నిర్మాణంలో ఎట్టి ఇబ్బంది లేకుండా పని సాగిపోతుంది. ఈ నెలాఖరున మూడు వందల ఇండ్లు ప్రభుత్వోద్యోగులకు కేటాయించబడతాయని తెలుస్తున్నది. 280 ఇండ్లు పూర్తిలయినవి. పై నెలాఖరుకు మరో వందఇండ్లు సిద్ధంకాగలవని భావించబడుతోంది. (స్వ. వి.)

మారువేషాలతో వచ్చిన పోర్చుగీసు పోలీసులు

భారతభూభాగంలో అరెస్టు

వాపి, జూలై 26: భారతపోలీసులు ఖాళీగా తిరుగుతూ, దాద్రా నుంచివచ్చిన పోర్చుగీసు పోలీసులుగా గుర్తింపబడిన 28 మందిని ఇవాళ వాపి (ఇండియా) పోలీసులు అరెస్టుచేశారు.

ఈ 28 మందినీ పాసపోర్టు నిబంధనల ఉల్లంఘన నేరంకింద పోర్టీ మొదటితరగతి మేజస్ట్రేటు ఎదుట హాజరుపరిచారు.

ఈవ్యక్తులు ఈనెల 22 వ తేదీనాడు నిమోచన వాలంటీర్లచే అరెస్టుచేయబడిన 28 మంది పోలీసులే అయివుంటారని ఇక్కడ భావింపబడుతున్నది. ప్రశ్నానంతరం వీరిని వదిలిపెట్టారు.

దాద్రా పౌరవ్యవహారాల సంపూర్ణ అదుపును గ్రామపంచాయతీ తీసుకొన్నది. శాంతి భద్రతల సంరక్షణ మొదలైన వివిధ పరిపాలన సమస్యలను దర్శించుటకై పంచాయతీ నిన్నరాత్రి అంతా సమావేశమై చర్చలు జరిపింది.

కలరా & అతిసారము
వేసవికాలపు ప్రమాదములు!
ఈ రెంటిని కవిరాజ్ ఎన్. ఎన్. సేన్
కర్పూరారిష్ట
వాడిన మీరు మీ బంధుమిత్రులు సౌఖ్యముగా నుండగలరు. కర్పూరారిష్ట ఇచ్చిన వెంటనే పోగొట్టి, రోగికి తుదకాలమీద ఆరోగ్య మిచ్చును. కలరా, అతిసారలేరులకు చేటికి కవిపెట్టబడిన మందులలో నెల్ల ఉత్తమమైన కృషాప్రద్రవము. ఎప్పటికి యే అవసరం వస్తుందో, ఎందుకైనా మంచిది. ఒక సీసా సిద్ధంగా వుంచుకొనండి. ఖరీదు రు. 1/- మాత్రమే.
కవిరాజ్ ఎన్. ఎన్. సేన్ & కంపెనీ లిమిటెడ్.
18/1 & 19, లోయర్ చిత్పూర్ రోడు, కలకత్తా-1.

గంటల పంచాంగం

శ్రీ జయ సం॥ ఆషాఢ బ॥ ద్వాదశి 1954 సం॥ జూలై 27 మంగళవారం
మం॥ ద్వాదశి 7-55 క్రు 11-58 వర్జ్యం 20-4 ల 21-36 కు.
బ॥ త్రయోదశి జూలై 28 బుధవారం
బ॥ త్రయోదశి 6-18 చతుర్థశి రా 4-19
అర్ధ)11-7 వర్జ్యం 10-49 ల 12-28 కు.

ఆంధ్రపత్రిక

ఒకరు లేయని యొకరించిన సరవళ
యుక్రియము తన మనమందున తగు రా
పొదులకు పనియేయనివికి పరాయణము
పరమధర్మపథములంతెలిసి-(మహాభారతము)

శ్రీ జయ సం॥ ఆషాఢ బ॥ ద్వాదశి
మంగళవారం

లిస్బన్ నినాదాలు

"గోవా మాది. గోవా కొరకు ప్రాణాలు అర్పించడానికి మేము సిద్ధంగా వున్నాము. గోవా కొరకు తమరక్తాన్ని ధారవోయడానికి పోర్చుగీస్ స్త్రీలుకూడా సిద్ధంగా వున్నారు." ఈ విధమైన నినాదాలతో లిస్బన్ వీథులు మొన్న ఆదివారం ప్రతిధ్వనించినవి. ఉద్రేకం, ఆవేశం ఏ మనుష్యునూ పరిష్కరించవు నినాదాలవల్ల సామ్రాజ్యాలు నిలబడవు. లిస్బన్ పౌరుల ఆవేశం, వారినినాదాలు కర్తవ్య నిర్వహణకు, లక్ష్యసాధనకు ఉపక్రమించిన గోవా జాతీయ వాదులను ఎంతమాత్రం భయపెట్టజాలవు. సామ్రాజ్యసంరక్షణకు ప్రాణాలను అర్పింపగల వారి బలంకంటే, స్వాతంత్ర్య సంపాదనకు సర్వస్వం అర్పింపగలవారి బలము ఎప్పుడూ ఎక్కువ. ఈ యథార్థాన్ని ఆసియా ప్రజల స్వాతంత్ర్య పోరాటాలు విస్పష్టంగా వెల్లడించినవి.

బ్రిటన్, ఫ్రాన్సుల కంటే పోర్చుగల్ ఏ విషయంలోనూ బలిష్ఠమైన దేశంగాదు. బ్రిటిష్, ఫ్రెంచి సామ్రాజ్యాల విస్తీర్ణంతో పోలిస్తే పోర్చుగల్ సామ్రాజ్యం పరిగణనకే రాదు. అయినా ఆ రెండురాజ్యాలకూ లేనంతటి సామ్రాజ్య తత్వాన్ని సామ్రాజ్యాభిమానాన్ని పోర్చుగల్ ప్రదర్శిస్తూ వచ్చింది. వాస్తోడిగామానాటి భారతదేశమే ఇప్పటికీ పోర్చుగల్ అధికారులకు కన్పిస్తున్నది, ఈ మూడున్నర శతాబ్దాల్లో ఎన్ని మార్పులు భారతదేశంలోనూ, ప్రపంచం అంతటా వచ్చినవో పోర్చుగీసు అధికారులు గుర్తింప లేకుండా వున్నారు. పోర్చుగల్ అధ్యక్షుడు క్రిందటి అదివారం నాడు లిస్బన్ పౌరుల నుద్దేశించి చేసిన ప్రకటన పోర్చుగల్ అధికారులు ఎంత వెనకబడివున్నారో వెల్లడించినది. తమ శక్తినంతట్నీ వినియోగించి, తమ ఆయుధాలన్నింట్నీ ప్రయోగించి భారతదేశంలోని పోర్చుగీస్ భూభాగాన్ని సంరక్షింపగలమని వీరు ఉద్ఘోషించారు. రక్తపాతాన్ని నివారిందడంలోనే రాజకీయ వేత్తల విజేకం వెల్లడి అవుతుంది. నిరాయుధులైన గోవా ప్రజలపై ఆయుధాలను ప్రయోగించడం సులభమే. కాని ఆయుధాలు, అవి ఎంత శక్తివంతమైనవి అయినా, ప్రజల స్వాతంత్ర్య కాంక్షను అణచలేవు. స్వాతంత్ర్యోద్యమము సైనికదర్పాలతో అణిగిపోదు.

భారత ప్రభుత్వం ఈ పోర్చుగీస్ వలసల విషయంలో ఎంతో సహనంతో వ్యవహరిస్తున్నది. భారత ప్రభుత్వం సంకల్పించి యుండినట్లయితే గోవా జాతీయ వాదులకు ఆయుధాలు అందజేసి గోవా అధికారులపై తిరుగుబాటుకు ప్రోత్సహించడం అంత అసాధ్యమైన కార్యం కాదు. అట్టి విధానాన్ని భారత ప్రభుత్వం ఎన్నడూ అనుసరించదు. అయినా పోర్చుగీస్ అధికారులు భారత ప్రభుత్వంపై ఈ విధమైన ఆరోపణలు చేయడాన్ని మానలేదు.

భారతదేశంలోని విదేశ స్థావరాల విషయంలో ప్రభుత్వ విధానాన్ని అజ్మీర్‌లో అఖిల భారత కాంగ్రెస్ సంఘం ఆమోదించిన తీర్మానాలు ఎట్టి అనుమానాలకూ అవకాశం లేకుండా వివరించినవి. భారత ప్రభుత్వం ఎన్నడూ ఈ స్థావరాల విమోచనకు సైనికచర్యలను జరుపదు. ప్రజల అభిమతాన్ని గౌరవించడానికి మాత్రం ఎప్పుడూ సిద్ధమే. భారతప్రజలు, ప్రభుత్వం స్వాతంత్ర్య పోరాటాన్ని సాగిస్తున్న గోవాప్రజలపట్ల సానుభూతిని ప్రదర్శించడం సహజం నేడు ఈ వుద్యమం గోవా ప్రజలకు మాత్రమే పరిమితమై వుండవచ్చును. క్రమంగా భారతపౌరులు అందరూ ఈ వుద్యమంలో పాల్గొనవచ్చును. పాల్గొనవలసిన పరిస్థితులు ఏర్పడ వచ్చును. అందుకు పూర్తి బాధ్యతను పోర్చుగీస్ ప్రభుత్వమే వహించవలసి వుండును.

పోర్చుగీస్ ప్రజలు గోవా కొరకు ప్రాణాలను అర్పింప నవసరం లేదు. రక్తాన్ని ధారవోయవలసిన అవసరమూ లేదు. కాలగతిని గ్రహించి వారు తమ ప్రభుత్వానికి కర్తవ్యాన్ని బోధించిన చాలును. అదేవారు చేయవలసిన పని. నినాదాలు, ప్రాణార్పణ ప్రతిజ్ఞలు నిరర్థకము. నిరుపయోగము.

నేపాల్‌కు భారతదేశ సహాయం

కొయిరాలా వివరణ

ఖట్మాండు, జూలై 25: యిండియా ఇంతవరకు నేపాల్‌కు ఆర్థిక సహాయం క్రింద 6 కోట్ల 95 లక్షల 50 వేల రూపాయలు ఇచ్చిందని, ఇందులో 2 కోట్ల రూపాయలు కొలంబో పథకం క్రింద ఇచ్చినట్టి సహాయం అని ప్రధాన మంత్రి శ్రీ మాతృకాప్రసాద్ కొయిరాలా నేడు శాసనసభలో ప్రకటించారు.

అమెరికా గూడా చతుర్సూత్ర కార్యక్రమం క్రింద నేపాల్‌కు సహాయం చేస్తున్నది. ఇట్లా అమెరికా ఇస్తున్న సహాయం 9 లక్షల 20 వేల 8 వందల డాలర్లదాకా వుంది.

పాకిస్తాన్ అధిపతి

రాజ్యాంగపరిషత్తుసూచన

కరాచి, జూలై 24: పాకిస్తాన్ రాజ్యాంగం ఆమోదించబడగానే, వెంటనే సంధికాలంలో పని చేయటానికి రాజ్యాంగ పరిషత్తు పాకిస్తాన్ అధిపతిని ఎన్నికొంటుందని లా బీరర్గాల ద్వారా తెలిసింది.

ప్రస్తుత పార్లమెంటు సంధికాలంలో తాత్కాలిక పార్లమెంటుగా వ్యవహరిస్తుందని కూడా తెలిసింది. తాత్కాలిక ప్రభుత్వం తాత్కాలిక శాసనసభ చే విశ్వాసాన్ని ప్రకటించుకోవాలనికూడా తెలిసింది.

ముస్లింలీగ్ కేంద్ర శాసనసభ పార్టీ గత రాత్రి సమావేశమై ఈనిర్ణయాలు తీసుకున్నట్లు చెప్పబడుతోంది.

పాకిస్తాన్ ప్రధాన మంత్రి మహమ్మద్ అలీ యీ విడాది ఆఖరుకు రాజ్యాంగాన్ని తయారుచేసి, రాబోయే సంవత్సరంలో జెనరల్ ఎన్నికలు జరుపుతామని ప్రజలకు వాగ్దానం చేశారు.

వి. కె. కృష్ణమీనన్

లండన్, జూలై 25: వి. కె. కృష్ణ మీనన్ పారిస్‌నుంచి ఇవ్వాళ ఇక్కడికి వచ్చారు. ఇక్కడ మూడురోజులు వుండి ఢిల్లీ వెడతారు. వచ్చేవారం ఢిల్లీలో ఇండోచైనా యుద్ధవిరమణ పర్యవేక్షకసంఘం లో లి సమావేశం జరగనున్నది. అందులో పాల్గొనడానికి వీరు అక్కడికి వెళ్తున్నారు.

ప్రెస్‌కమిషన్ నివేదిక

మరికొన్ని అంశాలు

న్యూఢిల్లీ, జూలై 26: [ప్రెస్ కమిషన్ నివేదికలోని ప్రధాన అంశాలలో చాలా భాగం నిన్ననే ప్రచురించాము. మరికొన్ని విషయాలను ఇక్కడ పొందుపరుస్తున్నాము. సం]

దేశంలో వార్తాపత్రికల సంఖ్య ఇంకా చాలా ఎక్కువకావాలి. జిల్లా ప్రధాన కేంద్రాలలో వార్తాపత్రికలు ఇంకా ఎక్కువగా వెలువడవలసి ఉన్నది.

ప్రజాస్వామిక పరిపాలన చక్కగా పర్యిల్లాలంటే ప్రజలందరికీ సమానావకాశాలుండాలి. ప్రతి వ్యక్తికీ అభిప్రాయాలను ప్రకటించే సమాన స్వేచ్ఛ వుండాలి. ఆర్థికాది సౌకర్యాల వల్ల ఏర్పడ్డ తిర తమ విభేదాలను తొలగించడానికీ, కొత్తగా ఈ పరిశ్రమలోకి వచ్చేవారికి విజయం చేకూరే సమంజసమైన అవకాశం లభించడానికీ ఒక ప్రత్యేక పైజు పత్రికలను అమ్మవలసిన ధరను నిర్ణయించడం అవసరం. ఒక ప్రత్యేకధరకు విక్రయించవలసిన ఎక్కువ పేజీల సంఖ్య నేకాక, విధిగా విక్రయించవలసిన తక్కువ పేజీలను కూడా నిర్ణయించాలి. ప్రామాణికమైన ఒక పేజీకి కానీచొప్పున నిర్ణయిస్తే ఇండియాలోని ప్రాంతీయభాషలలో వెలువడే పత్రికలకూ, ఇంగ్లీషు పత్రికలకూ— అడ్వర్టయిజ్‌మెంట్ మామూలుగా వస్తుందని అనుకుంటే— ఖర్చులన్నింటికీ పరిహారమే మొత్తం రావచ్చు. యీ అడ్వర్టయిజ్‌మెంట్ ఆదాయాన్ని ప్రెస్‌కమీషన్ సభ్యులలో ఒకరు యీ నివేదికలో ప్రత్యేకంగా వివరించారు.

పత్రికల పరిశీలనను క్రమబద్ధం చెయ్యడానికీ, పత్రికల పేజీలను బట్టిధరలను నిర్ణయించాలనేనిబంధనను పరోక్షంగా పత్రికలవారు ఉల్లంఘించకుండ ఉండడానికి ఒక శాసనాన్ని అమలు జరపాలి. ఆ చట్టంలో యీక్రింది అవకాశాలుండాలి.

(1) పత్రికల ఏజంట్లకు ఇచ్చే కమీషన్లు నూటికి 25-331/3 మధ్య పరిమితం చేసే అవకాశం వుండాలి.

(బి) బహుమతుల పోటీలో పాల్గొనే ప్రవేశ పత్రాలను పత్రికలలో ప్రకటించడం అనేది పత్రికా రచనతో నిమిత్తం లేనిపని కనుక వార్తాపత్రికలలోనూ, ఇతర పత్రికలలోనూ అట్టి ప్రవేశ పత్రాల ప్రచురణను నిషేధించాలి.

(సి) ఉచితంగా పత్రికల ప్రతులను పంచిపెట్టే పద్ధతిని పరిమితంచేసి, కొంతకాలంపాటు మాత్రమే తగినన్ని పత్రికలను ఉచితంగా ఇచ్చే పద్ధతి ఏర్పాటు చెయ్యాలి.

(డి) అమ్మకంకాని పత్రికలనువిజంట్లు పత్రికల యజమానులకు తిరిగి పంపించేటప్పుడు అనుసరించదగు ప్రామాణిక నిబంధనలను నిర్ణయించాలి.

దేశంలోని వార్తాపత్రికలకు సంబంధించిన వివరాలన్నింటి నేకరణకు గాను దినపత్రికలశాఖ రిజిస్ట్రారును నియమించాలి.

దిన,వార, వార్తాపత్రికలకు న్యూస్ ప్రింట్ ముఖ్యావసరం, న్యూస్ ప్రింట్ సప్లయి విషయంలో ప్రస్తుతం ఇండియా విదేశాల పై ఆధారపడి ఉన్నది. ప్రస్తుతం ఇండియాలోని వార్తాపత్రికలకు ఏడాదికి 60 వేల టన్నుల న్యూస్‌ప్రింట్ కావాలని అంచనా. న్యూస్‌ప్రింట్ తయారు చెయ్యడానికి మధ్యప్రదేశ్‌లో ఒక ఫాక్టరీ నెలకొల్పుతున్నారు. అది1955 నుంచి పని ప్రారంభిస్తుంది. ఈ మిల్లులో రోజుకు వందటన్నుల న్యూస్ ప్రింట్ తయారవుతుందనుకొంటున్నారు.

విదేశాల నుంచి దిగుమతిఅయ్యే న్యూస్‌ప్రింటునూ, ఇండియాలోఉత్పత్తి అయ్యే న్యూస్‌ప్రింటునూ కలిపి సక్రమమయిన ధరలకు విక్రయించేందుకు గాను ఒక వాణిజ్యసంస్థను ఏర్పాటు చెయ్యాలి.

"వార్తాసంస్థలు తమఅధీనంలో టెలిప్రింటర్లను ఉంచుకుని వాటిని అద్దెకు ఇవ్వడం అనవసరం. తంతి తపాలాశాఖవారే టెలిప్రింటర్లను తమవద్ద ఉంచుకొని నెలకొల్పే బాధ్యత తీసుకొంటే వార్తాసంస్థల ఆర్థిక స్థితిగతులు బాగుపడతవి.

పత్రికలచట్టాలను అమలుజరిపే విషయంలో ప్రభుత్వానికి సలహాలుయిచ్చే సిబ్బంది అవసరం. ప్రస్తుతం యీ విషయంలోవున్న సలహాసంఘం ఇక ముందుకూడా ఉండవలసిన అవసరం లేదు.

ప్రభుత్వం పత్రికలకుయిచ్చే ప్రకటనలకు ఒక క్రమపద్ధతిలో రేట్లునిర్ణయించాలి. పత్రికలు ఏభాషలో వెలువడుతున్నవి? అనే విషయాన్ని పాటించరాదు. ఒక పత్రిక యొక్క ప్రతులుఅమ్మకమవుతున్నవనేవిషయానికిగాక అది ఏ ప్రాంతంలోని ప్రజలకు అందుతున్నదనే విషయానికి అధికప్రాముఖ్యతనిచ్చి ప్రభుత్వం తనప్రకటనలను పత్రికలకు ఇవ్వాలి. ఒకే యాజమాన్యంలో వెలువడే పత్రికల సంఖ్యనుబట్టి ప్రకటనలకు రేట్లు చెల్లించే పద్ధతిని రూపుమాపడానికి ప్రభుత్వం ముందంజవెయ్యాలి.

రాష్ట్ర ప్రభుత్వాలు పత్రికలకు ప్రకటనలను ఇచ్చే పనిని సమాచారశాఖడైరెక్టరుకు అప్పగించడం బాగా లేదు. ఈ పనిని సమాచారశాఖకు ఇవ్వాలి.

పత్రికలు ప్రాయికంగా ప్రజాసమస్యలకు సంబంధించినవి. కనుక ఒక పత్రిక ఎట్టి యాజమాన్యంలో ఉన్నప్పటికీ ఆ పత్రిక యజమాని తన వాక్కులను చెలాయించుకునే విషయంలో కొంత నిగ్రహంతో వ్యవహరించడం అవసరం.

ప్రెస్ కౌన్సిల్ ఏర్పాటా దేశంలో పత్రికలు ఏవిధంగా పనిచేసేందీ పరిశీలించాలి. అయిదేండ్ల తరువాత పత్రికల యాజమాన్య వ్యవస్థను సమీక్షించి, వ్యక్తుల అధీనంలోనుంచి పత్రికల యాజమాన్యాన్ని ధర్మకర్తృత్వ పద్ధతిలోకి మార్చడంవల్ల వచ్చిన ఫలితాలను అప్పటి పరిస్థితుల దృష్ట్యా సమీక్షించి తగినసిఫార్సులనుచెయ్యాలి. అవసరమయితే వాస్తవాల పరిశీలనకు ఒక సంఘాన్ని నియమించాలి.

ఒక పత్రికలో మూడు సంవత్సరాల కంటే ఎక్కువకాలమూ అయిదు సంవత్సరాల కంటే తక్కువకాలమూ పని చేసిన సంపాదకుణ్ణి ఆ పత్రిక నుంచి తొలగించవలసి వస్తే మూడు నెలల నోటీసు ఇవ్వాలి. అయిదు సంవత్సరాల కంటే ఎక్కువకాలం పని చేసిన సంపాదకుణ్ణి తొలగించ వలసివస్తే ఆరు నెలల నోటీసు ఇవ్వాలి. నిష్పాక్షిక అధికారులు నిర్ణయించే పరిహారం సంపాదకునికి ఇవ్వాలి.

పత్రికా రచనయే జీవనోపాధిగాగల పత్రికా రచయితలను పత్రికలలో కంట్రాక్టు పద్ధతిలో గాని లేదా మామూలు పద్ధతిలో గాని నియమించాలి. ఉద్యోగవిరమణ వ్యవధి నోటీసు సంగతి స్పష్టంగా పేర్కొనవలెను.

సహాయ సంపాదకులు, సంపాదకీయాలు వ్రాసేవారూ, న్యూస్ ఎడిటర్ల వంటి సీనియర్ పత్రికా రచయితలలో మూడు సంవత్సరాల కంటే ఎక్కువకాలం పని చెయ్యని వారిని ఉద్యోగం నుంచి తొలగించ వలసి వచ్చినప్పుడు రెండు నెలల ముందుగా నోటీసు ఇవ్వాలి. మూడు సంవత్సరాల కంటే ఎక్కువ అయిదు సంవత్సరాల కంటే తక్కువకాలం పని చేసినవారిని ఉద్యోగంనుంచి తొలగించ వలసివస్తే మూడు నెలలు ముందుగా నోటీస్ ఇవ్వాలి. అయిదేండ్ల కంటే ఎక్కువ కాలం పనిచేసిన వారికి నాలుగు నెలలు ముందుగా నోటీస్ ఇవ్వాలి. ఇదే విధంగా ఇతర పత్రికా రచయితలలో రెండేళ్ళ కంటే ఎక్కువకాలం పనిచెయ్యనివారిని ఉద్యోగం నుంచి తొలగించవలసివస్తే ఒక నెల నోటీసు రెండేళ్ళకు మించి అయిదేళ్ళ కంటే తక్కువ కాలం పనిచేసిన వారికి రెండు నెలలు ముందుగానూ, అయిదు సంవత్సరాల కంటే ఎక్కువ పదిసంవత్సరాల కంటే తక్కువకాలం పనిచేసిన వారికి మూడు నెలలు ముందుగానూ అంతకంటే ఎక్కువకాలం పనిచేసిన వారిని తొలగించ వలసివస్తే నాలుగునెలల నోటీసు ఇవ్వాలని కూడా ప్రెస్ కమిషన్ సిఫార్సు చేసింది.

ప్రెస్ కమిషన్‌వారి సిఫార్సులలో జర్నలిస్టులు, పత్రికలలో మేనేజ్‌మెంటు పైపు పనిచేసే గుమాస్తాలు, ధర్మశాస్త్రంలో ఎట్టి హోదానుకల్గివుంటారో, పరువు నష్టం ఆదీగాగల విషయాలలో పత్రికలవారు ఎట్లు నడుచుకోవాలో, పత్రికల స్వాతంత్ర్యాన్ని అరికట్టే క్రిమినల్ కోడ్ నిబంధనలనుకొన్నింటిని ఎట్లు సవరించాలో గూడా వివరించబడివుంది.

జర్నలిస్టులను, పత్రికలలో మేనేజ్‌మెంటుశాఖలో పని చేసే వారిని "ఉద్యోగి అన్న నిర్వచనం క్రిందికి తీసుకుపోవచ్చి, ఇక ముందు చేసే కార్మిక సంబంధాలబిల్లులో ఈ నిర్వచనంపత్రికలలో పనిచేసే ఉద్యోగులకు గూడా వచ్చేటట్లు చూడాలని, వీరిని ధర్మశాస్త్రంలో పత్రికలలో ఉద్యోగుల అన్నిపేరులు సమోదుచెయ్యాలి అని కమిషన్‌వారు సూచించారు.

జిల్లాలో ప్రజాశాంతిని రక్షించడం పేరు మీదుగా అమలు జరిపిన అనేక శాసనాల్లోను, రాజ్యాంగానికి తెచ్చిన అది సవరణలోను, క్రిమినల్ ప్రొసీజరుకోడ్‌లోను పత్రికలస్వేచ్ఛను స్వాతంత్ర్యాన్ని అరికట్టే అనేకఅంశాలు వున్నాయి కనుక వాటిని తగినట్లు సవరించాలని ముఖ్యంగా రాజ్యాంగానికి తెచ్చిన ఆది సవరణను ఉపసంహరించి, 19 (2) అధికరణాన్ని యథాతథంగా రూపుపొందించడమే యోగ్యమని వీరు భావిస్తున్నారు. పత్రికలలో అభ్యంతరకరమైన విషయ ప్రకటనను గూర్చి వున్నచట్టాన్ని అనుసరించి ప్రస్తుతం పబ్లిషరు, ప్రింటరు మాత్రమే బాధ్యులక్రింద పరిగణింపబడుతున్నారు. ఈబాధ్యతను సంపాదకుడికిగూడా పట్టించాలని వీరు సూచించారు. క్రిమినల్ ప్రొసీజర్ కోడ్‌లో 121 (ఎ) సెక్షను రాజ్యాంగానికి పూర్తిగా విరుద్ధంగా వున్నదని, దీన్ని పూర్తిగా ధర్మశాస్త్రంలోంచి తొలగించాలని కమిషనువారు సిఫార్సు చేశారు. 153 (ఎ) సెక్షనును గూడా రాజ్యాంగానికి విరుద్ధంగా వున్నట్లు ప్రకటించే సావకాశం వున్నది గనుక, అది ఎట్టి ఎట్టి కేసులకు పడుతుందో వివరించడం మంచిదని, అట్లాచేస్తే, యీ బాధ తీరుతుందని, 295 (ఎ) సెక్షనును గూడా అట్లాగే అది పట్టే కేసులకు మాత్రం నియమించాలని 99 (ఎ), 99 (బి) సెక్షనులను పైన పేర్కొన్న సూచనలకు అనుకూలంగా సవరించాలనీ వీరు కోరారు.

144 సెక్షను పత్రికల వారికి పట్టదన్న వివరణ వున్నప్పటికీ, అది ప్రయోగింప బడినప్పుడు, అది తమకు

(ఎనిమిదవ పేజీ తరువాయి)

"ప్రజాస్వామ్య విధానం ప్రవర్ధమానం కావాలంటే ప్రజల శ్రద్ధ అవసరం"

ఆర్థికమంత్రి విశ్వనాథంగారి హితవు

కర్నూలు, జూలై 25: ప్రజాస్వామ్యం పర్యిల్లడానికి నియంత్రిత్వం వినియోగపడదు. సంపాదించుకొన్న స్వాతంత్ర్యం తమ అనుభవంలోకి వచ్చి దినదినాభివృద్ధి చెందటట్లుచూడ వలసిన భాధ్యత ప్రజలపై ఉన్నది. పార్టీలు నికరించే నిధులు ఎక్కడి నుంచి వచ్చిందీ అని ఏవిధంగా ఖర్చవుతున్నదీ అజమాయిషీ చెయ్యడానికి ఒక శాసనం అవసరం. పార్టీలలో పని చేసే కార్యకర్తలు రాజకీయాలనే వృత్తిగా స్వీకరించే పద్ధతికంటే నిజాయితీ గల పార్టీల కార్యకర్తలందరికీ వేరే వృత్తి చూపించితే రాజకీయాలు ఇప్పటికంటే బాగుపడే అవకాశం కనిపిస్తుంది" అని నిన్నరాత్రి విజయవాడ రేడియో కేంద్రంనుంచి "ప్రజాస్వామ్యంలో ప్రజల బాధ్యతలు" అనే విషయంగురించి ప్రసంగిస్తూ ఆర్థికమంత్రి శ్రీ టి. టి. విశ్వనాథం గారు అన్నారు.

ఆ ప్రసంగంలో ఇంకా యిలా ఉన్నది.

"అనేకమంది మహనీయుల త్యాగాలఫలితంగా మనకు స్వాతంత్ర్యం సిద్ధించింది. వారందరి పేర్లూ మనకు తెలియవు, కాని, మహాత్ముని పేరు మనకు తెలుసు. ఆయన నాయకత్వాన మనం స్వాతంత్ర్య సమరం సాగించి స్వరాజ్యం సాధించాము.

"నలభయిసంవత్సరాలనుంచీ కలలుగాయు న్న ప్రత్యేక రాష్ట్రం ఆంధ్రులకు లభించింది. చరిత్రలో అనన్య త్యాగాలలో ఒకటయిన ఒక ఆత్మబలిదానం పర్యవసానంగా మనకు ఆంధ్రరాష్ట్రం సిద్ధించింది. ఇటు జీవితాలనో లేక అటు స్వాతంత్ర్యాన్నో లేక రెండింటినీగాని త్యాగంచెయ్యనిదే మనం తర కార్యాలేమీ సాధించబడలేదు.

"త్యాగంవల్ల ఫలితం వచ్చిందంటున్నాము. అంటే వచ్చిన ఫలితాలను అనుభవించాలంటే త్యాగదృష్టి అవసరమని అర్థమన్నమాట. యీ త్యాగదృష్టిని పాధ్యమయినంతవరకు అలవరచుకొనని దేశాలు తాము సాధించిన విజయాలను కోల్పోతున్నవి. కనుక స్వాతంత్ర్యం స్థిమితపడడానికి అనుగుణంగా త్యాగదృష్టిని విస్మరిందకుండా ఉండడం ప్రజాస్వామ్యంలో మొదటి బాధ్యత.

"పరిపాలన సాగించడానికి ప్రజలను కాపాడడానికి తాము జన్మించామని పూర్వం రోజులలో రాజులు భావించేవారు. ప్రజలు కూడా అదే విధంగా అనుకునేవారు. కనుక ప్రజలు సుఖంగా ఉండకపోతే రాజులే దానికి బాధ్యులని తలపోసేవారు. ఇప్పుడు ఆ పరిస్థితి మారిపోయింది. రాజులు లేరు. ప్రజలే పాలకులయారు. మన సుఖాన్ని అభివృద్ధి చేసుకొనవలసిన బాధ్యత మనదే. యీ బాధ్యతను ఇంకొకరిమీద వేసి మన కష్టాలకు వారిని నిందించే అవకాశం లేదు. కనుక యీ ధర్మాన్ని ప్రజలు నిరంతరం గుర్తుంచుకొనడం ప్రజాస్వామ్యంలో ప్రజల రెండవ బాధ్యత.

"ఈనాడు కూడా కొన్ని దేశాలలో కొందరు పాలకులున్నారు. వారు పూర్వకాలంనాటి రాజులవంటి వారు కారు. నియంతలు. పూర్వం అనేక దేశాలలో రాజరికం వంశాను గతంగా వచ్చేది. ఈనాటి నియంతృత్వ పరిపాలకులు అటువంటివారు కారు. నియంతృత్వం వంశాను క్రమంగా రాదు. అధికారం చేజిక్కి పరిపాలనా నియంతలు కూడా ప్రజాస్వామిక పరిపాలనాభివృద్ధికి కృషిచేస్తామని వాగ్దానం చేస్తారు. అధికారంలోకి వచ్చిన తరువాతి స్వాతంత్ర్యాన్ని సుస్థిరం చేయడానికి నియంతృత్వం ఒక్కటే సరయిన మార్గమంటారు. ఈవైఖరి అధికారంలోవున్న వారికి చాలా అనుకూలమయినది. నియంతృత్వ పరిపాలనలో ప్రజాబాహుళ్యానికి ఉత్సాహంగా కృషి చేసే అవకాశం ఉండదు. వారికి తిండీ, గుడ్డా మొదలయినవి ఉండవచ్చు. బహుశా కొన్ని దేశాలలో కంటే ఎక్కువగానే నియంతృత్వంలో ప్రజలకు తిండి మొదలయినవి ఎక్కువగా లభించవచ్చు. జెయిలులో వుండే ఖైదీలకు కూడా తిండి గుడ్డా దొరువుకొనడానికి పత్రికలూ మొదలయినవి ఇస్తారు. అయితే ఖైదీలు జైలు సూపరింటెండెంట దయాదాక్షిణ్యాలపై ఆధారపడి ఉంటారు. నియంతృత్వ పరిపాలనలోని ప్రజల పరిస్థితి కూడా ఇంతే. భావప్రకటన స్వాతంత్ర్యం ఉండదు. సాంఘిక భద్రతకుగాని, దేశశ్రేయస్సుకుగాని ప్రమాదం కలిగించకుండా ప్రజలు తమ స్వేచ్ఛాభిప్రాయాలు ప్రోత్సహించినట్లు వ్యవహరించే అవకాశంలేదు. ఇట్టి అవకాశం ఉన్నదే ప్రజాస్వామిక పరిపాలన. తిండి, గుడ్డ, ఇల్లు అవసరమే. కాని వాటితోపాటు సంస్కృతి, భావప్రకటనా స్వాతంత్ర్యం, ఆరోగ్యాభివృద్ధి సౌకర్యాలు కూడా ఉండాలి.

"యుద్ధాన్ని యుద్ధంతో నివారించలేము. అట్లాగే నియంతృత్వానికి నియంతృత్వంద్వారా స్వస్తి చెప్పలేము. కనుక ప్రభుత్వంచేసే పనులు అటు నియంతృత్వానికి దారి తీస్తున్నవా? లేక ప్రజాస్వామ్యాభివృద్ధికి సహాయపడుతున్నవా అనే విషయాన్ని ప్రజలు జాగ్రత్తగా పరిశీలించాలి. ఈ విషయం స్పష్టంగా తెలుసుకోకపోతే ఒక దశలో నియంతృత్వం చెప్పేమాటలలో, ప్రజాస్వామ్యవాది చెప్పే ఒకే రకంగా కనిపించి ప్రజలలో గందరగోళం ఏర్పడే అవకాశం ఉన్నది. ప్రజలు-ప్రభుత్వసరాలు అనే భాష విపరీతంగా వినిపిస్తుంది. అందువల్ల తెలియకుండా నే ప్రజలు నియంతృత్వాన్ని బలపరిచే ప్రమాదం ఉన్నది. అంటే స్వరాజ్య సముపార్జనతో ప్రజలు తినివేసెందుకు, దాని అభివృద్ధికి నిరంతరం కృషి చెయ్యాల్సిన్నుంటుంది. తమ అనుభవంలో ఆ స్వాతంత్ర్యంకనిపించేటట్లు ప్రజలు కృషి చెయ్యాలి. స్వాతంత్ర్యం పర్యిల్లడానికి ప్రజలు ఆర్థికంగా అభివృద్ధిచెందడం అవసరమైన వాతావరణం నెలకొల్పడం అనేది మీకు అన్నింటికంటే ప్రధానమయిన బాధ్యత.

ప్రజల చైతన్యం

"పూర్వం రోజులలో ప్రజలకు ఏమి కావలసినదీ రాజులకు తెలుసుననుకు నేవారు. ఇట్టి భావాలవల్ల చరిత్రలో సంభవించిన అనర్థాలేమిటో మనకు తెలుసు. తుదకు రాజరికానికి స్వస్తి చెప్పి ప్రజాస్వామిక పరిపాలనా వ్యవస్థను, రాజకీయవ్యవస్థలను ఏర్పాటు చేసుకొనవలసి వచ్చింది. ఈ విషయంలో ప్రజల బాధ్యత మరొకటివున్నది. వారందరూ సమావేశమై దేశశ్రేయస్సే మిటో తమదేశశ్రేయస్సుకు తాము ఏమి చెయ్యాలో ఆలోచించాలి. యిరుగు పొరుగుదేశాలతో తమకు సంబంధం ఉన్నంతవరకూ ఏమి చెయ్యాలనే విషయం కూడా ఆలోచించాలి. యీ విధంగా నిర్ణయాలను రూపొందించే హక్కు ప్రజలది. హక్కు అనడంకంటే బాధ్యత అనడమే సమంజసం.

"శ్రేయోరాజ్యాభిప్రాయం ప్రపంచంలో వ్యాపించుతున్న కొద్దీకీ పరిపాలనా వ్యవహారాలపట్ల ప్రజలు ఎక్కువ శ్రద్ధ చూపించవలసిన అవసరం ఎక్కువవుతున్నది. ప్రభుత్వం ప్రజల సహకారంపై ఆధారపడి ఉంటుంది. కనుక ప్రజలు ప్రభుత్వ లోపాలను ప్రభుత్వానికి తెలియచెయ్యాలి. ఈరకం పరిపాలనా వ్యవస్థలో ప్రజలకు ప్రభుత్వానికీ శాసన సభ్యులు మధ్యవర్తులు. తన నియోజక వర్గంలోని ప్రజలనుంచి చెడులు శాసనసభ్యునికి తెలుసు. తనకు అనుకూలంగా నోటు చెయ్యని ప్రజలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేసే అవకాశం లేదు. అట్లాగే శాసనసభ్యుడు కూడా తనను బలపరచని వోటర్ల శ్రేయస్సును విస్మరించరాదు. కనుక శాసనసభ్యులూ, ప్రజలూ కలసి అవసరమైన కార్యక్రమాలను నిర్ణయించాలి. ప్రజావసరాలకు సంబంధించిన కార్యక్రమాలకు, ప్రజలూ, శాసనసభ్యులూ కలసి నిష్పాక్షికంగా నిర్ణయిస్తే వాటిని అమలు జరపడం ప్రభుత్వానికి సులభమవుతుంది. ఒక వేళ అట్టి నిష్పాక్షిక ప్రజోపయోగ కార్యక్రమాలకు ప్రభుత్వం అమలు జరపకపోతే ఎందుకు అమలు జరపలేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించవచ్చు.

"ప్రజలు ఎవరినో ఒకరిని నమ్మడం మంచిదే. అవసరంకూడానూ. అయితే తమ స్వయం కృషిని కించపరిచేటంతగా ప్రజలు తమ విషయాలను ఇతరులకు దత్తం చెయ్యరాదు. ఎన్నికలలో ప్రజలమీదముఖ్యమైనబాధ్యతఉన్నది ఎన్నిక అయ్యే శాసనసభ్యుల స్వభావాలను బట్టే ఏర్పడనున్న ప్రభుత్వం యొక్క స్వరూపంకూడా ఉంటుంది. ఈ నాటి పార్టీ వ్యవస్థల స్వరూపాన్నిబట్టి వోటర్లు తమకు వచ్చిన అభ్యర్థినికాక పార్టీలను బట్టే అభ్యర్థులను ఎన్నుకోవలసి వస్తున్న మాట నిజమే. పార్టీ ఎట్టి విధ అభ్యర్థులకూ గల భక్తివిశ్వాసాలను బట్టే పార్టీ అభ్యర్థులను నిర్ణయించడం మామూలు. పార్టీ శ్రేయస్సు - దేశశ్రేయస్సు సమన్వితమైన దూరదృష్టిగల పార్టీఅభ్యర్థులు ఎన్నికలలో గెలుపొందేటంతవరకూ పార్టీ నిర్ణయించే అభ్యర్థులను ప్రజలు గెలుపొందించడంలో ప్రమాదమేమీలేదు. ప్రజలను వారి నిర్ణయానికి వదిలివేస్తే వారు సరయిన నిర్ణయం చేస్తారని నా అభిప్రాయం. అయితే ఆఖరు నిముసంలో అనుకోని సంఘటనలు అనేకం జరుగుతున్నవి. సభ్యుల సంపన్నులు పార్టీలోవుంటే, పార్టీ నిధులయితే గలదయితే ఈ ప్రమాదాలను నివారించవచ్చు. ఎన్నికలు అనేవి దేశాభ్యుదయ సాధనకు మార్గాలని గమనించితే రాజకీయాలు బాగుపడతవి. ఎన్నికలు పూర్తిఅయి ప్రభుత్వం ఏర్పడినతరువాత శాసనసభ తన కార్యక్రమాలపాలను ప్రజాతంత్రాన్ని నిర్వర్తించేట

సెంట్రల్ రైల్వే.

రైల్వే డాకుమెంట్లు పోయినవి

దిగువ వివరించిన స్టేషనులలో ఆయా స్టేషనుల కెదురుగా తెలుపబడిన డాకు మెంట్లు కనుబడకుండా పోయినట్లు రిపోర్టులు వచ్చినవి గాన ప్రజలు వానిని దొరికితే కార్యములకు వాడకుండునట్లు మరల గోరడమైనది.

(1) సింగరణి కాలరీస్ : లోకల్ గూడ్సు కోల్ ఇకవాయిస్ "టుపే" పుస్తకములోని నెం. 10009 ఫోలియోలోని మూడు ఫాయిల్సు (2) బెజవాడ పారికి అవుట్ షెడ్డు ఇకవాయిస్ "పెయిడ్" పుస్తకములోని ఫోలియో నెం. 05999 యొక్క ఇకవాయిస్ ఫాయిల్ (3) అటార్రా - లోకల్ గూడ్సు ఇకవాయిస్ "టుపే" పుస్తకము నెం. 5750 లోని ఫోలియో నెం. 100 యొక్క రైల్వే రశీదు ఫాయిల్ (4) ట్రేస్ సూపరింటెండెంటు ఆఫీసు - పైకుల్లా - లోకల్ "టుపే" పార్సిల్ బిల్లుపు పుస్తకం నెం. 1526లో నెం. 1 నుండి 100 వరకు బిల్లు కేటులో నున్న ఫోలియోల అన్ని ఫాయిల్సు; నెం. A 1420 A 1588 పుస్తకములలో 1 నుండి 100 వరకు బిల్లు కేటులో గల ఫోలియోల అన్ని ఫాయిల్సు (5) స్పెషల్ ట్రావెలింగ్ టికెట్టు ఎగ్జామినర్, హెడ్ క్వార్టర్సు, బొంబాయి లోకల్ ఎక్సెస్ ఫేర్ రసీదు పుస్తకము నెం. 3044 లో బిల్లు కేటులో నున్న నెం. 86 నుండి 50 వరకు గల ఫోలియోల అన్ని ఫాయిల్సు (6) మునిక్ గార్ ఎక్సెస్ ఫేరు టికెట్టు పుస్తకములో నెం. 89476 ఫోలియో యొక్క రికార్డు ఫాయిల్ (7) కొచిగూడా మనీ రశీదు పుస్తకము నెం. 97 లో ఫోలియో నెం. 28896 యొక్క రికార్డు ఫాయిల్; (8) నందేడు లోకల్ "పెయిడ్" పార్సిలు బేబిల్లుబుక్కులో, నెం. 92769 ఫోలియో యొక్క రికార్డు ఫాయిల్ (9) బుర్బూ బాబాద్ - లోకల్ "టుపే" పార్సిలు బేబిల్లు పుస్తకము నెం. 7, నెం. 61776 ఫోలియో యొక్క అన్ని ఫాయిల్సు. (10) గంజిబసోడా - లోకల్ గేజిటిక్కెట్టుపుస్తకము నెం. 1971 లో, నెం. 17 ఫోలియో యొక్క ఫాయిల్; నెం. 18 ఫోలియోలో రికార్డు ఫాయిల్సు; 29 ఫోలియో యొక్క అన్ని ఫాయిల్సు. (11) ములండ్ - లోకల్ ఎక్సెస్ ఫేర్ రశీదు పుస్తకము నెం. 9200 లో బిల్లు కేటులో నున్న నెం. 45 నుండి 50 ఫోలియోల అన్ని ఫాయిల్సు. (12) ఘాట్ కోపార్ - లోకల్ ఎక్సెస్ ఫేర్ రశీదు పుస్తకము నెం. 9401 లో, బిల్లు కేటులో నున్న నెం. 86 నుండి 50 ఫోలియోల అన్ని ఫాయిల్సు. (13) బిర్లానగర్ - క్యాష్ మెమో పుస్తకము నెం. 8885, నెం. 93 నుండి 97 ఫోలియోల అన్ని ఫాయిల్సు ఫారిన్ డిపాజిట్ అకౌంటు బుక్కు నెం. 215లో నెం. 50 ఫోలియో యొక్క అన్ని ఫాయిల్సు. (14) ఛాలిస్‌గోన్ - తిరుగు ప్రయాణం బోచరు పుస్తకము నెం. 3070 లో నెం. 50 ఫోలియో యొక్క ఫాయిల్ (15) బనపూరా - లోకల్ గూడ్సు ఇకవాయిస్ "టుపే" బుక్కు నెం. 8357 నెం. 44 ఫోలియోలోని రికార్డు, రైల్వే రశీదు, మరియు ఇకవాయిస్ ఫాయిల్సు. (16) వాడీ బందరు - (ఎ) లోకల్ గూడ్సు ఇకవాయిస్ "పెయిడ్" పుస్తకము నెం. 190 లో ఫోలియో నెం. 64 లోని రికార్డు, రైల్వే రశీదు, మరియు ఇకవాయిస్ ఫాయిల్సు; (బి) ఫారిన్ గూడ్సు ఇకవాయిస్ "టుపే" పుస్తకం నెం. 6240 లో, నెం. 2 ఫోలియోలోనికి రికార్డు, రైల్వే రశీదు, జంక్షన్ మరియు త్రూ ఇకవాయిస్ ఫాయిల్సు. (17) రసూల్ - లోకల్ గూడ్సు "టుపే" ఇకవాయిస్ బుక్కు నెం. 5077 లో ఫోలియో నెం. 56 యొక్క రికార్డు ఫాయిల్ (18) మంచిరియల్ - లోకల్ పెయిడ్ పార్సిలు బేబిల్లు పుస్తకము ట్రాన్సిటు కేటు నున్న నెం. 86924, 96947 ఫోలియోల అన్ని ఫాయిల్సు (19). వరి-లోకల్ "పెయిడ్" పార్సిలు బేబిల్లు పుస్తకం నెం. 2781, నెం. 5 మరియు 6 ఫోలియోల రశీదు ఫాయిల్సు. (20) షోలాపూరు - ఫారిన్ ఎక్సెస్ ఫేర్ రశీదు పుస్తకము నెం. 328 లో నెం. 23 నుండి 25 ఫోలియోల అన్ని ఫాయిల్సు. (21) దోర్నకల్ ఎక్సెస్ ఫేరు టికెట్టు పుస్తకము నెం. 69500 నుండి 69549 ఫోలియోల అన్ని ఫాయిల్సు. (22) కొమ్మూరు - గేట్ పాస్ పుస్తకం నెం. 5729 లో ఫోలియో నెం. 35 యొక్క మూడు ఫోలియోలు. (23) బరక్ - ఫారిన్ గూడ్సు "టుపే" ఇకవాయిస్ పుస్తకము నెం. 142 లో ఫోలియో నెం. 5రి యొక్క రికార్డు, రైల్వే రశీదు, త్రూ మరియు ఇకవాయిస్ ఫాయిల్సు.

'కొత్త పరిశ్రమల స్థాపనద్వారా దేశ ఆర్థికాభ్యున్నతి సాధించడం ఉత్తమం'

మనపరిమిత సంపదతో పాతఫాక్టరీల కొనుగోలు నష్టదాయకమని నెహ్రూ హెచ్చరిక

నాల్గు తీర్మానాలకు ఎ. ఐ. సి. సి. ఆమోదం

అజ్మీరు, జులై 25 : అఖిలభారత కాంగ్రెసు కమిటీ వారు నేటి సమావేశంలో పరిశ్రమలు, ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి, విదేశీవలసలు దేశపరిస్థితుల సింహావలోకనాలకు సంబంధించిన నాలుగు అధికార తీర్మానాలను ఆమోదించారు. మొత్తంమీద నేటి సమావేశం 7 గంటలసేపు జరిగింది.

కాంగ్రెసు పారిశ్రామిక విధానానికి సంబంధించిన తీర్మానంపై సుదీర్ఘచర్చ జరిగింది.

ప్రస్తుతం అనుసరించ బడుతున్న పారిశ్రామిక విధానంపట్ల అసంతృప్తి వెల్లడిస్తూ పరిశ్రమలను జాతీయం చెయ్యాలనీ, మానేజింగు విధానాలు రద్దు చెయ్యాలనీ భారీపరిశ్రమలకూ, కుటీర పరిశ్రమలకూ మధ్య పరిహార్దులు ఏర్పరచాలనీ సభ్యులు నొక్కివక్కాణించారు. ఇది కేవలం పారిశ్రామికుల పీపు తట్టినట్టు ఉన్నదనీ, ఈధోరణికి ఇప్పుడు స్వస్తి చెప్పాలనీ ఎన్. వి. గాడ్గిల్ ఉద్ఘాటించారు.

ఏసవరణలూ లేకుండానే తీర్మానం ఆమోదింప బడింది.

ప్రధాని స్పష్టీకరణ

ఈతీర్మానంపై జరిగిన చర్చలో ప్రధాని నెహ్రూ కలుగచేసుకుని మన కున్న పరిమితమైన సంపదలను పాత ఫ్యాక్టరీలు పదికొనడానికి ఖర్చు పెట్టడం శుద్ధ దండుగ అని సభ్యులు గ్రహించాలన్నారు. సాంకేతికంగా నేడు బ్రహ్మాండమైన మార్పులు వస్తున్నవి. ఇది అణుశక్తియుగం. విప్లవాత్మకమైన పరిణామాలు సంఘటిల్లే తరుణం. ఈసమయంలో పరిశ్రమలను జాతీయం చేస్తామనడం పోషలిస్టు వాదం కాదు. కమ్యూనిస్టువాదం కాదు. అసలిది సహేతుకమైన వాదమే కాదు.

నేడు మనదేశ పరిస్థితులకు అన్ని విధాలా సముచితమైన విధానం మనం అనుసరించాలి. అది శాంతియుతమైన దిగా ప్రజాస్వామిక లక్షణలక్షితమైన దిగా వుండాలి. వాస్తవికతను మనం గుర్తించాలి. వాగాడంబరానికిలోనయి. పొరబడరాదు. మనవంటి దరిద్ర దేశం తన ఆర్థికవ్యవస్థ పునర్నిర్మించుకోవాలంటే దానికి మార్గంఏదీ పాతబడ్డ ఫ్యాక్టరీలు కొని ఉన్నడబ్బు దండుగ చేసుకోడం కాదు. మన సంపదలను కొత్తపరిశ్రమల స్థాపనకు అంకితం చేయడం అని ప్రధాని నెహ్రూ విశదీకరించారు.

పారిశ్రామిక విధాన తీర్మానానికి ప్రతిపాదించబడిన వివిధ సవరణలను ప్రస్తావించుతూ, కుటీరపరిశ్రమలకు, భారీపరిశ్రమలకు సరిహద్దులు ఏర్పరచడం జరుగగలదని ఈ తీర్మానం స్పష్టంచేస్తే ఉన్నదని ప్రధాని చెప్పారు. అయితే ఏ ఏ సందర్భాలలో సాధ్యమో ఆయా సందర్భాలలోనే ఈ ఎల్లలు ఏర్పరచబడుతవి. అసాధ్యమైన చోట్ల పరిహద్దులు కావాలనడం సమంజసం కాదు. ఎన్. వి. గాడ్గిల్ వెలిబుచ్చిన అభిప్రాయాలు" అంగీకారయోగ్యములైనవే అయితే వాటిలోని సాధ్యసాధ్యతలను వాస్తవిక దృష్టితో చూడాలి అని ప్రధాని అన్నారు.

రాజ్యాంగ సవరణకు సంబంధించి, గాడ్గిల్ చేసిన ప్రస్తావన ముచ్చటిస్తూ రాజ్యాంగంలో చెయ్యబోయే సవరణ ఆధారంగా, ఇప్పుడు తీర్మానం చేస్తామనడం భావ్యం కాదనీ, ఉన్న పరిస్థితులను చూచుకుని, వాటికి తగిన విధంగా తీర్మానాలు చేసుకోవాలనీ ఆయన అన్నారు. ఇంతకీ ఈ తీర్మానం కాంగ్రెసు ఆర్థిక విధానాన్ని పూర్తిగా ప్రతిబింబించేది కాదు. ఇది ఒక అంశానికి చెందినది మాత్రమేనని ప్రధాని అన్నారు.

పరిశ్రమల తీర్మానం తరువాత చేసిన తీర్మానాలపై ఆర్థిక చర్చ జరుగలేదు.

భారత దేశంలోని విదేశీ వలసలకు సంబంధించిన తీర్మానం 15 నిముషాల తరువాత ఏకగ్రీవంగా చర్చ ఆమోదించ బడింది.

దేవకీనందన్ నారాయణ్ (బొంబై) ఈ తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ వలసలలోని ప్రజలు భారతీయులు సోదరులేనని, వారికి మనం అన్ని విధాలా సహాయం చేయాలనీ అన్నారు. అంతకు బ్రిటిష్ వారి భారతీయులకు స్వాతంత్ర్యం ఇవ్వవలసి రాగా, ఇక ఈ వలసలను పట్టుకు కూర్చున్న ఫ్రెంచి, పోర్చుగీసులు ఇలాగే ఉట్టి కట్టుకు ఉండడం అసంభవమనీ, వీరు ఇంకా ఈ విషయం గ్రహించలేక పోతున్నారనీ ఆయన అన్నారు.

పరిశ్రమల తీర్మానంపైచర్చ

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి డాక్టర్ బి. సి. రాయ్ పారిశ్రామిక విధానానికి సంబంధించిన తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ, పారిశ్రామిక సమస్య గురించి గట్టిగా ఆలోచించి, ఒకవైఖరిని ఏర్పాటు చేసుకోవడానికి కాంగ్రెస్ తొలిప్రయత్న మిదేననీ, తొలి పంచవర్ష ప్రణాళిక సందర్భంలో ప్రభుత్వమైతేనేమి, ప్లానింగుకమిషను వారైతేనేమి పూర్తిగా నీతిపాటుదల ఏర్పాట్లపైనా, సమాజసేవాకార్యక్రమాలపైనా దృష్టి కేంద్రీకరించారనీ అన్నారు. అప్పట్లో పరిశ్రమలకు ప్రాధాన్యత లేకపోయింది.

అయితే ఇక రెండవపంచవర్ష ప్రణాళికలో పరిశ్రమలకు సంబంధించి ఎట్టి విధానం అనుసరించాలో యీ తీర్మానం ద్యోతకపరచగలదని బి. సి. రాయ్ అన్నారు. మనదేశం వ్యావసాయక దేశమే అయినా పరిశ్రమలకు ఉచితస్థానం ఉండితీరాలి. ఎంత మంచి విత్తనాలు నాటినా, యెంత గొప్ప రసాయనిక ఎఱువులు వాడినా, ఎక్కడో అక్కడపంటకు పరిమితి ఉంది. పరిశ్రమలకు అలాకాదా వీటివల్ల అభివృద్ధికి హద్దులుండవు. అందువల్ల దేశాన్ని పారిశ్రామికం చేయడం గురించి గూడా ఆలోచించుకోవాలి అనిఆయన చెప్పారు.

లక్ష్యాలు

పారిశ్రామికాభివృద్ధికి ఈ తీర్మానంలో మూడు పరమ లక్ష్యాలు పొందుపరచబడి ఉన్నవి.

మొదటిది ఉత్పత్తి అభివృద్ధి చేయడం. రెండవది ఇతోధికంగా ప్రజలకు ఉపాధులు చూపడం. మూడవది ఏమిటంటే, దినికి, సామాజిక ఆర్థిక సమానతలను ప్రాతిపదికగా ఏర్పరచుకోవడం.

అల్లూరి సత్యనారాయణరాజుగారు (ఆంధ్ర) తీర్మానాన్ని బలపరుస్తూ ఈ తీర్మానంలో రూపొందించిన పారిశ్రామిక పథకం కుటీర పరిశ్రమల అభివృద్ధికి దోహదంచేసి, తద్వారా నిరుద్యోగ నిర్మూలనకు తోడ్పడగలదన్నారు.

ఈసందర్భంలో దేశాభివృద్ధి కార్యకలాపాలపట్ల కమ్యూనిస్టులు ప్రదర్శిస్తున్న వైఖరిని ఈయన విమర్శించారు. దేశ స్వాతంత్ర్యానికి దేశ అభివృద్ధికీ, పురోగమనానికి కూడా భారత కమ్యూనిస్టు పార్టీ శత్రువని ఆయన ఉద్ఘాటించారు.

గోపలభాయ్ భట్ (రాజస్థాన్) భారీపరిశ్రమలకు, కుటీర పరిశ్రమలకూ మధ్య సరిహద్దులు ఏర్పరచాలని సవరణ ప్రతిపాదించారు.

అగ్నిభోజ్ (నాగపూర్) విదేశీ పరిశ్రమల కిచ్చినట్లే, స్వదేశీయ పరిశ్రమలకు కూడా, ఒకనిర్దిష్టవ్యవధిలోగా జాతీయకరణ చేయమని హామీ ఇవ్వాలన్నారు.

ఎన్. వి. గాడ్గిల్ (మహారాష్ట్ర) నేడు దేశంలో లక్షలాది ప్రజలు ఉద్యోగాలులేక ఉపాధులు కనపడక అల్లాడుతూ ఉండడానికి కారణం మనం ఒక పథకం విధానాన్ని అనుసరించక పోవడమేనన్నారు. సరిఅయిన విధానంలేకనే గనులలోని కార్మికులు వేలసంఖ్యల్లో బయటకు రావలసి వచ్చిందన్నారు.

ఇప్పుడు ప్రతిపాదించబడిన తీర్మానంచూస్తే అనేకవిషయాలు అతిస్థూలంగా సూత్రీకరించినందువల్ల దీన్ని ఎదుర్కొని విమర్శించడానికి కూడా సాధ్యంకావటంలేదనీ, ఈ తీర్మానాన్ని ప్రకటించి ప్రజల అభిప్రాయాలూ సూచనలూ తెలుసుకోవాలనీ గాడ్గిల్ అన్నారు.

ప్రభుత్వంచేసిన పనులను చిన్నపుచ్చడం తన అంతర్యం కాదనీ, పరిశ్రమల సమస్యనీ, నిరుద్యోగ సమస్యనీ తేలుపరచలేకపోయారనే తాను చెప్పదలచానని ఆయన అన్నారు.

ముఖ్యంగా ఈ తీర్మానంలో, ప్రస్తుతంఉన్న పరిశ్రమలను జాతీయం చేయబడటంలేదని పేర్కొనడం కేవలం పారిశ్రామికుల చెవ్వు తెట్టడంవంటిదేననీ గాడ్గిల్ అన్నారు.

వరసపెట్టి ధనికులకే అన్ని సౌకర్యాలు సమకూర్చుతున్నారనీ, దీనివల్ల ధనికులు మరీ ధనవంతులౌతున్నారనీ, దరిద్రులు అధఃపతన మవుతున్నారనీ గాడ్గిల్ విమర్శించారు. వస్త్ర పరిశ్రమ 9 నెలలపాటు నానారభసా చేసింది. అంరుకని పన్నబట్టపైనా, పత్తిపైనా ఎసమతి సుంకం తొలగించారు. ప్రయివేటు పరిశ్రమల విషయంలో జరుగుతున్నతంతు ఇది. వాళ్లు కలలోగూడా అనుకోని సౌకర్యాలనీ అమర్చి, పైగా ఇదంతా జేజేశ్రేయస్సు అని చెప్పడం.

ఇకనైనా ఈ ధోరణికి స్వస్తిచెప్పాలని మన నాయకుడు నెహ్రూకు స్పష్టంగా చెప్పడం అవసరం అని గాడ్గిల్ ఉద్ఘాటించారు.

ఆర్. వెంకట్రామన్ (మద్రాసు) తీర్మానాన్ని బలపరుస్తూ ఇప్పటి పరిశ్రమలనీ జాతీయంచేసినా వాటికి పుష్కలంగా ఉద్యోగాలు చూపగలస్తామ తలేదనీ, అందువల్ల పరిమితమైన మన సంపదలను కొత్త కొత్త పరిశ్రమలకు వినియోగించడంవల్ల మంచి ఫలితాలు ఉండగలవనీ అన్నారు. నేటి పరిశ్రమలను జాతీయం చేయదలచక పోవడానికి కారణం ఇదేకాని, పెట్టుబడిదారుల మీద అభిమానం కాదని గ్రహించాలన్నారు. ఈ తీర్మానం కాంగ్రెసు విధానాలకు అనుగుణంగానే ఉన్నదన్నారు.

పరిశ్రమలలో కార్మికులను భాగస్వాములుగా గుర్తించాలని సుబ్బారావు (ఒరిస్సా) సవరణ ప్రతిపాదించారు.

తరువాత కాశీరాం, గదాధర్ దత్తా, కొలూముఖర్జీగార్లు ప్రసంగించారు.

చర్చకు సమాధానం

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి డా॥ బి. సి. రాయ్ చర్చకు సమాధానం చెబుతూ చాలమంది ఈ తీర్మానంపై చెప్పిన వాదాలు పాతకాలపు సవాళ్లన్నారు. సివిలిస్టు సప్లయిస్ శాఖ ఎత్తివేసినందువల్ల చాలామంది నిరుద్యోగులైతే వారికి పనులు చూపే బాధ్యత ప్రభుత్వానిదనీ, తొమ్మిదేళ్లు ఇక్కడ కాంగ్రెసు సభ్యులుగా మాత్రమే సమావేశమై, పరిశ్రమల విషయంలో ఒకవిధానం ఏర్పరచుకుంటున్నామని గుర్తుంచుకోవాలని ఆయన కొన్ని విమర్శలకు జవాబిచ్చారు.

ప్రయివేటు పరిశ్రమల నివారణ విషయం ప్రస్తావిస్తూ, నివారణకు సూచనలు చేశారుకాని, వాటిస్థానం భర్తీచేయడానికి మార్గాంతరం ఎవరూ సూచించలేదన్నారు. ఉన్న పరిస్థితులను ఆధారంచేసుకొని తీర్మానం రూపొందించామనీ, అందువల్ల కుటీర పరిశ్రమలకూ భారీపరిశ్రమలకూ మధ్య సరిహద్దులు ఇదమిద్దంగా నిర్ణయించుతూ ఆదేశించడానికి సాధ్యంకాలేదనీ ఆయన చెప్పారు.

మానేజింగు విధానాలలో వంశపారంపర్యా యీ మానేజింగుహక్కులు సంక్రమించే విధానమంటూ ఉన్నదో లేదో తెలీదుగాని, ఒకవేళ అటువంటిదే వుంటే, అదినెంటనే తొలగించబడటమే తనఅభిమతమని డా॥ రాయ్ అన్నారు.

ఉత్పత్తి విషయంలో తాయా భాగస్వాములనని కార్మికులు భావించి పని చేస్తే, పాలకవర్గానికీ, కార్మికవర్గాలకీ మధ్య మంచి సంబంధాలు పెంపొందగలవనీ ఆయన అన్నారు. మనం ఒకకాలం ఇట్టి చేశామంటేకమ్యూనిస్టులకు భయపడకోరు. ఆ కార్యం సత్కార్యమనీ, పనర్ధనీయమైనదనీ, నైతికంగా బలంకలదనీ విశ్వాసం కుదరబట్టే మనం దాన్ని ఆచరిస్తాం అని డా॥ రాయ్ అభిభాషించారు.

పరిశ్రమల తీర్మానానికి ప్రతిపాదించబడిన సవరణలలో కొన్ని త్రోసిపుచ్చబడినవి. మిగతావి ఉపసంహరించబడినవి.

ఆ పైన, ఏ సవరణలూ లేకుండా యథాతథంగా తీర్మానం ఆమోదించబడింది.

స్వర్ణముఖి ప్రాజెక్టు స్లూయిస్ నిర్మాణం

ఆగస్టు మధ్యలో ప్రారంభం

కర్నూలు, జూలై 26 : స్వర్ణముఖి ప్రాజెక్టు ప్రధాననిర్మాణం ఆగస్టు మధ్యలో ప్రారంభమవుతుందని ఇవాళ ఇక్కడ తెలుస్తున్నది.

పునాదుల కట్టడం దాదాపు పూర్తి కావచ్చింది. స్లూయిస్ నిర్మాణం త్వరలో ప్రారంభమవుతుంది.

సీమెంటు, కొంత ఇనుము, ఉక్కును సేకరించటానికి కొంత ఇబ్బంది కలిగినట్లు భావించబడుతోంది. ఏమైనప్పటికీ కావలసిన వరికరాలన్నీ సమకూర్చుకోవటం జరిగింది. (స్వ. వి.)

మదరాసు, జూలై 26 : ఆంధ్ర రిని న్యూమంత్రి శ్రీ కే. కోటిరెడ్డిగారు నిన్న రాత్రి ఏలూరు వెళ్ళారు.

శ్రీ కే. యం. ఉన్నితన్ ఐ. పి. యస్. గారు ఆంధ్ర రినిన్యూబోర్డుప్రధమ పథ్యుడనున్నటేగాంజున మదరాసుకు తిరిగి వచ్చారు.

అజ్మీరు సభలో నెహ్రూ ఉద్బోధ

(1 వ పేజీ తరువాయి)

నవభారతం నిర్మింప బడుతుందనీ ప్రధాని అభిభాషించారు.

పరిశ్రమలకు అవసరమైన పెద్ద పెద్ద యంత్రాలను తయారుచేసే జనక పరిశ్రమలు మనకు కావాలి. ఆ యంత్రాలు తయారైతే పరిశ్రమలు పెరుగుతాయి. ఇదంతా మన శాస్త్రజ్ఞులు, మన పరిస్థితులూ అవసరాలూ పరిశీలించి చేసేపథకాలపై ఆధారపడివుంది అని ఆయన అన్నారు. దేశం పారిశ్రామికంగా అభివృద్ధిచెందడానికి కీలకం విద్యుచ్ఛక్తి. అమెరికా రష్యాలవంటి దేశాలు యీవిద్యుచ్ఛక్తి వృద్ధిచేసుకునే పురోగమించాయి.

పాకిస్థాన్ గురించి ప్రస్తావిస్తూ ప్రధాని ఇలా అన్నారు.

మనదేశాన్ని ఇతరదేశాలతో పోల్చడము నాఅభిమతంకాదు. అయితే మన దేశ విభజన వాటిమాట ఒకటి చెప్తాను. విభజన అయిననాడు ఇరుదేశాలూ ఒకే స్థితిలో ఉన్నాయి. ఇద్దరి సమస్యలూ ఒకటే. అయితే, ఇండియా వెంటనే నిర్మాణాత్మకమైన పనులు తలపెట్టి వాటిలో నిమగ్నమైంది. పాకిస్థాన్ పాలకులుమాత్రం, నిరంతరం ఒకటే పని పెట్టుకున్నారు. పాకిస్థాన్ ప్రజలకు ఇండియాపట్ల ద్వేషం రగిలిందడమే. వారు నిర్మాణాత్మకమైన పనులు ప్రారంభించుకోడానికి ఇంకా సంసిద్ధులు కావడంలేదు. ఈ ఘోరణి పోనుపోను వాళ్లకి ఏ విధంగా ప్రయోజనకారి అవబోదు"

కాని పోనీ కీచులాటలు, తగవులూ మాని నిర్మాణాత్మకమైన పనులకు శక్తి వినియోగించమని ప్రధాని నెహ్రూ కోరారు.

మనజాతీయ గీతం "జనగణమణను" అందరూ పాడటం నేర్చుకోవాలనీ, పాడినప్పుడు, జాతీయగీతంపట్ల గౌరవ ప్రపత్తులు ప్రదర్శించాలనీ ప్రధాని హితవుచెప్పగానే ప్రజలు హర్షధ్వానాలు చేశారు.

ప్రధాని ప్రసంగిస్తూన్న 100 నిముషాలసేపూ, వేదికకు ఎదురుగా పట్టే నేలపైన కాశ్మీర్ ప్రధాని బక్షీసులాం మహమ్మద్ కూర్చుని ప్రసంగం విన్నారు.

ఆయన వచ్చేసరికి కుర్చీలేనందువల్ల కింద కూర్చున్నారు. తిరువాత్మ కూర్చీ తెచ్చినా, ఆయన వద్దనిచెప్పి కిందనే కూర్చుని ఉపన్యాసం విన్నారు.

భూవసతి గరిష్ఠపరిమితి అజ్మీర్ సభ ఆదేశం

(1 వ పేజీ తరువాయి)

అమలుపర్చే విషయంలో భిన్నాభిప్రాయాలకు తావేలేదనీ అయితే గరిష్ఠ కమతాల నిర్ణయం విషయం ఆయా రాష్ట్రప్రభుత్వాలకు వదలివేయాలనీ. పరిస్థితుల కనుగుణ్యంగా ఆ ప్రభుత్వాలు నిర్ణయించటం ఉత్తమమనీ సూచించారు.

భూములను స్వాధీనపర్చుకొంటూ, పరిశ్రమలను వదిలివేస్తున్నారనే విమర్శను పేర్కొంటూ ఇండియా బీదదేశమనీ, సొమ్ముఉంటే, పాతపరిశ్రమలను స్వాధీన పర్చుకోవటంకన్నా, కొత్తవాటినే ప్రారంభించవచ్చునన్నారు.

కౌలుదార్ల రక్షణకు ప్రాధాన్యత నివ్వాలని రెడ్డిగారు పేర్కొన్నారు.

కుమారి మాయా లెవర్జీ (పశ్చిమ బెంగాల్) ఒక సవరణను నూచిస్తూ రాంజేళ్లలో అన్ని అంతస్థులకు సంబంధించిన భూమి సంస్కరణలను అమలు పర్చాలనీ పంచవర్ష ప్రణాళిక విజయం భూమి సమస్య పరిష్కారం మీదనే ఆధారపడి ఉంటుందనీ, అందువల్ల దీనికి ప్రాధాన్యత నివ్వాలనీ అన్నారు.

నుణిలాల్ వర్మ ప్రభృతులు కూట్లాడారు.

గుల్జారీలాల్ నందా చర్చను ముగిస్తూ రైతుల పరిస్థితిని అభివృద్ధి చేయటానికి ప్రభుత్వం చేయగలిగినతంగా చేస్తున్నదనీ, భూమి సంస్కరణ అవసరమే ననీ, అయితే రైతులు భూములమీదనే కాకుండా గ్రామీణ పరిశ్రమలమీద విధిగా ఆధారపడాలనీ అన్నారు.

భూమిశిస్తునుంచి చిన్న రైతులను మినహాయించాలన్న సూచనవల్ల రైతులకు ప్రయోజనం ఉండదంటూ ఆ సూచనను త్రోసివేశారు. రెండు సవరణలు త్రోసివేయబడిన తర్వాత, తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించబడింది.

తర్వాత సమావేశం మధ్యాహ్నం 8 గంటలకు వాయిదా పడింది.

రాకపోకలు

మద్రాసు, జులై 26: ఆంధ్రరాష్ట్ర సహకారసంఘాల రిజిస్ట్రారు కె. ఎస్ సుబ్రహ్మణ్యాంధ్రవాయుడుగారు 24 సాయంత్రం ఢిల్లీనుంచి మద్రాసు వచ్చారు.

ఆంధ్రరాష్ట్ర విద్యుచ్ఛక్తి చీఫ్ ఇంజనీరు బులుసు సోమయాజులుగారు 24 వుదయం విమానంలో విశాఖపట్నం వెళ్ళారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు శ్రీ వి. ఎస్. కృష్ణగారు నిన్న ఉదయం విమానంలో విశాఖపట్నం వెళ్ళారు.

మద్రాసు ముఖ్యమంత్రి కె. కామరాజ నాడారుగారు 24 రాత్రి గుడివాడ నుండి మద్రాసుకు వెళ్ళారు.

ఇండోచైనా ఒప్పందాన్ని నిష్కర్షగా పాటించడానికి పీట్మన్ కృతనిశ్చయం

జెనీవాసభలో గొప్ప విజయం లభ్యమైనదని

డాక్టర్ హోపిమిన్ ప్రకటన

లండన్, జులై 25 : "జెనీవా సమావేశంలో ఫ్రెంచివారితో కుదుర్చుకొన్న సమాధానం మరతులను తు. చ. తప్పకుండా పాటించడానికి మనం కృతనిశ్చయులమై వున్నాము. ఫ్రెంచిప్రభుత్వం కూడా అదేవిధంగా పాటించాలని కోరుతున్నాము. శాంతిని సుస్థిరంచేసుకొని, దానిని భగ్నం చేయదలిచేవారి పన్నాగాలను జాగ్రత్తగా గమనిస్తూ వుండాలి. దేశీయైకీకరణను సాధించే నిమిత్తం దేశమంతటా స్వేచ్ఛాయుతంగా ఎన్నికలు జరిగేటందుకు మనం కృషిచేయాలి" అని వీట్మిన్ అధ్యక్షుడు డాక్టర్ హోపిమిన్ పోయిన గురువారం జనీవాలో యుద్ధవిరమణ ఒప్పందంపై సంతకాలు జరిగే సమయంలో చేసిన ప్రకటనలో ఇండోచైనా ప్రజలకు విజ్ఞప్తిచేశారు.

ఆ ప్రకటన పూర్తిపాఠం ఇప్పుడు లభ్యమయింది. నవచైనా వార్తాసంస్థ. పెకింగురేడియో ఈ ప్రకటనను ప్రసారం చేశాయి.

ప్రకటన ఈ విధంగా వుంది: జనీవా సమావేశం సమాప్తమయింది. రాజ్యతంత్రంలో మన మొక గొప్పవిజయం గడించాము. ఫ్రెంచిప్రభుత్వం మన దేశంయొక్క స్వాతంత్ర్యాన్ని, సార్వభౌమత్వాన్ని, ఐక్యతనూ, ప్రాంతీయేకత్వాన్ని గుర్తించింది. మన భూమినుంచి తినసేనలను తరలించుకుపోవటానికి సమ్మతించింది. యుద్ధవిరమణకాలంలో మన పాయోధబలగాలు ఉత్తర వీత్నాంలోనూ, ఫ్రెంచి యూనియన్ బలగాలు దక్షిణ వీత్నాంలోనూ కేంద్రీకరింపబడి వుంటాయి. అంటే ప్రాంతాల పరటా జరుగుతూంది వన్నమాట. ఫ్రెంచివారు ఆక్రమించుకొన్న చాలా ప్రదేశాలు విముక్తాలవుతాయి. విముక్తాలయిన చాలా ప్రదేశాలలో తాత్కాలికంగా ఫ్రెంచి బలగాలకు తావు దొరుకుతుంది. ఇది అవసరార్థం జరిగిన ఏర్పాటు. ఉత్తర, మధ్య దక్షిణ వీత్నాములుకూడా మన ప్రాంతంలో అంతర్భాగాలే. మన దేశం నిశ్చయంగా ఏకీకృతమవుతుంది. దేశిమంతటాగల మనవాళ్లతో దేశభక్తులంతా తప్పక స్వేచ్ఛను పొందుతారు. దక్షిణాదిని గల మన సోదర దేశభక్తులు స్థానిక ప్రయోజనాలకంటే యావద్దేశప్రయోజనాలకు ప్రాధాన్యమిస్తారనీ, శాంతి నిసుస్థిరం చేయటానికీ, ఐక్యతను పొందటానికీ, దేశమంతటికీ స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యాలను చేకూర్చటానికి కృషిచే స్తారనీ విశ్వాసిస్తున్నాను. సమాధానంలోని మరతులను తు. చ. తప్పకుండా పాటించటానికి మనం కృతనిశ్చయులమై వున్నాము. ఫ్రెంచివారుకూడా అదేవిధంగా పాటించాలని కోరుతున్నాము. శాంతిని సుస్థిరంచేసుకొని, దానిని భగ్నంచేయదలిచేవారి పన్నాగాలను జాగ్రత్తగా గమనిస్తూ వుండాలి. దేశమంతటా స్వేచ్ఛాయుతంగా ఎన్నికలు జరిగేటందుకూ, దేశీయైక్యతను సాధించేందుకూ కృషి చేయాలి. సర్వత్రా మనబలగాలనుకూడా దీసుకొని, సుస్థిరపరచుకొని, అభివృద్ధిచేసుకొని 'పితృదేశాలకు పరిపూర్ణ స్వాతంత్ర్యం సంపాదించాలి. ప్రజల జీవనపరిస్థితులను అభివృద్ధిచేసేందుకు సాంఘిక సంస్కరణలు అమలు జరపాలి. నిజమైన ప్రజాస్వామ్యం నెలకొల్పాలి లావోస్, కాంబోడియాలలోని ప్రజలతో సహోదరభావం పెంపొందించుకోవాలి. సోవియట్ యూనియన్, చైనా పీపుల్స్ రిపబ్లిక్, తదితర మిత్రదేశాలతో వీట్నామ్ స్నేహాన్ని దృఢతరం చేసుకోవాలి. శాంతి సంరక్షణార్థం ఫ్రెంచి ప్రజలతో, ఆసియాప్రజలతో, ప్రపంచంలోని అందరితో మన ఐక్యమత్యాన్ని దృఢం చేసుకోవాలి.

ఉపప్రధాని భాషణ

జనీవా, జూలై 25 : వీట్మిన్ ఉపప్రధాని ఫాంవాన్ దాంగ్ స్వదేశానికి బయలుదేరేముందు ఇక్కడ మాట్లాడుతూ, ఇండోచైనానుంచి ఫ్రెంచి వ్యాపారస్థులను తరిమివేసే ఉద్దేశం తమకు లేదన్నారు. ఫ్రెంచి వ్యాపారస్థులు అక్కడ వుండటానికి పూర్తి సౌకర్యాలు కలిగిస్తామనీ, ఈ విషయంలో తాము నిర్దిష్టమైన హామీ ఇచ్చామనీ ఆయనన్నారు.

ఫ్రాన్సు ఇండోచైనాల మధ్య నూతన సంబంధాలు యెట్లా వుంటవనే విషయమై మాట్లాడుతూ, జనీవాలో ఉభయులూ సహకరించి

ప్రకటన

మా కంపెనీలో అంతకరకు నిత్యకొంటె పెట్టుబడిమీద ఇనస్పెక్టరుగా పనిచేయుచుండిన జి. పురుషోత్తం యిప్పుడు మా కొలువులో లేరు. ఇకమీదట అతనితో యెవరు యెటువంటి వ్యాపార విషయములు నడిపినను మాకు బాధ్యత లేదు.

చక్రియాటాకీ డిస్ట్రిబ్యూటర్స్
విజయవాడ - గుంటకల్ - సికింద్రాబాద్.

వేలం అమ్మకము రద్దు

కాకినాడ, ఫ్లోటింగ్ డాక్ వద్ద జూలై 31 వ తేదీ జరుపబడునని జూలై 18 వ తేదీ 'ఆంధ్రపత్రిక' లో ప్రకటింపబడిన దేశ రక్షణశాఖ అస్థుల వేలం అమ్మకము రద్దు చేయబడినది.

ఏరియా లాండ్స్ హైరింగ్స్ అండ్ డిస్పోజల్స్ ఆఫీసరు
మద్రాసు: 26-7-54 మద్రాస్ ఏరియా.

ఆంధ్ర ప్రభుత్వము
ఎలెక్ట్రిసిటి డిపార్టుమెంటు
మచికండ్ హైడ్రో ఎలెక్ట్రిక్ స్కీమ్
జాలాపుట్ అనకట్ట పునాదుల త్రవ్వకం
పీస్‌వర్కు కాంట్రాక్టు

జాలాపుట్ అనకట్ట పునాదుల త్రవ్వకము పనులను, దిగువ సంతకము చేసినవారిచే పీ ఎల్ పీ నెం టెండర్లు 26-8-54 తేది మ॥ 8 గంటలలోగా చేరునట్లు పంపగోరబడుచున్నవి. సీలు వేసిన కవర్లమీద "జాలాపుట్ అనకట్ట పునాదుల త్రవ్వకమునకు టెండరు" అని వ్రాసి పంపవలెను.

2. టెండరు షెట్లు, పరిమాణముల షెడ్యూలు షెట్లు 1-8 రు. 5-1-8 పంతువ చెల్లించి (1) దిగువ సంతకముదారు వద్దను, (2) ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, సివిల్ & హైడ్రాలిక్స్, ఆంధ్రస్టేట్, నెం. 20, రట్లండ్ గేట్ రోడ్, నుంగంబాకం, మద్రాసు-6 వారి వద్దను, ఆఫీసు పనిచేయు గంటలలో పొందవచ్చును. టెండర్ల ఖరీదు "P. W. III - other remittances - receipts on account of the Superintending Engineer, Machkund Hydro Electric Scheme, Machkund" అను శీర్షిక క్రింద చెల్లించవలెను. ఈ సొమ్ము రేకొరణమువలన గాని తిరుగు యివ్వబడదు.

3. ఒక్కొక్క పనికి రు. 500/- బరువాగా మొత్తంక్రింద చెల్లించి పదరు రశీదును టెండరుకు జతపర్చి పంపవలెను. బయానా మొత్తం చెల్లించినరశీదు జతపర్చకయున్న టెండర్లు ఆలోచనకు తీసికొనబడవు. రొఖను చెల్లింపులు ప్రభుత్వపు ఖజానాలల్లో చేసినలోగాని, లేక సబ్ ట్రెజరీలలో గాని, లేక రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియా బ్రాంచీలల్లో చేసినలోగాని మచికండ్ హైడ్రో యిలెక్ట్రిక్ స్కీము, (మచికండ్) మూడారం టెండింగు ఇంజనీరు గారి పేరున "రివిన్యూ డిపాజిట్లు" లెఖకు జమ కట్టించబడవలెను. నిరాకరింపబడిన టెండర్ల సొమ్ము దరఖాస్తుమీద తిరుగు యివ్వబడును.

4. డిపార్టుమెంటువారి ఫారములో పంపబడనట్టియు, నిర్ణయింపబడిన తేదిలోగా చేరనట్టియు టెండర్లు నిరాకరింపబడును. పైపైని ఒకటికంటె యెక్కువమంది కంట్రాక్టర్లకు ఇచ్చుటకు గాని, లేక యేకొరణములు తెలుపకనే ఒకటిగాని లేక అన్ని టెండర్లను నిరాకరించు అధికారం గాని మూపరిటెండింగు ఇంజనీరు గారు రిజర్వు చేసికొనియున్నారు.

ఎ. వెంకటేశ్వరన్,
మూపరిటెండింగు ఇంజనీరు,
మచికండ్ హైడ్రో ఎలెక్ట్రిక్ స్కీము,
మచికండ్ పోస్టు, (మార్గం) వాల్తేరు R.S.
తంతిఅడ్రసు: "DUDUMENGER"

రాష్ట్రవార్తలు

నాగాయలంక

చేనేత సహకారసంఘాల స్పెషల్ డిప్యూటి రిజిస్ట్రారు (ఆంధ్ర) శ్రీ పి. వి. సుబ్రహ్మణ్యంగారు నాగాయలంక చేనేత సహకార సంఘం చూశారు. వారికింటు బందరు పీపర్సు సబ్ రిజిస్ట్రారు శ్రీ కె. అప్పారావుగారు, సీనియర్ యిన్స్పెక్టరు శ్రీ వి. శంకరంగారు, యితర సహకారోద్యోగులున్నూ వచ్చారు.

శ్రీ పి. వి. సుబ్రహ్మణ్యం గారికి సొసైటి తరఫున వినతిపత్రము సమర్పింపబడెను. సెన్సువిధి స్కీము క్రింద సొసైటికి ఆర్థిక సహాయము చేయవలెనని, అంధ్రస్టేటు పీపర్సు సొసైటి వారు సంఘములలో సరుకు కొనుటకు నిర్ణయించిన సుజూరీ చాలదనిన్నీ, దోవతులు, రంగుచీరలు చేనేతకు కేటాయించవలెననిన్నీ, వినతి పత్రములో కోరారు.

వినతిపత్రమునకు జవాబిస్తూ, స్పెషల్ డిప్యూటి రిజిస్ట్రారుగారు ప్రభుత్వము చేయుచున్న సహాయమును వివరించి, తాము చేతనైన సహాయము చేయగలమని చెప్పి, సంఘమునుయింకా పటిష్ట మొనర్చుటకు సభ్యులు యితోధిక కృషి పలుపరిచెనని సెలవొసంగారు. తేనీటివిందు అనంతరం ఛాయాచిత్రము తీయబడెను.

నరసాపురం

అడిషనల్ జిల్లా పంచాయితీ ఆఫీసరు శ్రీ పి. వి. సుబ్బయ్య చౌదరిగారు యీజిల్లానుండి బదిలీ అయిన సందర్భమున యీ తాలూకా పంచాయితీ సంఘమువారు వారి గౌరవార్థమునస్థానిక పంచాయితీబోర్డు ఆఫీసునందు వీడ్కోలుసభ ఏర్పాటుచేశారు. తేనీటివిందు అనంతరం ఎ. వెంకట్రాయుడుగారు సభకు అధ్యక్షత వహించారు. పంచాయితీసంఘ అధ్యక్షుడు శ్రీ జక్కంశెట్టి సుబ్బారావుగారు, సుబ్బయ్య చౌదరిగారికి వీడ్కోలు పత్రము సమర్పించారు. టి. పేరాజు, ఎస్. వీరకోటయ్యగారలు, గ్రామ పంచాయితీ పరిపాలనలో జరుగవలసిన మార్పులను మాచిన్నా ప్రసంగించారు. తాలూకా ప్రజలు, పంచాయితీ సంఘమువారు జూపిన ఆదరాభిమానములకు సుబ్బయ్య చౌదరిగారు కృతజ్ఞత తెలియజేశారు.

తాలూకా పంచాయితీ సంఘమువారు చౌదరిగారి గౌరవార్థము స్థానిక అధికారులకు, పురప్రముఖులకు విందు చేశారు.

స్థానిక టయిలరు హైస్కూలు రవీంద్ర స్కౌట్ గ్రూపు ప్రారంభోత్సవము హైస్కూలు ఆవరణయందు 23 వ తేదీ సాయింకాలము జరిగింది. యీ సందర్భంలో జరిగినసభకు కౌనుకొల్లు శ్రీ రామమూర్తిగారు అధ్యక్షత వహించారు. అధ్యక్షులు పతాకారోహణ గావించిన అనంతరం రాపాక భాస్కర రామమూర్తి, శ్రీపాద లక్ష్మీనరశింహం టి. వి. ఎల్. అప్పారావు, గూడాచలంభొట్లు గారలు ఉపన్యసించారు.

మదనపల్లె

బీసెంటు దివ్యజ్ఞాన సమాజ కళాశాల మూజీ ప్రిన్సిపాలు శ్రీ జగన్ కజిన్స్ 82 వ జన్మదిన సందర్భంలో వారి గౌరవార్థం శ్రీమతి రుక్మిణీదేవి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. శ్రీ బి. ఆర్. కుమార్ స్వాగతమిచ్చారు. కజిన్స్ దంపతులను ప్రశంసించారు.

మసకపల్లి

రిక్రియేషన్‌క్లబ్ అను పేరుతో ఒక గ్రంథాలయం యీనెల 20 వ స్థాపించబడినది. శ్రీ ఏడిద వెంకట్రావు అధ్యక్షులుగ, ఆకుల రమణయ్య కార్యదర్శిగా, దుర్వూరి దత్తుడుగార్లు సభ్యులుగ ఎన్నుకోబడినారు.

కాకినాడ

జిల్లా వ్యవసాయకూలీ సంఘకార్యవర్గం యీనెల 20 వ శ్రీ గంజి నాగేశ్వర్రావుగారి అధ్యక్షతన సమావేశమై పెదపలసగ్రామంలో అరెస్టయిన 7 గురు వ్యవసాయకూలీలను విడుదలచేసి బంజరులు, శివాయి జమీందార్లకే దాఖలు పర్చాలనీ, అవిడి గ్రామంలో 144 వ సెక్షన్ పుపసంహరించి పేదలకే బంజరును పంచాలనీ, ఫీల్డు లేబరు సహకారసంఘాలకు సరసమైన ధరలకు లంకలు యివ్వాలనీ, ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

తోరేడు

విద్యావనం సప్తమ వార్షికోత్సవం యీనెల 14 వ అష్టావధాని శ్రీ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రిగారి అధ్యక్షతన జరిగింది. ఉదయం అటలపోటీలు, సహపంక్తుల పంపకం జరిగింది. సాయంత్రం బహిరంగసభ జరిగింది. శ్రీ యలమంచిలి వెంకటేశ్వర్రావుగారు పరిచయ వాక్యాలు పలికారు. పిదప శాస్త్రిగారికి సమ్మానపత్రం సమర్పించబడింది. శ్రీ కాటూరి వెంకటేశ్వర్రావు ఆంధ్రకవి తిలకులు, పురోభివృద్ధి వివరించారు. శ్రీ ఉన్నవ రాజగోపాలకృష్ణయ్య, సూరపనేని సుబ్బయ్యగార్లు పుపన్యసించారు. శ్రీ కృష్ణమూర్తిశాస్త్రిగారు మాట్లాడుతూ చందోరహితమైన నేటి కవిత్వాన్ని నిశితంగా విమర్శించారు. శ్రీ వెంకటేశ్వర్రావుగారి వందనములతో సభ ముగిసింది.

విజయవాడ

హిందీప్రచారక విద్యాలయంలో 21 వ తేదీన శ్రీ అయ్యదేవర కాళేశ్వర్రావుగారి అధ్యక్షతన సాహిత్య సమావేశం జరిగింది. శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు రవీంద్ర సాహిత్య విశిష్టత వివరించి తమ అనువాదంలోని కొన్ని భాగాలు చదివి వినిపించారు. శ్రీ టి. వి. శ్రీనివాసమూర్తిగారు శ్రీ గాలిబ్ కవిగారి శైలిని ప్రశంసించారు.

ఆంధ్రప్రదేశ్ రిజిస్టర్డు కవిరాజ వైద్యమండలి కార్యాలయంలో, వెనుకబడిన జాతులలోని వైద్యులు సమావేశం జరిగింది. మండలి కార్యదర్శి శ్రీ మోహన్ అధ్యక్షతన వహించారు.

ఆగస్టు 5 వ తేదీన విజయవాడ రానున్న వెనుకబడినజాతుల కమిషన్ వారికి వైద్యవిద్యా సౌకర్యములు గురించి అభ్యర్థన చేయడం అవసరమని శ్రీ కె. అప్పారావు గారు అన్నారు, సమావేశంలో రాపర్తి రామజోగి. ఉద్దంటి సుదర్శనం, పిల్లా అప్పలనరసయ్య పాల్గొనుడు మొదలైనవారు ఉపన్యసించారు.

మంగళగిరి

పట్టణ విద్యార్థులు 18 వ తేదీ సాయంత్రం, పాలపల్లి వీరాంజనేయులుగారి అధ్యక్షతన సమావేశమై యీ దినము ఉదహరించినవారిని కార్యవర్గంగా ఎన్నుకొన్నారు. అధ్యక్షులు పేదూరి సుధాకరరావు. ఉపాధ్యక్షులు గడ్డం లక్ష్మణరావు ప్రధాన కార్యదర్శి కొలపకోటి మురహరిరావు, సహాయ కార్యదర్శి గుంజరపాల్ కోశాధికారి రామనాథం వీరాంజనేయులు సభ్యులు నీలి గుణేశ్వరరావు, జెనిగండ్ల సాంబశివరావు కంపా సూర్యనారాయణ తిరువీధుల పెదకొంతారావుగారలు.

వెటపాలెం

ఈ గ్రామ పంచాయితీ బోర్డువారు యీనెల 19 వ తేదీన సమావేశమై జాతీయ ప్రణాళికా ఋణమునకు వెయ్యి రూ. లు యిచ్చుటకు తీర్మానించారు. గ్రామంలో ఆయుర్వేద వైద్యశాల స్థాపనకు, దాని నిర్వహణకు వెయ్యి రూ. లు అన్నివారులలో పాయిఖానాల నిర్మాణమునకు 5200 లు, రోడ్లనిర్మాణానికి 6 వేల రూ. లు మంజూరుచేస్తూ తీర్మానించారు.

మండపేట

మండపేట శ్రీ గొంతిమీ దేవకారుణ్య సంఘంవారి యాజమాన్యమున 16 వ తేదీ ఉదయం పేద శిశువులకు పాలు యిచ్చులకుగాను పాలకేంద్రము తెరువబడెను.

పాలకేంద్రమునకు శ్రీ వేగుళ్ళ వీరాంజుగారు ప్రారంభోత్సవము జరిపారు. బోరు హైస్కూలు హెడ్మాస్టరుగారు సభకు అధ్యక్షత వహించారు. పైపంఘం ఆర్గనైజరు శ్రీ జానమల్లిఖార్జునుడుగారు రాజమండ్రి జీవకారుణ్యసంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ కనకం అప్పలస్వామిగార్లు సంఘసేవా కలాపాన్ని వివరించారు. శ్రీ యర్రమిల్లి అరవిందఘోషుగారు పాలకేంద్రమును గూర్చి మాట్లాడారు. అధ్యక్షులు శ్రీ మల్యాల వెంకటసుబ్బారావుగారు సంఘసేవను ప్రశంసించారు ఆర్గనైజరు అభివందనములతో సభ ముగిసినది.

బాపట్ల

స్థానికబోర్డు హైస్కూలులో చిరకాలము ఉపాధ్యాయులుగాయుండి, యీ మధ్యనే ఉద్యోగమునుండి విరమించుకున్న శ్రీ బూర్లె ఆదినారాయణగారికి, ఉపాధ్యాయ సోదరులు, 22 తేదీన విందుచేశారు. హైస్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ యస్. రాధాక్రిష్ణన్ గారు ఆ సందర్భంలో జరిగిన సభకు అధ్యక్షత వహించారు. అధ్యక్షులు శ్రీ ఆదినారాయణ గారు చేసిన సేవను కొనియాడారు.

శ్రీ మద్దుల సత్యనారాయణ శ్రీ గాలి వీరాజుగారు ప్రారంభోత్సవము జరిపారు. బోరు హైస్కూలు హెడ్మాస్టరుగారు సభకు అధ్యక్షత వహించారు. పైపంఘం ఆర్గనైజరు శ్రీ జానమల్లిఖార్జునుడుగారు రాజమండ్రి జీవకారుణ్యసంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ కనకం అప్పలస్వామిగార్లు సంఘసేవా కలాపాన్ని వివరించారు. శ్రీ యర్రమిల్లి అరవిందఘోషుగారు పాలకేంద్రమును గూర్చి మాట్లాడారు. అధ్యక్షులు శ్రీ మల్యాల వెంకటసుబ్బారావుగారు సంఘసేవను ప్రశంసించారు ఆర్గనైజరు అభివందనములతో సభ ముగిసినది.

చీరాల

ఈనెల 20 వ దియ్యాల నేకల్లు, కోటవీరన్న, అనుబోతుల సత్యంగార్లు ఒకదళంగా యేర్పడి మద్యనిషేధచట్టం పుల్లంఘించిన నేరానికి పోలీసులు అరెస్టుచేసి పిఠాపురం తీసుకువెళ్లారు.

వేల్పూరు

20 తేదీ మధ్యాహ్నం శారదా గ్రంథాలయం బాలభ్యుదయశాఖ ఆధ్వర్యమున బోర్డు ప్రాథమికోన్నత పాఠశాలలో బాలబాలికల వార్షికోత్సవ సభ 'గ్రంథాలయములు - ఉపయోగములు' అను విషయంపై జరుపబడినది. సభకు శ్రీ గుణం శేషగిరిరావుగారు అధ్యక్షత వహించారు. కాగా చెప్పిన 9 గురికి బహుమతుల నొసంగుట శ్రీ వల్లూరి వసంతరావుగారు ప్రకటించారు. అధ్యక్షులు బహుమతులు పంచిపెట్టారు. సభను శ్రీ దివ్వెల పుల్లేశ్వర్రావుగారు ప్రారంభించారు. లైబ్రరియన్ శ్రీ చల్లపతి సూరిగారి వందనములతో సభ సమాప్తమైనది.

నూజివీడు

ఈనెల 21-వ తేది సాయంత్రం స్థానికబోర్డు బాలిక పాఠశాలలో యోజన విద్యాప్రచారమునకై ప్రాథమికోపాధ్యాయుల సమావేశము నూజివీడు రెంజి సీనియరు డిప్యూటి ఇన్స్పెక్టరు శ్రీ బి. వి. కృష్ణమూర్తిగారి అధ్యక్షతను జరిగినది. కౌకినాడ డివిజన్ యోజన విద్యాప్రచారక డిప్యూటి ఇన్స్పెక్టరు శ్రీ జనమంచిలి కామేశ్వర రావుగారు శ్రేయోరాజ్యము వర్ధిల్లుటకు యోజనలలో విద్యాప్రబోధమును కలిగించుట గూర్చి జాతీయ వికాస కార్యక్రమము, అందు ఉపాధ్యాయుని బాధ్యతలెలమగూర్చి ఉపన్యసించారు.

* * *

స్థానిక శ్రీ రాజా రంగయ్యప్పరాయ బోరు వున్నతిపాఠశాల విద్యార్థి యూనియన్ ఎన్నికలు 20-వ తేదీన జరిగినవి. శ్రీ జె. వి. చలపతిరావు నాయకుడుగాను, శ్రీ ఎన్. రాధాకృష్ణమూర్తి ఉపనాయకుడుగాను యెన్నుకొనబడిరి. బాలికలలో శ్రీమతులు తాయారమ్మ నాయకురాలుగాను, ఎ. జయప్రద ఉపనాయకురాలుగాను ఎన్నికైనారు.

కలివరం

శ్రీకాకుళంతాలూకాలో చేరిన యీ గ్రామంలో జూను 2 వ తేదీ మొదలు సుమారు 40 దినములు రాజమండ్రి వాస్తవ్యులు కత్తుల కృష్ణభాగవతారు గారిచే మహాభారతము హరికథాగానమొనర్పబడెను. ప్రతిదినం సుమారు వెయ్యిమంది శ్రోతలు విని ఆనందించారు. 17 తేదీని ధర్మరాజు పట్టాభిషేకము జరుపబడెను. ఆనాడు సుమారు 600 మంది ప్రజలకు అన్నశాంతి జరిగినది. పాయింట్రిం జరిగిన సమ్మాన సభలో శ్రీ కసుమెట్టి జగన్నాథాచార్యులుగారిచే సువర్ణఘంటా కంకణ ప్రదానం జరిగినది. శ్రీ కోదండరామభక్త సమాజం తరఫున కొప్పల చక్రపాణిస్వామిగారు సూతన వస్త్రాలు బహూకరించారు. శ్రీ గంగుల అప్పలనాయుడుగారు ఘంటాకంకణం రెండు వందల పదహారు రొక్కం సమర్పించారు. తరువాత శ్రీ కసుమెట్ట జగన్నాథాచార్యులు, కొప్పల చక్రపాణిస్వామి శీలా శేరభిలింగంగారు భాగవతారుగారిగూర్చి వ్రాసిన ప్రశంసా పద్యాలు చదివారు. పాట్నూరు సత్యనారాయణగార్ల అభివందనములతో సభ సమాప్తం కావించింది.

పుట్లగట్లగూడెము

20 వ తేదీని శ్రీ సాయిబాబా హిందూ ఎయిడెడ్ ఎలిమెంటరీస్కూలు ఆవరణలో శ్రీ వామిశెట్టి సీతారామస్వామిగారు కొబ్బరిమొక్క నాటారు. డి. డేవిడ్ రాజుగారు వనమహోత్సవమును గురించి ఉపన్యసించారు. స్కూలు ప్రధానోపాధ్యాయులగు కొండూరి రామారావుగారి వందన సమర్పణతో సభ ముగిసినది. సభానంతరము అల్పాహారవిందు జరిగింది.

రాజభవన్ వార్తలు

కర్నూలు, జూలై 26: ప్రజారోగ్య, విద్యాశాఖ సెక్రెటరీ ఎస్. ఆర్. కైవార్, చీఫ్ ఇంజనీరు కె. ఎమ్. ఫ్రెడెరిక్ గారలు ఇవాళ గవర్నరును రాజభవనంలో కలుసుకున్నారు.

అభివృద్ధిశాఖ కమిషనర్ వి. వటరాజన్ గారు హోమ్ శాఖ అడిషనల్ సెక్రెటరీ ఇవాళ ఉదయం గవర్నరును రాజభవనంలో కలుసుకున్నారు.

చినకాకాని లిఫ్ట్ ఇరిగేషన్ స్కీము

నీటి సరఫరాకు ఎకరాకు రూ 15 లు వసూలు

మంగళగిరి, జూలై 20: కాజ, చినకాకాని లిఫ్టు యిరిగేషన్ కంపెనీ క్రిందివున్న నూగాణి భూములకు నీటి సప్లయి చేయుటకు యెకరమునకు పదిహేను రూపాయలు చొప్పున ఆంధ్ర గవర్నమెంటు వారు భూమి యజమానులవద్ద వసూలు చేస్తున్నారు. ఇప్పటికి సుమారు పదివేలు రూపాయిలు వరకూ వసూలు చేశారు. త్వరలోనే పి. డబ్ల్యు. డి. వారి యాజమాన్యమున నీటిపారుదల జరుగునని తెలిసినది.

వంకటేశ్వరరావుగారలు తదితరులు, ప్రసంగించిన పిదప, ఆదినారాయణగారు సోదరోపాధ్యాయుల గౌరవమునకు కృతజ్ఞత తెల్పారు. కార్యదర్శి శ్రీ జి. యస్. బి. సోమయాజిగారి వందనములు సమర్పించారు.

పెద్దాపురం

ఈనెల 20 వ దియ్యాల నేకల్లు, కోటవీరన్న, అనుబోతుల సత్యంగార్లు ఒకదళంగా యేర్పడి మద్యనిషేధచట్టం పుల్లంఘించిన నేరానికి పోలీసులు అరెస్టుచేసి పిఠాపురం తీసుకువెళ్లారు.

వేల్పూరు

20 తేదీ మధ్యాహ్నం శారదా గ్రంథాలయం బాలభ్యుదయశాఖ ఆధ్వర్యమున బోర్డు ప్రాథమికోన్నత పాఠశాలలో బాలబాలికల వార్షికోత్సవ సభ 'గ్రంథాలయములు - ఉపయోగములు' అను విషయంపై జరుపబడినది. సభకు శ్రీ గుణం శేషగిరిరావుగారు అధ్యక్షత వహించారు. కాగా చెప్పిన 9 గురికి బహుమతుల నొసంగుట శ్రీ వల్లూరి వసంతరావుగారు ప్రకటించారు. అధ్యక్షులు బహుమతులు పంచిపెట్టారు. సభను శ్రీ దివ్వెల పుల్లేశ్వర్రావుగారు ప్రారంభించారు. లైబ్రరియన్ శ్రీ చల్లపతి సూరిగారి వందనములతో సభ సమాప్తమైనది.

నూజివీడు

ఈనెల 21-వ తేది సాయంత్రం స్థానికబోర్డు బాలిక పాఠశాలలో యోజన విద్యాప్రచారమునకై ప్రాథమికోపాధ్యాయుల సమావేశము నూజివీడు రెంజి సీనియరు డిప్యూటి ఇన్స్పెక్టరు శ్రీ బి. వి. కృష్ణమూర్తిగారి అధ్యక్షతను జరిగినది. కౌకినాడ డివిజన్ యోజన విద్యాప్రచారక డిప్యూటి ఇన్స్పెక్టరు శ్రీ జనమంచిలి కామేశ్వర రావుగారు శ్రేయోరాజ్యము వర్ధిల్లుటకు యోజనలలో విద్యాప్రబోధమును కలిగించుట గూర్చి జాతీయ వికాస కార్యక్రమము, అందు ఉపాధ్యాయుని బాధ్యతలెలమగూర్చి ఉపన్యసించారు.

* * *

స్థానిక శ్రీ రాజా రంగయ్యప్పరాయ బోరు వున్నతిపాఠశాల విద్యార్థి యూనియన్ ఎన్నికలు 20-వ తేదీన జరిగినవి. శ్రీ జె. వి. చలపతిరావు నాయకుడుగాను, శ్రీ ఎన్. రాధాకృష్ణమూర్తి ఉపనాయకుడుగాను యెన్నుకొనబడిరి. బాలికలలో శ్రీమతులు తాయారమ్మ నాయకురాలుగాను, ఎ. జయప్రద ఉపనాయకురాలుగాను ఎన్నికైనారు.

కలివరం

శ్రీకాకుళంతాలూకాలో చేరిన యీ గ్రామంలో జూను 2 వ తేదీ మొదలు సుమారు 40 దినములు రాజమండ్రి వాస్తవ్యులు కత్తుల కృష్ణభాగవతారుగారిచే మహాభారతము హరికథాగానమొనర్పబడెను. ప్రతిదినం సుమారు వెయ్యిమంది శ్రోతలు విని ఆనందించారు. 17 తేదీని ధర్మరాజు పట్టాభిషేకము జరుపబడెను. ఆనాడు సుమారు 600 మంది ప్రజలకు అన్నశాంతి జరిగినది. పాయింట్రిం జరిగిన సమ్మాన సభలో శ్రీ కసుమెట్టి జగన్నాథాచార్యులుగారిచే సువర్ణఘంటా కంకణ ప్రదానం జరిగినది. శ్రీ కోదండరామభక్త సమాజం తరఫున కొప్పల చక్రపాణిస్వామిగారు సూతన వస్త్రాలు బహూకరించారు. శ్రీ గంగుల అప్పలనాయుడుగారు ఘంటాకంకణం రెండు వందల పదహారు రొక్కం సమర్పించారు. తరువాత శ్రీ కసుమెట్ట జగన్నాథాచార్యులు, కొప్పల చక్రపాణిస్వామి శీలా శేరభిలింగంగారు భాగవతారుగారిగూర్చి వ్రాసిన ప్రశంసా పద్యాలు చదివారు. పాట్నూరు సత్యనారాయణగార్ల అభివందనములతో సభ సమాప్తం కావించింది.

పుట్లగట్లగూడెము

20 వ తేదీని శ్రీ సాయిబాబా హిందూ ఎయిడెడ్ ఎలిమెంటరీస్కూలు ఆవరణలో శ్రీ వామిశెట్టి సీతారామస్వామిగారు కొబ్బరిమొక్క నాటారు. డి. డేవిడ్ రాజుగారు వనమహోత్సవమును గురించి ఉపన్యసించారు. స్కూలు ప్రధానోపాధ్యాయులగు కొండూరి రామారావుగారి వందన సమర్పణతో సభ ముగిసినది. సభానంతరము అల్పాహారవిందు జరిగింది.

రాజభవన్ వార్తలు

కర్నూలు, జూలై 26: ప్రజారోగ్య, విద్యాశాఖ సెక్రెటరీ ఎస్. ఆర్. కైవార్, చీఫ్ ఇంజనీరు కె. ఎమ్. ఫ్రెడెరిక్ గారలు ఇవాళ గవర్నరును రాజభవనంలో కలుసుకున్నారు.

భూమితనఖా బ్యాంకుల ద్వారా తక్కువ వడ్డీకి రైతులకు ఋణసహాయం

నికరమైన పథకం ఒకటి అవసరమని మద్రాసు సహకారమంత్రి శ్రీ పెట్టి సలహా

మదరాసు, జూలై 24: మదరాసు సహకార కేంద్ర భూమితనఖాబ్యాంకి (మైలాపూరు) యందు సహకార భూమితనఖా బ్యాంకుల 25 వ సమావేశము ప్రారంభోత్సవమును సహకార మంత్రి శ్రీ ఎ. బి. పెట్టిగారు నేడు జరుపుతూ ప్లానింగ్ కమిషనుయనూ, రిజర్వుబ్యాంకియును భూమితనఖా బ్యాంకులు ఉత్పత్తికార్యాల నిమిత్తం ఎప్పుడు ఋణాలు ఇవ్వడం అవసరమని చేసియున్న సూచన గమనార్హమైనదనియు వ్యవసాయోత్పత్తి దోహదమొనగేందుకు గాను భూమి తనఖాబ్యాంకులు ఋణసహాయం చేయుటను గురించి ఒక నికరమైన పథకమును కేంద్ర భూమితనఖా బ్యాంకి తయారుచేయగలదని తాను కోరుచున్నామని అన్నారు.

బ్యాంకి అధ్యక్షుడు శ్రీ బి. వెంకటరత్నంగారు వ్యవసాయాభివృద్ధికి సరియైన పథకము తయారై ప్రభుత్వ వివిధ శాఖలతో డ్వాటు ఉన్నట్టయితే భూమితనఖా బ్యాంకులు ఋణాలు వ్యవసాయాభివృద్ధి పనులకు విశేషంగా ఉపయోగించుకోవడం సాధ్యపడవచ్చునని చెప్పారు.

మంత్రి ఏ. బి. పెట్టిగారు ప్రసంగిస్తూ కేంద్ర భూమి తనఖాబ్యాంకికి చౌకవడ్డీకి ధనము లభించేయడల వ్యవసాయదార్లకు వడ్డీతగ్గించే విషయమై ఆలోచించడం సాధ్యం కావచ్చునని అన్నారు. రిజర్వుబ్యాంకి 10 లేదా 15 యేండ్లకాలమునకు డిబెంచర్లద్వారా తక్కువవడ్డీతో ప్రజలనుండి ధనమును ఆకర్షించి వ్యవసాయదారులకి వడ్డీరేటును తగ్గించటానికి ప్రయత్నించవచ్చునని సూచించారు.

ప్రభుత్వము యిటీవల వశపరుచుకొన్న జమీందారీప్రాంతాలకు భూమి తనఖాబ్యాంకుల వ్యాపారాన్ని విస్తరింపచేసేందుకు ఆప్రాంతాలలో సర్వే సెటిల్మెంటు పనులను చురుకుగా నిర్వహించుటకు ప్రయత్నం జరుగుచున్నదని శ్రీ ఏ. బి. పెట్టిగారు చెప్పారు. పై సమావేశానికి జిల్లాలనుండి పలువురు ప్రతినిధులు హాజరైనారు. సహకార సంఘాల రిజిస్ట్రారు రయాన్ గారు కూడా హాజరై యుండినారు.

శ్రీ పెట్టిగారు యింకా యిట్లన్నారు. రాష్ట్ర విభజన జరిగినప్పుడు ఆంధ్ర రాష్ట్రానికి ఏర్పడిన కొత్త కేంద్రభూమి తనఖా బ్యాంకికి ఆప్రాంతాలలో నున్న 55 బ్యాంకులు అనుబంధం అయినవి. రెండు ప్రైమరీ బ్యాంకులు మైనూరుకు చేరాయి. 1954 మార్చి 31 వ తేదీ నాటికి మదరాసు రాష్ట్రంలో 73 ప్రైమరీ బ్యాంకులు 458 వ్యక్తిగత సభ్యులతో రూ 14.94 లక్షల పెట్టుబడికలిగి యుండినవి.

వ్యవసాయదార్లకు ఋణాలు మంజూరు చేయడం దరఖాస్తు అందినవాటి నుండి కనీసం మూడునుండి ఆరు నెలలు అవుతున్నది. ఇంత కాలయాపనం లేకుండా ఋణాలను మంజూరు చేయటానికి చర్యలు తీసుకోడం చాలా అవసరం" అని మంత్రిగారు చెప్పారు.

బ్యాంకి అధ్యక్షుడు శ్రీ వెంకటరత్నంగారు అధ్యక్షోపన్యాస మొసగుచూ యిట్లన్నారు. రాష్ట్ర విభజనకారణంగా ఆంధ్రజిల్లాల సహకారబ్యాంకుల ఆస్తి అప్పులు ఆ రాష్ట్రానికి మార్చివేయబడినవని అన్నారు. వ్యవసాయదార్లు ప్రైవేటు డబ్బులో తాము వృద్ధిచేసిన భూములను తనఖాపెట్టి ప్రభుత్వభూమి తనఖా బ్యాంకులనుండి ఋణము తీసుకొనే విధానము యిప్పటికి కొంత కాలంగా ఉభయత్రా అనుసరింపబడుచున్నది. అయినా యిటు పైనియేదైనా వ్యవసాయాభివృద్ధికి ఒక నిర్దిష్టమైన స్కీము తయారై ప్రభుత్వ అభివృద్ధి శాఖల సహాయ సహకారములు ఆ స్కీమునకు లగ్నం చేసేట్టయితే అట్టి అభివృద్ధి కార్యాలకు యీబ్యాంకిల నుండి యితోధికముగాఋణ సహాయం చేయటానికి ఆ ధనమును ఉపయోగించవచ్చును. వ్యవసాయం వృద్ధిచేయటానికి ఋణములనిచ్చే అవసరమును రిచి యెవరికి ఏ దాభిప్రాయాలు ఉండజాలవు. వ్యవసాయదార్ల జీవనమును వృద్ధిచేయాలని ఉద్దేశించియున్న ఇండియా ప్రభుత్వమువారును రిజర్వుబ్యాంకి వారును సహకార బ్యాంకుల ద్వారా రైతులకు సహాయం లభింపచేసి వారిని బలపరచెదురుగాక యని ఆశిస్తున్నాను" అని శ్రీ వెంకటరత్నంగారు అన్నారు.

మహాసభివారు కృషీవలులకు తమ పూర్వ ఋణాలను చెల్లించివేసి పొలాలను వృద్ధిచేసుకోవేందుకుగాను రూ. 10000 వైబడి ఋణాలిచ్చే విషయంలో మరతులను కొంత సడలించవలెనని ప్రభుత్వమును కోరుతూ తీర్మానం గావించారు. జమీందారీ ప్రాంతాల భూస్వాములకు ఋణాలివ్వటానికి వసతి కలుగజేయుటకు ఆ ప్రాంతాలలోని భూములను తొందరగా సర్వే చేయించాలని కోరుతూ మరో తీర్మానం గావింపబడినది.

శ్రీ జి. జానకిరామచెట్టిగారి కృతజ్ఞతావాదాలతో సమావేశం ముగిసినది.

ఆంధ్ర ఈనాం రైతుల రక్షణ

ఆర్డినెన్సు అవసరమని పి.ఎస్.పి నాయకునివిజ్ఞప్తి

ఏలూరు, జూలై 24: ఆంధ్రప్రజా సోషలిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణ ఎం. పి. గారి క్రి

హరిజనాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వ కృషి

ఈ యేడు 56 లక్షలు కేటాయింపు : హరిజన సంక్షేమ శాఖా డైరక్టరు వివరణ

ఏలూరు, జులై 22: "అవిభక్త మద్రాసురాష్ట్రంలో జరిగిన దానికంటె ఎన్నో రెట్లు ఆంధ్రప్రభుత్వం హరిజనాభివృద్ధికి కృషిచేస్తోంది. అవిభక్త మద్రాసురాష్ట్రంలో 25 జిలాలకూ మొత్తం 43 లక్షలు హరిజనాభివృద్ధికి ఖర్చుచుతూవుండేది. ఆంధ్రరాష్ట్రంలో యీసంవత్సరం 11 జిలాలకూ హరిజనాభివృద్ధి నిమిత్తం 56 లక్షలు ఖర్చుచేయడానికి సంకల్పించబడింది" అని ఈముఖ్యాన్నం దెందులూరు గ్రామంలో శ్రీమతి గారపాటి హైమావతీదేవి గారు నిర్మించనున్న శ్రీ మొటపర్తి వెంకటనారాయణ చౌదరి హరిజన, వెనుకబడినజాతుల వసతి గృహాన్ని ప్రారంభిస్తూ, ఆంధ్రరాష్ట్ర హరిజన సంక్షేమశాఖా డైరెక్టరు శ్రీ ప్రభాకరరావునాయుడు గారు తెలిపారు.

శ్రీ ప్రభాకరరావునాయుడు గారి ఉదయం మెయిల్లో వచ్చి, ఏలూరులోని హరిజన బాల, బాలికల వసతి గృహాలను చూచారు.

మధ్యాన్నం డైరెక్టరుగారు జిల్లా కలెక్టరు శ్రీ జి. సింహాద్రి, జిల్లా హరిజన సంక్షేమాధికారి శ్రీ వై. రామమూర్తిగార్లతో కలసి, కొమిరేపల్లి హరిజనవాడకు నిర్మించిన మట్టిరోడ్డు తెరిచారు. కొమిరేపల్లి 600 మంది జనాభా గల హరిజనపల్లి. దానికి 6 ఫర్లాంగుల రోడ్డు లేబరుశాఖవారు నిర్మించారు.

తర్వాత డైరెక్టరుగారు, పగిరా దెందులూరు వెళ్లారు. దెందులూరులో శ్రీమతి గారపాటి హైమావతీదేవిగారు శ్రీ ప్రభాకరరావునాయుడు గారికి, కలెక్టరుగారికి స్వాగతమిచ్చి, ఊరేగింపుతో హరిజనబాలుర వసతిగృహస్థలానికి తీసుకునివెళ్ళారు. అచ్చట శ్రీ సింహాద్రిగారి అధ్యక్షతన సభ జరిగింది. ప్రార్థన అనంతరం డైరెక్టరుగారు హరిజనబాలుర వసతిగృహానికి శంకుస్థాపన చేశారు. జిల్లా ప్లానింగు ఆఫీసరు శ్రీ పి. సత్యనారాయణగారు దెందులూరు బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ పి, బాలకృష్ణగార్లు వచనము హర్షత్సవం చేశారు.

అనంతరం డైరెక్టరుగారువసతిగృహ ప్రారంభోత్సవం జరిపారు. వసతిగృహానికి దాత శ్రీమతి హైమావతీదేవి గారి పోదరుడు కీ॥ శే॥ శ్రీ మొటపర్తి వెంకటనారాయణ చౌదరిగారి చేరిడిన, ఫలకాన్ని జిల్లాకలెక్టరుగా రావిష్కరించారు.

శ్రీ బాలకృష్ణగారు మాట్లాడుతూ 20 ఏండ్లనాటి హరిజనులస్థితికీ, ఈనాటి స్థితికీ ఏమీ పోలిక లేదని అన్నారు. గాంధీజీ జీవితకాలంలో హరిజనసేవలో నిమగ్నులైనారు. చాలామంది యిప్పుడు. ప్రభుత్వమే హరిజనోద్ధరణకు పూనుకొన్నదనే కారణంలో, తప్పుకున్నారు. ఈ స్థితిలో శ్రీమతి హైమవతీ దేవి గారు తమ హైస్కూలులో హరిజనవిద్యార్థుల హైస్కూలులోచించి, ఈ వసతిగృహానికి పూనుకోవడం వారి దాతృత్వశీలతలనూ, సేవానిరతినీ చాటుచున్నదన్నారు.

శ్రీ మొ. చినవెంకయ్యగారు శ్రీమతి హైమవతీదేవిగారి సేవల నుగ్గడించారు.

శ్రీ పంబూరి శ్రీనివాసరావుగారు మాటాడుతూ, ప్రభుత్వం హరిజనులకు చేస్తున్న, చేయనున్న సహాయం ఒక పరిశీలనపథకం ప్రకారం చేయాలనీ, ప్రస్తుతం కొన్ని ప్రాంతాలలో అనేక వసతిగృహాలు, వందలకొలదీ గ్రాంటులు యివ్వబడడం, కొన్నిచోట్ల అసలే లేకపోవడం జరుగుతోందనీ, వసతి గృహానికి కనిష్ఠ గరిష్ఠ విద్యార్థులసంఖ్య నిర్ణయించాలనీ అన్నారు.

హరిజన సంక్షేమశాఖ డైరెక్టరు శ్రీ ప్రభాకరరావు నాయుడు మాట్లాడుతూ, హరిజన వసతిగృహాన్ని కొత్తగా, ఒకవ్యక్తి, అందులో స్త్రీ స్థాపించి నిర్వహింపబూనడం సాహసమైన కార్యమనీ, అందువల్ల తాము తీరిక లేకపోయినా తీరిక చేసికొనివచ్చామనీ అన్నారు.

ఈ సంవత్సరం ఆంధ్రప్రభుత్వం హరిజనుల విద్యావసతుల నిమిత్తం 2967000 కేటాయించింది. యిందులో స్థలాలకు, 17.27 లక్షలు కేటాయించింది. యివికాక, యిదివరలో నేరస్థజాతుల నిమిత్తం వసతులు ఎరుకల, ఏనాదులు వగైరాల అభివృద్ధి నిమిత్తం రు 2.90 లక్షలు వెనకబడిన జాతులవారికి 2.50 లక్షలు ఏర్పాటుచేసింది. ప్రస్తుతం ప్రభుత్వం 336 వసతిగృహాలు నడపడమే కాక 10 వేలమంది విద్యార్థులకు విద్యార్థివేతనాలిస్తోంది. ఈ కృషికి ప్రభుత్వం సంతృప్తిపడడం లేదు. 2 వ పంచవర్షప్రణాళికలో, ఏవిధంగా ఈ కృషిని మరింతవిస్తృతం చేయాలా అని ఆలోచిస్తున్నాం.

ఈ జిల్లాలో ప్రభుత్వం హరిజన విద్యార్థులకు మధ్యాహ్నం ఉచిత భోజనాల నిమిత్తం 75 వేలు ఖర్చు చేస్తుంది. 184 గ్రామాలు త్రివ్వంపబడినవి. 285 గ్రామాలు జాబితాచేయబడినవి. 281 హరిజనులకు నివాస స్థలాలు యివ్వబడాయి. వసతి గృహాలలో 10 మందికి తక్కువ విద్యార్థులున్నవాని నన్నింటి నీ, 10 మంది ఉండేటట్లు చేశాం, ధనాభావం చేత కొత్తవసతిగృహాలు స్థాపించబూనలేదు.

ఈ కృషిలో ప్రజలుకూడా సహకరించి ఈ వసతిగృహానికి వస్తురూపంగాను, ధనరూపంగాను సహాయం చేయాలన్నారు.

తరువాత ఈ జిల్లాకలెక్టరు శ్రీ సింహాద్రిగారుపన్యసిస్తూ, ప. గోదావరిలో ప్రస్తుతం 56 వసతిగృహాలూ, వాటిలో 1500 మంది విద్యార్థులూ ఉన్నారు. ఆంధ్రప్రభుత్వంరాష్ట్రంలో 12 జిల్లాలకూ హరిజనుల నివేశన స్థలాలకు యిచ్చిన 18 లక్షలలోనూ, మన జిల్లాకు 2.50 లక్షలు యివ్వబడింది. అనగా దాదాపు 4 వ వంతన్నమాట. దానినిబట్టి మన జిల్లాలో నివేశనస్థలాలపంపిణీ చురుగ్గా జరుగుతున్నట్లు స్పష్టమౌతోంది. రోడ్లనిమిత్తం రు 44 వేలు యివ్వబడాయి అన్నారు.

శ్రీమతి హైమవతీదేవిగారు జవాబిస్తూ తాము కోరినంతనే ఈ సందర్భంలో వచ్చిన డైరెక్టరు, కలెక్టరు తదితరులకు వందనము సమర్పించారు. జనగణ మనతో సభముగిసింది.

(స్వ. వి.)

చిత్తూరులో అరవల ప్రచారం

దక్షిణ సరిహద్దు సంఘ విమర్శ

చిత్తూరు, జులై 23: చిత్తూరు తాలూకా దక్షిణ సరిహద్దు సంఘసమావేశం, సదరు సంఘ అధ్యక్షులగు శ్రీ కె. సి. వెంకటరాజుగారి అధ్యక్షతన సమావేశమై చిత్తూరు జిల్లాలో తమిళులు పాగిస్తున్న దుష్ప్రచారాన్ని ఖండిస్తూ తీర్మానించారు. ఇతర జిల్లాలలోని అరవ ప్రముఖులు జీవనోపాధికై చిత్తూరులో నివసించు అరవలు, చిత్తూరు తిరుత్తణి తాలూకాలు, తమిళరాష్ట్రంలో చేర్చాలని సాగిస్తున్న దుష్ప్రచారం గర్హనీయము. యీ ప్రచారాన్ని శాంతియుతంగా అరికట్టుటకు పూనుకొనుట అవసరం" అని తీర్మానంలో పేర్కొన్నారు.

కదిరి ధర్మల్ స్టేషన్‌కు శంకుస్థాపన

కదిరి, జులై 24: ఆంధ్రరాష్ట్రఉపముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు ఆగస్టు 8 వ తేదీ ఉదయం యిక్కడ ధర్మల్ స్టేషన్‌కు శంకుస్థాపన చేస్తారు.

పుంగనూరు తాలూకా లారీ యజమాన్ల సంఘం

పుంగనూరు, జులై 24: ఈతాలూకా లారీ యజమాన్ల సంఘంవారు మొన్న 20 వ తేదీన పి. మూసా సాహెబ్ గారి అధ్యక్షతన సమావేశమై, ఆంధ్ర ప్రభుత్వం, మద్రాసు ప్రభుత్వం తాత్కాలికంగా యీమూడు నెలలకు ఒకే ప్రభుత్వమునకు పన్నుకట్టెడి పద్ధతి పడుచుండబడకుండచ్చు, జిల్లాలో లారీ యజమానులపై పన్నుభారం తగ్గించినందుకు, కృతజ్ఞత తెలుపుతూ తీర్మానించారు.

లారీ యజమానుల తరఫున ఉభయ ప్రభుత్వాలతో సంప్రదింపులు జరిపి సహాయ మొనర్చిన శ్రీయుతులు టి. ఎన్. వెంకట సుబ్బారెడ్డి, ఎం. ఎల్. ఎ., బి. కృష్ణమూర్తిరావు ఎం. ఎల్. ఎ., కె. ఆదికేశవులు నాయుడు ఎం. ఎల్. ఎ., ఎ. బలరామ రెడ్డి, ఎం. పి., పి. వెంకటస్వామి రెడ్డి, ఎం. ఎల్. ఎ, ఆర్. నాథముని రెడ్డి ఎం.పి. వెంకటకృష్ణమనాయుడు, చిత్తూరు రామమూర్తి, పార్లమెంటు డిప్యూటి స్పీకరు శ్రీ అనంతశయనం అయ్యంగార్లకు, యీసంఘంవారు అభినందనాలర్పించారు.

ఆగస్టు 2 వ తేదీన యీ ఊరు రానున్న ఉపముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారికి, శాశ్వత పద్ధతిపైన ఒకే ప్రభుత్వానికి పన్ను చెల్లించేటు చేయవలసిందిగా కోరుటకు విజ్ఞాపన సమర్పించ నిశ్చయించారు.

బంజరు భూముల పంపకము

తాలూకా కోర్టు డిప్టీ తహసీల్దారు నియామకం

అనంతపురం, జులై 23: బోర్డు మెంబరు శ్రీ కె.యం. ఉన్నితన్ గారు నిన్న ఇచటికి వచ్చి తహశీల్దార్లు, రెవిన్యూడివిజనల్ ఆఫీసర్లను సమావేశపరచి బంజరు భూములు బీదలకు న్యాయముగ పంచదగు విధమును వివరించారు. ఈ పంపకమునకై తాలూకాకోర్టు డిప్టీ తహశీల్దారు ఫిర్కాకోర్టు రెవిన్యూ ఇన్‌స్పెక్టరు, కావలసినంతమంది గుమాస్తాలు నియమింపబడిరి.

ప. గో. జిల్లా పత్రికా విలేఖరుల సమావేశం యీ నెల 31 వ తాడేపల్లిగూడెంలో జరుగుతుందని శ్రీ జి.ఆర్. వర్మగారు ప్రకటిస్తున్నారు.

నగలకోసం 11 ఏండ్ల బాలిక హత్య

ముద్దాయికి 3 ఏండ్ల కఠిన శిక్ష

ఏలూరు, జులై 22: 11 సంవత్సరాల వయస్సుగల పొరుగింటిబాలికను నగలకోసం హత్య చేశాడని నేరం మోపబడిన గుండుగొలను వాస్తవ్యుడు కొప్పల్లి శివరాజుకు 8 సం॥లు కఠిన శిక్ష విధిస్తూ ప. గోదావరిజిల్లా సెషన్సుజడ్జి జి. నాగిరెడ్డిగారుతీర్పిచ్చారు.

ఈ కేసులో ప్రాసిక్యూషన్ ఈక్రిందివిధంగా నేరారోపణచేశారు.

నిందితుడు ఏమీ ఆస్తిలేనివాడూ. డబ్బుకోసం చిక్కుపడేవాడూ అయియున్నాడు. హత్యచేయబడిన సీతమ్మతోనూ, తండ్రి గనిరాజు, వారికుటుంబంతోనూ నిందితునికి పన్నిహిత పరిచయంఉంది. నిందితుడు గనిరాజును కొంతసొమ్ము బదులివ్వవలసిందని అడగా, గనిరాజు లేదన్నాడు. గత నవంబరు 28 వ తేదీని మధ్యాహ్నం 1 గంటవేళ గనిరాజుకుమార్తె సీతమ్మ బడినుండి బయటకురాగా నిందితుడు మాయమాటలుచెప్పి ఆ బాలికను తీసికొనిపోయి పీకనులిమి చంపి, ఆమె శరీరంమీదగల నగలను అపహరించాడు. తర్వాత ఈనేరం తనమీదకురాకుండా చేసుకొనే ఉద్దేశంతో, ఆ బాలిక శవాన్ని శ్రీ ఉన్నికిలి వెంకట్రాజుగారి గడ్డివామదొడ్డిలో పారవేశాడు.

అంతేకాక, ఈబాలికను ఎవరో పిల్లలను ఎత్తుకుపోయే గుంపులవాళ్లు ఎత్తుకొనిపోయి ఉండవచ్చునని గనిరాజుతో అని, అతన్ని మార్గత్రోవలో పెట్టాడు. మూడురోజుల తర్వాత, అనగా డిసెంబరు 1 వ తేదీని, నిందితుడు పోలీసు యిన్స్పెక్టరు, గ్రామముఖసబు, యితర మధ్యవర్తుల ఎదుట తాను బాలికనగలను సీతిం పేట నుండి గుండుగొలను వచ్చేలోపలో దాచానని వాజ్మూలం యిచ్చాడు. ఆ వాగ్మూలానుసారం వారిని ఆ ప్రదేశానికి తీసికొనిపోయి నగలుదాచినచోటు చూపించగా, ఆ నగలు పై అధికారుల వశం చేసుకున్నారు.

నిందితుడు నేరం చేయలేదని వాదించాడు.

జడీగారు తమ తీర్పులో ఈ కేసులో నిందితుడు నేరంచేస్తుండగా చూచినట్లు ప్రత్యక్షసాక్ష్యం ఏమీ లేదన్నారు. ఉన్న సాక్ష్యం అంతా నేరాన్ని నిరూపించే సందర్భాలను గురించే ఉంది. ఒకేఒకసాక్షి. సీతమ్మ ఆఖరుసారి బ్రతికిఉండగా కనబడినవుడు, ఆ పిల్ల నిందితునితో కలిసి, వెంకటరాజుగారి గడ్డివామదొడ్డివద్ద కనపడిందనీ, అతడు కొద్దిసేపాలంముందు ఆపిల్ల గోడదాట దొడ్డిలోనికివెళ్లడంచూశాననీ అన్నాడు. ఈ సాక్షి గడ్డిపరకవిలువ కూడా చేయదు. చెప్పినదానిలో అనేక అసందర్భాలున్నాయి. గోడదాట వెళ్లుచుండగా చూచానని క్రింది కోర్టులో చెప్పలేదు. అసలు యిద్దరినీ కలిపి చూచానని, నేరం జరిగిన తర్వాత చాలా ఆలస్యంగా బయటపెట్టాడు. ఈలోగా గ్రామముంత పిల్ల మనియమై భోగట్టా నిమిత్తందండోరా వేసిన సంగతి తెలిసీకూడా, బయటపెట్టలేదు. అందువల్ల యితని సాక్ష్యం ఎంతమాత్రం నమ్మడానికి వీలులేనిదని తోస్తివేస్తున్నవన్నారు.

నిందితుడు యిచ్చిన వాజ్మూలాన్ని బట్టి అతను చూపించిన వస్తువులు కోబడిన నగలు దనిపోయిన సీతమ్మవేనని, దనిపోయినపుడు ఆమెవంటిమీద ఉండినవనీ, నిరూపించిన పొత్యాన్ని పూర్తిగా నమ్ముచున్నాను. పబ్లికు ప్రాసిక్యూటరుగారు ఈ విషయమై వాదిస్తూ హత్యచేయబడిన వ్యక్తి నగలు నిందితుని వశంలోనుండి స్వాధీనపర్చుకోబడడమే నిందితుడే హత్యచేశాడనే విషయాన్ని నిర్ధారణ చేస్తోందని అన్నారు. ఈ వాదాన్ని అంగీకరింపలేకున్నాను. నిందితుడివద్దనుండి ఈ వస్తువులు వశపర్చుకోబడంవల్ల, నిందితుడే వస్తువులను స్వయంగా దొంగిలించాడనో, లేకపోతే దొంగసొత్తని తెలిసి కూడా తను స్వాధీనంలో ఉంచుకొన్నాడనో మాత్రమే రుజువు అవుతుంది. అందువల్ల నిందితుడు హత్యచేసినట్లు ప్రాసిక్యూషన్‌వారు నిరూపింపలేక పోయారని అభిప్రాయపడుతున్నాను. కాని, నిందితుడు ఈ వస్తువులను దొంగిలించడమో, లేక, దొంగసొత్తని తెలిసి తన వద్ద ఉంచుకోవడమో, చేసినట్లు రుజువుఅవుతోంది. గనుక ఐ. పి. సి. 411 సెక్షను క్రింద నిందితునకు 3 సం॥ కఠిన శిక్ష విధిస్తున్నమన్నాను.

ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరఫున శ్రీ అడవి రామారావుగారు, నిందితున తరఫున ప్రభుత్వం నియమించిన శ్రీ వెజ్జు వెంకటరత్నంగారూ పని చేశారు. (స్వ. వి.)

కొలంబో మునిసిపల్ ఎన్నికలు

కొలంబో, జులై 24: కొలంబో మునిసిపల్ ఎన్నికలలో యునైటెడ్ నేషనల్ పార్టీ ఇవాళ ఏకైక అధిక సంఖ్యాక పార్టీ అయింది.

31 స్థానాలకు నాల్గు ప్రధాన పార్టీలు పోటీ చేశాయి. ఎవరికి పూర్తి బలం చేకూరలేదు. యునైటెడ్ నేషనల్ పార్టీకి 12 స్థానాలు, కమ్యూనిస్టుల ప్రాబల్యంగల యునైటెడ్ ఫ్రంటుకు 6 స్థానాలు, లంక సమాజ్ పార్టీకి 6, లేబర్ పార్టీకి 2, స్వతంత్రులు 4 గెలుచుకున్నారు.

అధికారుల, గ్రామప్రజల పరస్పర సహకారం

భద్రాచలం ఏజెన్సీప్రాంతంలో కాలనీల ప్రారంభోత్సవంలో కలెక్టర్ ఉద్బోధ

భద్రాచలం, జులై 24: కొనగాల సమీపంలో నూతనంగా నిర్మింపబడిన కుటీరముల కాలనీకి తూర్పుగోదావరిజిల్లా కలెక్టరు సతీమణిగారు, మొన్న 22 వ తేదీన ప్రారంభోత్సవం జరిపి, కాలనీలోని వారికి బట్టలు బియ్యము పంచిపెట్టారు. జిల్లాకలెక్టరు శ్రీ హెచ్. పాంబయూర్తిగారు కాలనీకి జగన్నాథపురమని నామకరణం చేశారు.

ఇక్కడికి 44 మైళ్ళ దూరానవున్న విజయాపురం ప్రారంభోత్సవం పూర్తిచేసుకొని కొనగాల సమీపంలోని గుడిసెల కాలనీకి వెళ్లారు. అక్కడ నూనూరు జమీందారు శ్రీ రాజారాఘవరాజు ఎర్రరాజుగారూ, కాలనీ వాస్తవ్యులూ కలెక్టరు బృందానికి సాదర స్వాగతమిచ్చారు. శ్రీమతి లీలావతీ సాంబమూర్తిగారు లాంఛనంగా రిబ్బను కత్తిరించి, ఉత్సాహపూరితులైన గ్రామస్థుల హర్షధ్వానాల మధ్య నూతన కాలనీకి ప్రారంభోత్సవం జరిపారు. రాజాగారు జాతీయపతాకాన్ని ఎగురవేశారు. తదుపరి ఆ బృందం కాలనీలోని ఇండ్లన్నీ చుట్టివచ్చి, ఆ అందమయిన గుడిసెల నిర్మాణానికి సంతృప్తిని వెల్లడించారు. అటుపిమ్మట కోయలు ప్రదర్శించిన కోయనాట్యాన్ని తిలకించారు.

ఈ సందర్భంలోనే శ్రీ సాంబమూర్తిగారు మాటలాడుతూ, అధికారులూ గ్రామస్థుల పరస్పర సహకారకృషివల్ల జరిగిన ఈ కాలనీ నిర్మాణం నుంచి గ్రామస్థులు గుణపాఠం నేర్చుకోవాలనీ, తమ అభివృద్ధికి తమకుతాము సాయం చేసుకోవాలనీ, అలా జరిగినప్పుడే ప్రభుత్వంవారికి తోడ్పడ గలుగుతుందనీ, ప్రతిదానికీ మహాజర్లు పెట్టుకునే రోజులు పోయాయనీ, దేశాభివృద్ధికి తన సంతతి కాయకష్టం పడాలని స్వతంత్ర భారతదేశం వాంఛిస్తున్నదనీ గ్రామస్థులకు ఉద్బోధించారు.

జమీందారు గారు కృతజ్ఞతావందనాలు సమర్పిస్తూ, కాలనీలోని ప్రతి గుడిసెకూ రెండేసి పండ్ల మొక్కలు ఉచితంగా ఇచ్చేటట్లు తమవిరాళాన్ని ప్రకటించారు. ఈ సమావేశానికి విజయం చేసినందుకు ఏజెంటుకూ, కలెక్టరుకూ కృతజ్ఞత వెల్లడించారు.

తదనంతరం ఆబృందంవారు జీపుల్లో నాలుగు మైళ్ళ కవతలవున్న మరొక కాలనీకి వెళ్లారు. అక్కడ అందరూ ఫక్తుకోయలే. ఆ కాలనీ వాసులందరూ ఈ బృందానికి సాదరంగా స్వాగతమిచ్చి, ప్రభుత్వంవారు గావించిన పనికి తమ సంతోషాన్నీ, కృతజ్ఞతనూ ప్రకటించారు. జానపదనృత్యాలూ, గీతాలతో ఆ బృందాన్ని వినోదింపజేశారు. శ్రీమతి లీలావతీ సాంబమూర్తిగారు ఈ కాలనీకి ప్రారంభోత్సవం జరిపి, కాలనీ వాస్తవ్యులకు బియ్యమూ, బట్టలూ పంచిపెట్టారు.

ఏమైనా చెప్పుకోవలసివుంటే చెప్పమ్మని కలెక్టరుగారు చెప్పగా కాలనీ వాస్తవ్యులు తమకు సాగుచేసుకోడానికి భూము లిప్పించమనీ, గత సంవత్సరం నుంచి ఒక్కసారిగా వాలుగింతలు పెంచిన పుల్లరిని తగ్గించమనీ కోరారు. ఈ విషయమై తక్షణమే సావధానంగా ఆలోచిస్తామని కలెక్టరుగారు వాగ్దానం చేశారు. ఈ కాలనీకి ప్రస్తుతం భద్రాచలం సబ్ కలెక్టరుగా ఉన్న డి. యస్. మండపాక గారి పేరట మండపాక అని నామకరణం చేయబడింది.

23 వ తేదీ ఉదయం ఈ బృందం వారు భద్రాచలానికి 56 మైళ్లదూరానవున్న పాలెం కాలనీకి వెళ్లారు. సరిగ్గా ఈ కాలనీలోనే గత నవంబరులో కలెక్టరుగారు వరదరోజుల్లో ఆ వైపు వెళ్లుతుండగా, ఈ కాలనీవాసులు వారిని ఆపి, గృహ నివేశనస్థలాలు ఇప్పించమని కోరారు. ఉచిత కాయకష్టానికి సమ్మతించేపక్షంలో వారికొక కాలనీ కట్టించే యేర్పాటు చేస్తామని కలెక్టరుగారు జవాబిచ్చారు. అందుకు వారు ఒప్పుకొన్నారు. అందుమీదట మల్లాది నరసింహంగారు ఉచితంగా ఇచ్చిన అడవిస్థలాన్ని బాగు చేయించడానికి కలెక్టరుగారు వెంటనే ప్రారంభింపజేశారు. ఈ స్థలాన్ని శ్రీ మతి పాంబయూర్తిగారు స్వయంగా ఏరు పరచింది. మల్లాది నరసింహంగారు ఈ బృందానికి తపరీతిని స్వాగతమిచ్చారు. పూజా పురస్కారాలు జరిపినమీదట శ్రీమతి లీలావతిగారు కాలనీకి ప్రారంభోత్సవం జరిపారు. నరసింహంగారు జాతీయపతాకారోహణ జరిపారు. అతిథిబృందాన్ని ఉపాహారాలతో సత్కరించారు. కాలనీవాసులకు మిఠాయి పంచిపెట్టారు. బియ్యమూ, బట్టలుకూడా పంచారు. (స్వ. వి.)

నల్లమందు దొంగ వర్తకం

ఇద్దరు ముద్దాయిలకు 4 నెలల కఠిన శిక్ష

రాజమండ్రి, జులై 24: 1958 సం॥ నవంబరు 17 తేదీని మధ్య ప్రదేశ నుంచి నల్లమందు ఒక మోటారు వానలో రవాణాచేసి యిక్కడకు చేరిన (1) మహమ్మద్ యాసీన్, (2) శ్రీ కడిమి రామారావు గార్లను ప్రాహిబిషన్ సబు యిన్స్పెక్టరు శ్రీ కోకాశ్యామ సుందరరావు పట్టుకొని యున్నారు. ఇప్పుడా కేసు విచారణ పూర్తి అయి స్థానిక స్టేషనరీ సబు మేజస్ట్రేటు శ్రీ సి. రాధాకృష్ణమూర్తి గారు ముద్దాయి లిద్దరకూ వాలుగేసి మూసముల కఠినశిక్ష రు 100 లు చొరి ఒకరికీ జరిమానా లేనిచో ఆరు వారాలు చిడి ఖైదు విధిస్తూ నిన్న తీర్పు చెప్పారు. స్వాధీనము చేసుకోబడిన 75 శేర్ల 8 తులములు నల్లమందూ, మోటారు వాగనూ ప్రభుత్వపరము చేసినట్లు తీర్పులో ఉదహరించారు. స్వ. వి.

ఆలూరు తాలూకా గ్రామాలకు మంచినీటి సౌకర్యాలు

పంచాయతీ అధ్యక్షుల సభలో అభ్యర్థన

ఆలూరు, జులై 21: ఆలూరు తాలూకాలోని జొహరాపురం, చింతకుంట, కొక్కరచేడు, సిరిగాపురం, ఏరూరు, మున్నగు పెక్కు గ్రామాలలో నీటిఇబ్బంది ఎక్కువగా వున్నందున యీతాలూకాలోని గ్రామాలకు మంచినీరు సరఫరాచేయు ప్రణాళికలో చేర్చవలసినదిగా కేంద్రప్రభుత్వాన్ని కోరుచూ యిటీవల శ్రీ డి. హనుమంతరెడ్డిగారి అధ్యక్షతన జరిగిన తాలూకా పంచాయతీ అధ్యక్షుల సమావేశంలో తీర్మానించారు.

ఆంధ్రస్టేట్ లైబ్రరీ కర్నూలులోనే పెట్టాలని రాష్ట్రప్రభుత్వాన్ని కోరారు. మంచినీటి సరఫరా విషయమై కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలకు రాయబారం వెళ్లుటకు వై. గాదిలింగనగౌడు, హెచ్. రామలింగారెడ్డి, టి. నుల్లయ్య, హనుమంతరెడ్డి, విరూపాక్షరెడ్డిగార్లతో ఒక ఉపసంఘం ఎన్నుకున్నారు.

ద్రోణాచలం తాలూకా మాజీ గీతపనివారి సంఘం

ద్రోణాచలం, జులై 23: తాలూకా మాజీ గీతపనివారలు శ్రీ వెంకటయ్యగారి అధ్యక్షతన యీ దినం సమావేశమై ఆర్థిక, సాంఘికరంగాలలో తమ సంఘీయుల అభివృద్ధికి దిగువవారితో ఒక సంఘం ఎన్నుకున్నారు.

అధ్యక్షుడు: శ్రీ ఆర్. నరసప్పగౌడు, కార్యదర్శి: శ్రీ టి. ఇ. నరసింహులుగౌడు, సభ్యులు: శ్రీ మానుమప్పగౌడు, టి. ఇ. గుండాలయ్యగౌడు, టి. నరసింహులుగౌడు, జి. నాగేశంగౌడు, యల్. లక్ష్మణగౌడు, యం. ఎల్లప్పగౌడు, దస్తగిరిగౌడు, పెద్దయ్యగౌడు, మద్దయ్యగౌడు, పెద్ద నారాయణగౌడు, చిన్న నారాయణగౌడు, జి. ఇ. నాగన్నగౌడుగార్లు

ఏలూరు కాల్వకు గండి

నీరు వృథా కాకుండా రింగ్‌బండ్ నిర్మాణం

విజయవాడ, జులై 26: ఏలూరు కాలువకు యిక్కడికి 8 మైళ్ల దూరంలో గండిపడి నీరు బుడమేటిలోకి పోతున్నట్లు ఇక్కడికి వర్తమానం చేరింది.

బెజవాడలో ఈ కాల్వకు నీరు వదలడం మాని వేశారు.

పి. డబ్ల్యు డి. అధికారులు హుటాహుటిని తిగినంతమంది కూలీలతో అక్కడికి వెళ్లి పాయింత్రానికి "రింగుబండు"ను వేసి గండిలోనుండి నీటి ప్రవాహాన్ని అదుపులోకి తెచ్చారు. స్వ. వి.

ఆంధ్రలో సోడా యాష్ ఫ్యాక్టరీ

వివిధ ప్రాంతాలలో ముడి పదార్థాలకు అన్వేషణ

(స్వకీయ విలేఖరి)

విజయవాడ, జులై 25: ఆంధ్రప్రభుత్వ పరిశ్రమలశాఖ డిప్యూటీ డైరెక్టరు శ్రీ పి. పోలిరెడ్డి, సోడా యాష్ విషయంలో గౌరవ సలహాదారు అభివృద్ధి ఉద్యోగి శ్రీ శ్రీనివాసన్ గారిలు ఈరోజు పల్నాడు సున్నపురాయి క్వారీలను పరిశీలించారు. ఈ ప్రాంతంలో సోడాయాష్ ఫ్యాక్టరీని స్థాపిస్తే అందుకు కావలసిన ముడి పదార్థాలు ఎంతవరకు లభ్యం కాగలవనే విషయం వీరు పరిశీలించారు.

రేపు వీరు బందరులోని ఉప్పు చవిటి ప్రాంతం పరిశీలిస్తారు. 26 వ తేదీన విశాఖపట్టణం వెళ్లి అక్కడ పరిశీలించి తర్వాత ఫ్యాక్టరీ స్థాపన విషయంలో ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తారని తెలుస్తున్నది.

కృష్ణానది నీటినుట్టం

విజయవాడ, జులై 24: కృష్ణానది నీటిమట్టం ఆనకట్టవద్ద 12.85 అడుగులు పైగా ఉన్నది.

మైసూరు రాష్ట్రపతి అగమనం

ప్రజల ఘనస్వాగతం

మైసూరు, జులై 25: రాష్ట్రపతి శ్రీ రాజేంద్రప్రసాదు నేటి మధ్యాహ్నం మైసూరు ముఖ్యమంత్రి శ్రీ హనుమంతయ్యగారితో కలిసి కొడుగులో ఇచటకు వచ్చారు. టోల్‌గేటు వద్ద మున్సిపల్ ఛైయిర్మను, కౌన్సిలర్లు స్వాగతమిచ్చి పూలమాలాలంకృతులు గావించారు.

అచటజేరినజనసమూహం జయజయధ్వానాలు చేశారు. లలితామహాలువరకు రోడ్డుకిరుప్రక్కలా జనం నించుని రాష్ట్రపతికి స్వాగతమిచ్చారు.

రాజప్రముఖ్ స్వాగతం

లలితామహాలువద్ద రాజప్రముఖ్ స్వాగతమిచ్చి తన భావగారైన భరత పూరు మహారాజాను ఇతర అధికార్లను పరిచయం చేశారు.

గ్రామీణుల ఉత్సాహం

మైసూరుకు వస్తుండగా దారి పొడవునా గ్రామాల ప్రజలు వుత్సాహంతో రాష్ట్రపతికి స్వాగతమిచ్చారు. మండ్య గ్రామంలో రాష్ట్రపతి కొన్నేపు ఆగి తేనీరు సేవించారు.

నగరంలో వివిధ ఆలయాలు, పరిసర గ్రామాలు రాష్ట్రపతి సందర్శిస్తారు.

వెంకటేశ్వర పరిషత్తుకు 6½ లక్షల విరాళం

దేవస్థానంబోర్డు నిర్ణయం

తిరుపతి, జులై 24: 1954-55 విద్యాసంవత్సరంనుంచి శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం పనిచేయుటకు వీలుగా హిందూ మతాదాయ ధర్మదాయదట్టం 31 వ సెక్షన్ అనుసరించి రు. 6½ లక్షలు పెట్టుబడి విరాళంగా ప్రభుత్వానికివ్వాలనీ, విశ్వవిద్యాలయాని కవసర మైన దేవస్థానం స్థిరాస్థులను ప్రభుత్వానికి కౌలుకివ్వాలనీ (ప్రభుత్వ మరతులప్రకారం) తిరుమలై తిరుపతి దేవస్థానం ధర్మకర్తల సంస్థవారు యీ మధ్యాహ్నం జరిగిన సమావేశంలో తీర్మానించారు.

కొత్తగా యేర్పాటైన యీ సంస్థ సభ్యులు 11 మంది యీ సమావేశానికి హాజరైనారు. శ్రీ బి. సోమయ్య అధ్యక్షత వహించారు. హిందూ దేవాదాయ కమిషనరు శ్రీ ఆర్. వెంకటరెడ్డిగారు కూడ పాల్గొన్నారు.

ఇదివరలో యిలా దేవస్థానపు స్థిరాస్థులు ప్రభుత్వాని కిచ్చుటకు కొన్ని న్యాయశాస్త్ర సంబంధమైన చిక్కులు కలవనీ, అందుచే వీటిని స్వాధీనపరచలేమనీ బోర్డువారు 17-4-54 న తీర్మానించిన సంగతి పాఠకులకు విదితమే. ఈ తీర్మానం పునఃపరిశీలింప వలసినదిగా కోరుచూ దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ అన్నారావుగారు పంపిన లేఖను చర్చించుటకు బోర్డువారు యీ దినం సమావేశమై పై నిర్ణయాలు చేశారు.

దేవస్థానం ఆర్థికస్థితి దృష్టిలో వుంచుకుంటూ సాలీనా రు 2½ లక్షలు యివ్వడానికి కూడా బోర్డువారు తీర్మానించారు.

శ్రీ యస్. రామారావుగారిని శ్రీ వెంకటేశ్వర కళాశాల ప్రిన్సిపాలుగా నియమించారు. ప్రస్తుత ప్రిన్సిపాలు శ్రీ యస్. పళనిస్వామిగారు పరిశీలన మద్రాసు రాష్ట్రంలో ప్రభుత్వ కళాశాలలో పనిచేస్తారు.

శ్రీ వెంకటేశ్వర కళాశాల విద్యా కౌన్సిల్ సభ్యులుగా శ్రీయుతులు ఎ. వెంకట్రామయ్య, కె. వెంకటశెట్టి, పి. సూర్యచంద్రరావు, బి. సోమయ్య (ఎక్స్-అఫీషియో) విద్యాశాఖ డైరెక

ఇండియాలో ఇంజనీర్లు

అజ్మీరు, జూలై 25: "ఇంజనీరు గాని, ఓవర్సీరుగాని, సాంకేతిక పరిజ్ఞానం ఉన్న ఏ వ్యక్తిగాని, ఇటువైపు మన దేశంలో నిరుద్యోగిగా ఉండ నక్కరలేదు. యీ క్షణాల 10 వేల మంది ఇంజనీర్లను తెస్తే, నేను అందరికీ ఉద్యోగాలిస్తాను. దేశవ్యాప్తంగా అర్థికాభివృద్ధికి తలపెట్టిన ప్రణాళికలుఅమలు చెయ్యడానికి సంఖ్యాకంగా సాంకేతిక విషయాలు కావాలి. అయితే, బి. యే. లూ, ఎమ్. ఏ. లూ వచ్చినిలుచుంటే మాత్రం నేను ఉద్యోగాలు చూపించలేను."

అజ్మీరులో ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ ప్రధాని నెహ్రూ పై విధంగా అన్నారు.

మదరాసు ధరలు

మదరాసు, జూలై 26:

బంగారు-పండి నేటి మధ్యాహ్నం 1 గంటకు పవరను 1-కి ఎడ్వర్డుబొమ్మ

సెల్సుటాక్సుతో సహా	రు. 57-12-0
పెట్లాబంగారం తులం	రు. 86 8-0
యూప బంగారు,	రు. 85-2-0
వీమవండి తులం100కి రెడి	రు. 155-0-0
చిల్లర ధర	రు. 1-10-0

వేరుశనగ

(531 పా॥ 1-కి ఎక్సుకోస్తా గిడ్డంగులు మెషిన్-సేల్సుటాక్సుతో సహా)

	రు. 133-137-0-0
వేరుశెనగనూనె ఎక్సు పెల్లర్ బిలో 3% (500పా.) రెడి చిల్లరధర	రు. 248-0-0
టెంకాయనూనె (37½ పౌనులు)	
అంబుమార్కు	రు. 29-8-9
ఎం. ఎస్. బ్రాండ్ డబ్బా	29-8-9
రాజా బ్రాండ్	రు. 28-12-9

పందదార

ప్యారీ	(2 అందరు)	84-4-9
జపాన్	(66 పా)	25-0-9
జర్మనీ	(223 పా)	81-0-9

తాడేపల్లి గూడెంలో ధాన్యం బియ్యం ధరలు

తాడేపల్లి గూడెం, జూలై 25: ఈవేళ యిక్కడ ధాన్యం, బియ్యం ధరలు యీ విధంగా ఉన్నవి.

ధాన్యం : (166 పౌన్లు బస్తా)

అక్కుళ్ళు	20-8-0
గరికెసన్నాలు	19-4-0
సల్లాల్లు (దాళ్వా)	17-4-0
కృష్ణకొటుకలు	22-0-0
పప్పుకృష్ణకొటుకలు	22-8-0
కిచిలీసాంబాలు	22-12-0
బంగారు తీగలు	26-4-0

బియ్యం (164 పౌన్లు బస్తా)

అక్కుళ్లు	రు. 30-8-0
కృష్ణకొటుకలు	33-8-0

బియ్యం : (యెరుమతి) సంచితో ప్యాసు 164 పౌన్లు

అక్కుళ్లు	33-0-0
గరికెసన్నాలు	31-8-0
సల్లాల్లు(దాళ్వా) ఎర్రవి	25-0-0
కృష్ణకొటుకలు	36-8-0
పప్పుకృష్ణకొటుకలు	37-8-0
కిచిలిసాంబాలు	38-0-0
బంగారుతీగలు	43-0-0

ఉప్పుడు బియ్యం: యెరుమతి సంచితో ప్యాసు 164 పౌన్లు బస్తా

గరికెసన్నాలు	
Ready R. R. (యెరుమతికి సిద్ధంగా యున్నవి)	34-0-0
Forward R. R.(జట్టి పద్ధతి)	33-0-0
సల్లాల్లు (దాళ్వా)	
Ready R. R. (యెరుమతికి సిద్ధంగా యున్నవి)	33-8-0
(జట్టి పద్ధతి)	32-4-0

నేషనల్ ఫుట్ బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలలో తొలిసారిగా, తొలిరౌండ్‌లో బీహారుజట్టును ఎదుర్కొన్న ఆంధ్రజట్టు. కూర్చున్నవారు వరుసగా—పి. వరహాలు, పి. శ్రీరాములు, గోలీ ఎ. రసూల్, అరుళ్ దాస్, హేమంత్ కుమార్ నిల్చున్నవారు—హనుమంతరావు (కాప్టెన్), అజీజ్, భద్రయ్య (వైస్ కాప్టెన్) అలాఫ్ ఖాన్, శేషగిరిరావు, అప్పారావు.



బీహారు పురోగామిశ్రేణి ఆంధ్ర గోలుమీదికి దూకుడుగా తెస్తున్న బంతిని అటకాయిస్తున్న భద్రయ్య.



ఆంధ్ర రాష్ట్ర ఫుట్ బాల్ జట్టు. మదరాసులో నేషనల్ ఫుట్ బాల్ ఛాంపియన్ షిప్ పోటీలలో పాల్గొనటానికి వచ్చేముందు కర్నూలులో ఆ వూరు జట్టుతో ఆడిన సందర్భంలో తీసినఫోటో. ఆర్థికమంత్రి తెన్నేటి విశ్వనాథం గారు ఆ ఆటకు అధ్యక్షతి వహించారు. విశ్వనాథం గారి ఎడమచేతివైపున ఆంధ్రజట్టూ, వారి అధికారులూ వున్నారు. కుడిచేతివైపున కర్నూలుజట్టు ఆటగాండ్లు మొదలైనవారున్నారు.

క్రీడారంగం:

నేషనల్ ఫుట్ బాల్‌లో బీహారుపై ఆంధ్ర విజయం

శేషగిరిరావు చేసిన 'గోలు'తో బీహారుఓటమి

మద్రాసు, జూలై 26: నేషనల్ ఫుట్ బాల్ ఛాంపియన్ ప్ పోటీలలో తొలిసారిగా పాల్గొంటున్న ఆంధ్ర జట్టు, నిన్న సాయంత్రం బీహారు జట్టుపై 1 0 గోలుతో ప్రశంసనీయమైన విజయం సాధించింది

సెంటర్ ఫార్వర్డు శేషగిరిరావు ఈ గోలును కొట్టాడు లెఫ్టు ఇన్ హనుమంతరావు, రైట్ ఔట్ అజీజ్ ఇందులో అతనికి చక్కగా సహాయపడ్డారు.

యీ టూర్నామెంటు కిది రెండవ రోజు. ఆంధ్రకూ బీహారుకూ పోటీ. ఆంధ్రజట్టు బలిష్ఠమైన బలహీనమైనదీ అనుమానం తక్కువదీ అనే అనాలి. బీహారు చాలాబలమైనజట్టు. నిరుడు ఈ పోటీలలో మద్రాసు జట్టును వోడించింది బెంగాలుతో కూడా మూడు సారు పోటాపోటీగా నిలబడింది

ఇటువంటి జట్టులమధ్య పోటీ ఎట్లా వుంటుందో ప్రతివారూ ముందే వూహించుకొన్నారు.

అయినా ఆదివారం ఆటలఎడ నగరవాస్తవ్యుల సహజోత్సాహం 15 వేల పైచిలుకు ప్రేక్షకులను తెచ్చి పెట్టాయి ఆంధ్రదేశం తిరుపున తొలిసారిగా ఒక జట్టు పాల్గొనబోతున్నది, మనవాళ్లు ఎట్లా ఆడతారో చూదామని, మామూలుగా ఇటువంటివాటికి రాని నగరాంధ్రులు కూడా విశేషంగా వచ్చారు.

ఆంధ్రజట్టులో ఈ దిగువవారు రంగంలోకి దిగారు: గోల్ 1- ఎ. రసూల్; లెఫ్టు ఫుల్ బాక్ - జి భద్రయ్య 1, రైట్ ఫుల్ బాక్ - పి శ్రీరాములు; లెఫ్టు హాఫ్‌బాక్ - పి. వరహాలు, సెంటర్ హాఫ్. అలాఫ్ ఖాన్, రైట్ హాఫ్‌బాక్ - జె. అప్పారావు; లెఫ్టు ఔట్ - హేమంత్ కుమార్, లెఫ్టు ఇన్- ఎస్. హనుమంతరావు(కాప్టెన్) సెంటర్ ఫార్వార్- బి. శేషగిరిరావు, రైట్ ఇన్- ఎ. అరుళ్ దాస్, రైట్ ఔట్ - ఎం. అజీజ్,

బీహార్ జట్టు: నేషనల్ టీమ్ లో— ఎ. బి. దాస్; ఎం. ఎస్. సర్కార్ (కాప్టెన్), కె ఎస్. ముణి; అబ్దుల్ సత్తార్, సులాంమహమ్మద్, పి. జే; ఎస్. ఘోష్, రుద్ర, తిర్కీ, ఘటర్జీ, ఇమామ్.

ఆంధ్రజట్టు తెల్లమట్టలాగూలూ, లేత పసుపు పచ్చరంగు బనీన్లు తొడుక్కొన్నారు. బీహారు జట్టు ఎరుపు-పసుపుపచ్చ రంగుల సాక్సులు తొడుక్కొన్నారు.

5-15 అయినదాకా, లైన్స్‌మెన్ జె. సుబ్బుస్వామి, పి. టి. కన్నయ్యప్పన్ జెండాలతో తిమస్థానాలలో నిలబడగా, రిఫరీ ఓపీర్ ఈలవేయటంతో ఆట ప్రారంభం అయింది. ఆంధ్రజట్టు పశ్చిమముఖంగా, ఎగురుగాలిలో ఆట మొదలు పెట్టింది ఫార్ వార్డ్స్ చక్కగా కలుపుగోలుగా బంతిని తీసుకుపోయే లక్షణం కనబడింది. కాని బీహారు జట్టు గురించి చెప్పామే గా. వారు సామాన్యులు గారు. త్వరలో చేజ్ బంతిని తమ అధీనంలోకి తీసుకొన్నారు. ఆంధ్ర గోలు పైకి దండయాత్రల నెల్లువలు ప్రారంభమైనాయి. గాలికూడా వారికే వాటంగావుంది. ఆంధ్ర 'రక్షణ శ్రేణి'కి అగ్నిపరీక్ష. బీహారు పురోగామిశ్రేణి కొంబినేషనులో, కిక్కులో, పాసింగ్ లో ఎంత చాకచక్యం, మెలకువ, నేర్పు, మూపినవారిలో, ముఖ్యంగా లెఫ్ట్ ఔట్, రైట్ ఔట్‌లలో, ఫినిష్ కౌశలాలు. ఆంధ్రగోలర్ రసూల్ అప్రమత్తుడై, అనిమిషుడై తినగమిడి కొచుకోవటం, ఆంధ్ర ఫుల్ బాకులు అప్రకటపడి అడ్డు పడటంవల్ల వారి ప్రయత్నం అంతా నిష్ఫలమైంది. ఈ పోరాటం సాగుతున్నప్పుడు బంతి ఆంధ్రవైపు నుంచి మధ్యహద్దు గీతదాటి అవతలికి వళ్ళటం ఎన్నోసార్లు జరగలేదంటే దాని తీవ్రత తెలుస్తుంది. అది జరిగిన ప్రతిసారీ ఆంధ్ర పురోగామిశ్రేణి తన చాకచక్యం చూపబోయినా బీహారు రక్షణశ్రేణి, వీరి ఆటలు సాగనివ్వలేదు. మొదటి అరగంటా ఇట్లాగే గడిచిపోయింది. అప్పుడప్పుడు ఆంధ్ర జట్టులో బంతిని గట్టిగా తన్నేవారే లేరా అనీ, బంతిని ఎగుటివారినుంచి స్వాధీనం చేసుకోవటానికి తూగలేనా అనికూడా అనిపించింది. అని అనుకోవటానికీ, ఆడటానికీ అంతరం లేదూ? పైగా, నెప్పలం మరిచిపోయారు, క్రికెటంత్రి జోరుగా వాన కురిపించేమో, నేల జారుడుగావుంది. పైగా బూట్లు, కాళ్ళతో ఆడటం ఆంధ్రులకు కొత్తే ఏమో కూడానూ, ఉభయ పక్షాలవారూ పల్లెటూరివాళ్లే కొట్టారు అనుకోండి. అంగులో ఆంధ్రులు కొంచెం యెక్కువ.

ఇంటర్ వల్ లో ఉభయ జట్టనూ, మద్రాసుమంత్రి వాణిక్యవేలు నాయకర్‌కు పరిచయంచేశారు. అదొక రెండు నిమిషాలు పట్టినట్లుంది. మిగతా 3 నిమిషాలు ఆటగాండ్రకు 'విశ్రాంతి', ప్రేక్షకులకు మద్రాసు రెజిమెంట్ బాండ్ వాద్యం కాలక్షేపం. అది తృప్తిలో జరిగిపోయింది.

మళ్ళీ ఆట ప్రారంభం. ఈ సారి ఆంధ్రకు గాలివాటం. రెండు మూడు నిమిషాలలో నే ఆంధ్రపురోగామిశ్రేణి మొదటి సగంలోకంటే చురుకుగా, మెరుగుగా వున్నట్టు తోచింది. హనుమంతరావు విజృంభించాడు. చక్కని బంతులు సహగాములకు అందించాడు. అటు అలాఫ్‌ఖాన్, అప్పారావు, వరహాలుకూడా జోరు చేశారు. అంటే బీహారు రక్షణశ్రేణికి తోడర కలిగిందన్నమాట. ఆంధ్ర పురోగామి శ్రేణిలోని అంతాకూడా బంతి అందితే చాలు రివ్వున్నవ్వన ఒకరికొకరు క్రమంగా అందించుకొంటూ ముందంజ వేయసాగారు. అంగులో శేషగిరిరావు ఉరుకులూ పరుగులే. హనుమంతరావు అనుభవశాలి. బహు తీరుగా, ఖచ్చితంగా ఆడతాడు. బంతిని అందుకొన్న మరుక్షణంలోనే ఎవరికి అందివేస్తే సులువుగా గోలుదగ్గరకు నెడుతుందో క్షణంలో నిర్ణయించుకొని పనిచేస్తాడు. అయితే అవతలివారు అసామాన్యులన్న సంగతి అట్లా వుంచి, ఇవతలివాళ్లు కొంచెం ఊపు వున్నవాళ్లు కావాలి గా. అందుచేత ఎంత కష్టపడ్డా ఫలితం లేకపోయింది. హనుమంతరావుకూడా ఒకటి రెండుసార్లు చక్కని అవకాశాలులభించినా సద్వినియోగం కాలేదు. ఏమయినా ఈ అరగంటలో ఆట జోరుగా, పంతంగా నడిచింది. ఆంధ్రజట్టుకూడా గటికెక్కులు కొట్టారు. గోలర్ రసూల్ 'మేరునగధీరుడ' నిలిచాడు. బీహార్ లెఫ్ట్ ఇన్‌రసూల్ పాలిటికి ఒక గొప్ప ప్రమాదంగా దాపురించాడు. కాని ఆంధ్ర గోలీ అజీయుడనిపించుకొన్నాడు.

ఇట్లా సేగంటా అయిపోయింది. ఎవ్వరికీ ఒక గోలూ కాలేదు. నిర్వాహకుల ఆజ్ఞపై అటో 5 నిమిషాలు ఇటో 5 నిమిషాలు టైము పెంచారు. మళ్ళీ ఆట. ఈసారి బీహారు జట్టు మరింత పట్టుదలతో, తాడో పేడో తేల్చి వేదామన్నట్టు విజృంభించింది. కాని రసూల్! అతనుమనుటకు చోటివ్వలేదు!! 5 నిమిషాలంటే, ఆటలో ఎంతసేపూ? ప్రేక్షకులు ఇక డ్రాయేనని నిశ్చయానికి వస్తూండగా, అటు వారు ఇటూ ఇటువారు అంటూ మారారు. ఆంధ్ర జట్టు ఉత్తర ముఖంగా నిలబడింది. వారిలో పట్టుదల హెచ్చినట్లు కనిపించింది. 1, 2, 3, 4 వ నిమిషం! హనుమంతరావు తాను వున్న చోటికి కొంచెం అవతల గాపాడున్న బంతిని చెంపన వశంచేసుకొని, రైట్ ఔట్ అజీజ్‌కు అలాగ్గాపంపాడు. శేషగిరిరావు అదిచూసి తినపాజిషన్‌లో ముందుకు తూగాడు. అజీజ్ ఆ బంతిని తప్పకుండా అందుకుని శేషగిరివద్దకు ధనాయించి పంపాడు. అంతే శేషగిరి అదునుచూసుకుని బంతిని 'తికీ' మని తన్నేశాడు గోల్!! ప్రేక్షకులలో చెప్పరాని సంతోషం. ఒకటే వర్షధ్వానాలు. బంతిని సెంటర్‌కి పంపేలోగానే లాంగ్ విజిల్.

ఆంధ్ర మొదటి పోటీలో గెలిచింది బలమైన బీహారుజట్టు పై గెలిచింది. ఇక మళ్ళీ 29.వ తేదీ మైసూరు, రాజస్థాన్ జట్టులో బంతిని గటిగా తన్నేవారే లేరా అనీ, బంతిని ఎగుటివారినుంచి స్వాధీనం చేసుకోవటానికి తూగలేనా అనికూడా అనిపించింది. అని అనుకోవటానికీ, ఆడటానికీ అంతరం లేదూ? పైగా, నెప్పలం మరిచిపోయారు, క్రికెటంత్రి జోరుగా వాన కురిపించేమో, నేల జారుడుగావుంది. పైగా బూట్లు, కాళ్ళతో ఆడటం ఆంధ్రులకు కొత్తే ఏమో కూడానూ, ఉభయ పక్షాలవారూ పల్లెటూరివాళ్లే కొట్టారు అనుకోండి. అంగులో ఆంధ్రులు కొంచెం యెక్కువ.

ఇంటర్ వల్ లో ఉభయ జట్టనూ, మద్రాసుమంత్రి వాణిక్యవేలు నాయకర్‌కు పరిచయంచేశారు. అదొక రెండు నిమిషాలు పట్టినట్లుంది. మిగతా 3 నిమిషాలు ఆటగాండ్రకు 'విశ్రాంతి', ప్రేక్షకులకు మద్రాసు రెజిమెంట్ బాండ్ వాద్యం కాలక్షేపం. అది తృప్తిలో జరిగిపోయింది.

మళ్ళీ ఆట ప్రారంభం. ఈ సారి ఆంధ్రకు గాలివాటం. రెండు మూడు నిమిషాలలో నే ఆంధ్రపురోగామిశ్రేణి మొదటి సగంలోకంటే చురుకుగా, మెరుగుగా వున్నట్టు తోచింది. హనుమంతరావు విజృంభించాడు. చక్కని బంతులు సహగాములకు అందించాడు. అటు అలాఫ్‌ఖాన్, అప్పారావు, వరహాలుకూడా జోరు చేశారు. అంటే బీహారు రక్షణశ్రేణికి తోడర కలిగిందన్నమాట. ఆంధ్ర పురోగామి శ్రేణిలోని అంతాకూడా బంతి అందితే చాలు రివ్వున్నవ్వన ఒకరికొకరు క్రమంగా అందించుకొంటూ ముందంజ వేయసాగారు. అంగులో శేషగిరిరావు ఉరుకులూ పరుగులే. హనుమంతరావు అనుభవశాలి. బహు తీరుగా, ఖచ్చితంగా ఆడతాడు. బంతిని అందుకొన్న మరుక్షణంలోనే ఎవరికి అందివేస్తే సులువుగా గోలుదగ్గరకు నెడుతుందో క్షణంలో నిర్ణయించుకొని పనిచేస్తాడు. అయితే అవతలివారు అసామాన్యులన్న సంగతి అట్లా వుంచి, ఇవతలివాళ్లు కొంచెం ఊపు వున్నవాళ్లు కావాలి గా. అందుచేత ఎంత కష్టపడ్డా ఫలితం లేకపోయింది. హనుమంతరావుకి ఒకటి రెండుసార్లు చక్కని అవకాశాలులభించినా సద్వినియోగం కాలేదు. ఏమయినా ఈ అరగంటలో ఆట జోరుగా, పంతంగా నడిచింది. ఆంధ్రజట్టుకూడా గటికెక్కులు కొట్టారు. గోలర్ రసూల్ 'మేరునగధీరుడ' నిలిచాడు. బీహార్ లెఫ్ట్ ఇన్‌రసూల్ పాలిటికి ఒక గొప్ప ప్రమాదంగా దాపురించాడు. కాని ఆంధ్ర గోలీ అజీయుడనిపించుకొన్నాడు.

ఇట్లా సేగంటా అయిపోయింది. ఎవ్వరికీ ఒక గోలూ కాలేదు. నిర్వాహకుల ఆజ్ఞపై అటో 5 నిమిషాలు ఇటో 5 నిమిషాలు టైము పెంచారు. మళ్ళీ ఆట. ఈసారి బీహారు జట్టు మరింత పట్టుదలతో, తాడో పేడో తేల్చి వేదామన్నట్టు విజృంభించింది. కాని రసూల్! అతనుమనుటకు చోటివ్వలేదు!! 5 నిమిషాలంటే, ఆటలో ఎంతసేపూ? ప్రేక్షకులు ఇక డ్రాయేనని నిశ్చయానికి వస్తూండగా, అటు వారు ఇటూ ఇటువారు అంటూ మారారు. ఆంధ్ర జట్టు ఉత్తర ముఖంగా నిలబడింది. వారిలో పట్టుదల హెచ్చినట్లు కనిపించింది. 1, 2, 3, 4 వ నిమిషం! హనుమంతరావు తాను వున్న చోటికి కొంచెం అవతల గాపాడున్న బంతిని చెంపన వశంచేసుకొని, రైట్ ఔట్ అజీజ్‌కు అలాగ్గాపంపాడు. శేషగిరిరావు అదిచూసి తినపాజిషన్‌లో ముందుకు తూగాడు. అజీజ్ ఆ బంతిని తప్పకుండా అందుకుని శేషగిరివద్దకు ధనాయించి పంపాడు. అంతే శేషగిరి అదునుచూసుకుని బంతిని 'తికీ' మని తన్నేశాడు గోల్!! ప్రేక్షకులలో చెప్పరాని సంతోషం. ఒకటే వర్షధ్వానాలు. బంతిని సెంటర్‌కి పంపేలోగానే లాంగ్ విజిల్.

ఆంధ్ర మొదటి పోటీలో గెలిచింది బలమైన బీహారుజట్టు పై గెలిచింది. ఇక మళ్ళీ 29.వ తేదీ మైసూరు, రాజస్థాన్ జట్టులో బంతిని గటిగా తన్నేవారే లేరా అనీ, బంతిని ఎగుటివారినుంచి స్వాధీనం చేసుకోవటానికి తూగలేనా అనికూడా అనిపించింది. అని అనుకోవటానికీ, ఆడటానికీ అంతరం లేదూ? పైగా, నెప్పలం మరిచిపోయారు, క్రికెటంత్రి జోరుగా వాన కురిపించేమో, నేల జారుడుగావుంది. పైగా బూట్లు, కాళ్ళతో ఆడటం ఆంధ్రులకు కొత్తే ఏమో కూడానూ, ఉభయ పక్షాలవారూ పల్లెటూరివాళ్లే కొట్టారు అనుకోండి. అంగులో ఆంధ్రులు కొంచెం యెక్కువ.

ఇంటర్ వల్ లో ఉభయ జట్టనూ, మద్రాసుమంత్రి వాణిక్యవేలు నాయకర్‌కు పరిచయంచేశారు. అదొక రెండు నిమిషాలు పట్టినట్లుంది. మిగతా 3 నిమిషాలు ఆటగాండ్రకు 'విశ్రాంతి', ప్రేక్షకులకు మద్రాసు రెజిమెంట్ బాండ్ వాద్యం కాలక్షేపం. అది తృప్తిలో జరిగిపోయింది.

మళ్ళీ ఆట ప్రారంభం. ఈ సారి ఆంధ్రకు గాలివాటం. రెండు మూడు నిమిషాలలో నే ఆంధ్రపురోగామిశ్రేణి మొదటి సగంలోకంటే చురుకుగా, మెరుగుగా వున్నట్టు తోచింది. హనుమంతరావు విజృంభించాడు. చక్కని బంతులు సహగాములకు అందించాడు. అటు అలాఫ్‌ఖాన్, అప్పారావు, వరహాలుకూడా జోరు చేశారు. అంటే బీహారు రక్షణశ్రేణికి తోడర కలిగిందన్నమాట. ఆంధ్ర పురోగామి శ్రేణిలోని అంతాకూడా బంతి అందితే చాలు రివ్వున్నవ్వన ఒకరికొకరు క్రమంగా అందించుకొంటూ ముందంజ వేయసాగారు. అంగులో శేషగిరిరావు ఉరుకులూ పరుగులే. హనుమంతరావు అనుభవశాలి. బహు తీరుగా, ఖచ్చితంగా ఆడతాడు. బంతిని అందుకొన్న మరుక్షణంలోనే ఎవరికి అందివేస్తే సులువుగా గోలుదగ్గరకు నెడుతుందో క్షణంలో నిర్ణయించుకొని పనిచేస్తాడు. అయితే అవతలివారు అసామాన్యులన్న సంగతి అట్లా వుంచి, ఇవతలివాళ్లు కొంచెం ఊపు వున్నవాళ్లు కావాలి గా. అందుచేత ఎంత కష్టపడ్డా ఫలితం లేకపోయింది. హనుమంతరావుకి ఒకటి రెండుసార్లు చక్కని అవకాశాలులభించినా సద్వినియోగం కాలేదు. ఏమయినా ఈ అరగంటలో ఆట జోరుగా, పంతంగా నడిచింది. ఆంధ్రజట్టుకూడా గటికెక్కులు కొట్టారు. గోలర్ రసూల్ 'మేరునగధీరుడ' నిలిచాడు. బీహార్ లెఫ్ట్ ఇన్‌రసూల్ పాలిటికి ఒక గొప్ప ప్రమాదంగా దాపురించాడు. కాని ఆంధ్ర గోలీ అజీయుడనిపించుకొన్నాడు.

ఇట్లా సేగంటా అయిపోయింది. ఎవ్వరికీ ఒక గోలూ కాలేదు. నిర్వాహకుల ఆజ్ఞపై అటో 5 నిమిషాలు ఇటో 5 నిమిషాలు టైము పెంచారు. మళ్ళీ ఆట. ఈసారి బీహారు జట్టు మరింత పట్టుదలతో, తాడో పేడో తేల్చి వేదామన్నట్టు విజృంభించింది. కాని రసూల్! అతనుమనుటకు చోటివ్వలేదు!! 5 నిమిషాలంటే, ఆటలో ఎంతసేపూ? ప్రేక్షకులు ఇక డ్రాయేనని నిశ్చయానికి వస్తూండగా, అటు వారు ఇటూ ఇటువారు అంటూ మారారు. ఆంధ్ర జట్టు ఉత్తర ముఖంగా నిలబడింది. వారిలో పట్టుదల హెచ్చినట్లు కనిపించింది. 1, 2, 3, 4 వ నిమిషం! హనుమంతరావు తాను వున్న చోటికి కొంచెం అవతల గాపాడున్న బంతిని చెంపన వశంచేసుకొని, రైట్ ఔట్ అజీజ్‌కు అలాగ్గాపంపాడు. శేషగిరిరావు అదిచూసి తినపాజిషన్‌లో ముందుకు తూగాడు. అజీజ్ ఆ బంతిని తప్పకుండా అందుకుని శేషగిరివద్దకు ధనాయించి పంపాడు. అంతే శేషగిరి అదునుచూసుకుని బంతిని 'తికీ' మని తన్నేశాడు గోల్!! ప్రేక్షకులలో చెప్పరాని సంతోషం. ఒకటే వర్షధ్వానాలు. బంతిని సెంటర్‌కి పంపేలోగానే లాంగ్ విజిల్.

ఆంధ్ర మొదటి పోటీలో గెలిచింది బలమైన బీహారుజట్టు పై గెలిచింది. ఇక మళ్ళీ 29.వ తేదీ మైసూరు, రాజస్థాన్ జట్టులో ఒకదానితో ఆడవలసివుంటుంది.

ఈ ఆటకుముందు ఆదివారం ప్రత్యేకారకణగా సర్వీసెస్ జట్టు మద్రాసు ఆటగాళ్ళ ఒకజట్టు ఎగ్జిబిషన్ మాచ్ ఆడారు. అందులో మద్రాసుసర్వీసెస్ జట్టును 2-1 గోలులతో ఓడించింది. సర్వీసెస్ జట్టు ఆట ప్రేక్షకుల ప్రశంసలు పొందింది.

మద్యనిషేధ ఉల్లంఘనోద్యమం

విరమించాలని కాళేశ్వర రావుగారి విజ్ఞప్తి

విజయవాడ, జూలై 24: "ఆంధ్రదేశ చరిత్రలో ఇది సందిగ్ధ సమయం. మద్యపాననిషేధమును రద్దుపరచవలెనని పట్టుపట్టవద్దు. ప్రత్యాగ్రహము ప్రస్తుత ఆంధ్ర ప్రభుత్వాన్ని పడగొట్టాలనే ప్రయత్నమే. దానిని వెంటనే విరమించాలి" అని విశాలాంధ్రమహాసభ అధ్యక్షుడు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు శ్రీ గోతు లచ్చన్నగారికి విజ్ఞప్తిచేస్తున్నారు.

"ప్రభుత్వం ఇంకొన్ని పన్నులు వేస్తున్నందుకు కొందరు వ్యక్తిగతకాంక్షతో చేస్తున్నారు. దానిని మానవలెను. ఈ పన్నుల విషయంలో ప్రభుత్వాన్ని ఆర్థికమంత్రిని బలపర్చాలి. ఈ తీరులోనే అందరము ఏకమై పనిచేయాలి. లేకపోతే విశాలాంధ్రమూరదు. భావితరములవారికి అపకారము చేసిన వారలవుతాము" అని కాళేశ్వరరావుగారు తమవిజ్ఞప్తిలో అన్నారు.

బందరులో ప్రపంచ ఆరోగ్య దినోత్సవము

బందరు, జూలై 25: ప్రపంచఆరోగ్య దినోత్సవము నిన్న సాయంకాలము ఇంగ్లీషుపాఠశాలలోనిని మాతా శిశుసంక్షేమశాలయములో ఐక్యరాజ్యసమితి లీగలు ఆఫీసరు అయిన శ్రీ కూనపరెడ్డి కృష్ణారావు నాయుడుగారి అధ్యక్షతన జరుపబడెను.

ఈ సభలో డా॥ రాళ్ళపల్లి అయ్యతి రామయ్యగారు "ఆరోగ్యము-ఆస్పత్రుల యొక్క ప్రాధాన్యము" అనునిషయంపైనను, డా॥ యస్. పి. దేవదాసు (అసిస్టెంటు జిల్లా మెడికల్ ఆఫీసరు) గారు "ఆసుపత్రులయందు నర్సుపాత్రి యొక్క ప్రాముఖ్యతను" గురించి, డా॥ పి. యస్. చలపతిరావు గారు "మలేరియా" గురించి గవర్నమెంటు ఆసుపత్రి నర్సింగు సూపరింటెండెంటు శ్రీమతి కె. రంగనాయకమ్మగారు "నర్సు, హాయినీర్ ఆఫ్ హెల్త్" అను నమస్యపైనా, సైర్కిల్ శ్రీ కోళ్ళపర్తి నరసింహారావుగారు "ఆరోగ్యము—పౌరులక రత్నము" అను విషయంపైనను ఉపన్యసించారు. అధ్యక్షులు ఉపన్యాసం తెలుగుతరము, కమిషనర్ శ్రీ యస్. అంకన్నగారి కృతజ్ఞతావందనములతో సభముగిసినది. బాలికలచే భరతనాట్యము జరుపబడెను.

ప్రెస్ కమిషన్ ప్రతిపాదనలు

(2 వ పేజీ తరువాయి)

పట్టకుండా చేసుకోడానికి రిపోర్టర్లు చాలా కష్టం పడవలసి వస్తున్నది గనుక, అట్టి ఉత్తర్వులను జారీ చేసేప్పుడు, అవి పత్రికల రిపోర్టుకు పట్టవని ఆ ఉత్తర్వులలోనే పేర్కొనవలసి యోగ్యమని, రిపోర్టులకు బాడ్జీలు ఇవ్వవచ్చునని కమిషన్‌వారు ఇందులో సూచించారు. కోర్టు ధిక్కరణ ఆదిగాగల నేరాల విషయమై రాజ్యాంగంలో 105, 194 అధికరణాల్లో పేర్కొనబడిన అంశాలను రాష్ట్ర శాసనసభలు అధ్యక్షుల రూపంలో వివరించి అమలు జరపాలి. అంగుకుగాను ఇండియన్ పీనల్ కోడ్ 499 సెక్షనుకు వాల్లవ మినహాయింపును చేర్చాలి. పరువు నష్టంకు సంబంధించినంతవరకు ఇండియాలో అమలులోవున్న ధర్మశాస్త్రంలోపభూయిష్టంగా వుంది అందువల్ల దానిని 1952 లో బ్రిటన్‌లోని ఇటీ చట్టాన్ని సవరించిన విధంగా సవరించాలి. అట్లు చేసినప్పుడు ఎవరినన్నా ఎవరన్నా అనుకోకుండా పరువు నష్టానికి పాల్పడి చేసినప్పుడు, అట్టి వారికి రక్షణ ఒనగూడుతుంది.

బ్రిటిష్ విమానంపై కాల్పులు: చైనా విచారం

హాంకాంగ్, జూలై 26: హైనాన్ ద్వీపం ప్రాంతంలో చైనా శత్రువులు ఒక బ్రిటిష్ విమానాన్ని కాల్చినందుకు చైనా ప్రభుత్వం నేడు విచారాన్ని ప్రకటించింది.

వ్యవసాయ శాస్త్రంలో ఉన్నతపాఠశాల స్థాపన

హైద్రాబాద్ విద్యామంత్రి ప్రారంభోత్సవం

పర్భాని, జూలై 26: సంస్థానవిద్యామంత్రి గోపాలరావు ఎక్బోటే గారు గత వారం ఇక్కడ ఒక వ్యవసాయ ఉన్నత పాఠశాలను ప్రారంభించారు. ఇటువంటి పాఠశాల సంస్థానంలో కల్లా ఇదే మొదటిది. రెండేళ్ళ కోర్సు ఒకటి, మూడేళ్ల కోర్సు ఒకటి 2 కోర్సులు ఇందులో ఏర్పాటు చేశారు. జీతాలు ఏమీ కట్టవలసింది లేదు విద్యార్థులకు చాలా సహాయ వేతనాలు కూడ ఇస్తారు.

ఆ ప్రారంభోత్సవ సమయంలో మాటాడుతూ మంత్రి ఎక్బోటే గారు జాతీయ ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయానికి కల పాత్రను దేశీయ యువకులు గ్రహించేటట్లు చేయవలసిన అవసరం ఎంతైనా ఉన్నదనీ, పాఠశాలలోవ్యవసాయ ప్రాముఖ్యాన్ని పాదుకొల్పడం ద్వారా మాత్రమే మేము ఆపని సాధ్యమనీ, వ్యవసాయం పాఠ్యవిషయంగా గల పాఠశాలలు దురదృష్టశాలిత్వాన్ని ఆశ్రయించలేవనీ, పెరుగుదలగా ఉన్నవాటిలోనైనా కేవలం గ్రంథజ్ఞానం మాత్రమే లభ్యమవుతున్నది గాని ప్రయోగాదరణజ్ఞానం లభించడం లేదనీ, కేవలం వాటివల్ల ప్రయోజనం ఆశించే కలగడం లేదనీ, వ్యవసాయంలో శిక్షణ అంటే బహుళంగా అసలు వ్యవసాయక్షేత్రంలో ఇవ్వవలసింది కాబట్టి వాస్తవిక పరిస్థితుల్లో పనిచేయడానికి విద్యార్థులకు తప్పనిసరిగా అవకాశాలు కల్పించవలసివుంటుందనీ చెప్పారు.

అజంజాహీ మిల్లు కార్మికుల విజ్ఞప్తి

ఉపమంత్రి రాజలింగం గారి హామీ

హైదరాబాదు, జూలై 23: కార్మిక ఉపమంత్రి శ్రీ యం యస్. రాజలింగంగారు మొన్న 18 తేదీ వరంగల్ అజంజాహి మిల్లుల కార్మికులను కలుసుకొని కార్మికులకు పాడిగించిన జరిమానాలు, వార్షింగులు మొదలైన శిక్షలకు సంబంధించిన కేసులనుగూర్చి కార్మికులు విజ్ఞప్తి చేయగా విన్నారు. మిల్లు యజమానులు కొందరు కార్మికులతో పూర్వవైరాన్ని సాధిస్తున్నారని ఆయనకు తెలుపుకున్నారు. ఉపమంత్రి వారి విజ్ఞప్తులను శాంతింగానిచి యీ కేసులను రుజువు పరచిన యెడల తాము యీ వాటిని రద్దు చేయగలమని హామీ ఇచ్చారు. ఈ విధంగా యీ కేసులను సరియైనవా అని వివరంగా యీ సమావేశంలో పర